RNI No.TELTEL/2005/16755

# ప్రజాబలం

PRAJABALAM Telugu Daily తెలుగు దినపత్రిక

Website: prajabalam.in

Cell: 9292104449 / 9848384973
SRAVANTHI Enterprises
OFFSET PRINTERS

We undertake
Printing of
Daily News Papers

హైదరాబాద్ | 22 జనవరి 2026 గురువారం | పేజీలు:12 | వెల రూ.2.00 | సంపుటి:21 | సంచిక:195

## టాస్క్, స్కిల్ యూనివర్సిటీ గొప్ప ఆలోచనలు సిస్కో ప్రతినిధుల ప్రశంసలు



దావోస్ :: తెలంగాణ ప్రభుత్వం ఏర్పాటు చేసిన టాస్క్ (TASK), యంగ్ ఇండియా స్కిల్స్ యూనివర్సిటీ (ISU) యువతకు ఉద్యోగాలు వచ్చేలా నైపుణ్యాలు నేర్పించాలనే ఉద్దేశంతో ప్రారంభించిందని, ఇది చాలా గొప్ప ఆలోచన అని సిస్కో గ్లోబల్ ఇన్నోవేషన్ ఆఫీసర్ గై డీడ్రిచ్ ప్రశంసించారు.ప్రపంచ ఆర్థిక వేదిక (WEF)-2026 సమావేశాల సందర్భంగా దావోస్‌లో ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి నేతృత్వంలోని 'తెలంగాణ రైజింగ్' బృందం సిస్కో సంస్థ ప్రతినిధులతో సమావేశమైంది. ఈ సమావేశంలో తెలంగాణలో సిస్కో చేపట్టబోయే పనులపై చర్చించారు. సిస్కో సీనియర్ అధికారి గై డీడ్రిచ్ మాట్లాడుతూ, 2025 మార్చిలో టాస్క్, స్కిల్ యూనివర్సిటీతో కుదిరిన ఒప్పందాల తర్వాత ఆశించిన ఫలితాలు వస్తున్నాయని తెలిపారు. యువత భవిష్యత్తును దృష్టిలో పెట్టుకుని ఎంతో ధైర్యంగా ప్రారంభించిన గొప్ప ఆలోచన టాస్క్ అని ఆయన కొనియాడారు. ఈ అవగాహన ఒప్పందాల ద్వారా యువతకు కంప్యూటర్ నెట్‌వర్క్ లు, సైబర్ సెక్యూరిటీ, ఆధునిక టెక్నాలజీలపై శిక్షణ ఇవ్వనున్నారు. ఈ శిక్షణతో విద్యార్థులు చదువు పూర్తికాగానే ఉద్యోగాలు సంపాదించుకునే స్థాయికి చేరుకుంటారని అధికారులు తెలిపారు. ఈ సమావేశంలో **రెవెన్యూ, హౌసింగ్ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ.. తెలంగాణను భవిష్యత్తులో ఉద్యోగాలు, పరిశ్రమలు, పెట్టుబడులు ఎక్కువగా వచ్చే రాష్ట్రంగా తీర్చిదిద్దుతున్నామని చెప్పారు.**



## బిఆర్ఎస్ లాగే.. కాంగ్రెస్ సింగరేణిని విధ్వంసం చేస్తోంది: కిషన్ రెడ్డి



న్యూ డిల్లీ జనవరి 21 ;దేశంలో కీలకపాత్ర పోషిస్తున్న సింగరేణిని కాంగ్రెస్, బిఆర్ఎస్ పార్టీలు.. రాజకీయ ప్రయోగశాలగా మార్చాయని కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి విమర్శించారు. గత పదేళ్లలో బిఆర్ఎస్ ఎలా పని చేసిందో.. ఇప్పుడు కాంగ్రెస్ కూడా అలాగే పని చేస్తోందని మండిపడ్డారు. బిఆర్ఎస్ లాగానే కాంగ్రెస్ కూడా సింగరేణిని విధ్వంసం చేస్తోందని ఆయన ఫైరయ్యారు. బుధవారం ఢిల్లీలో కిషన్ రెడ్డి మీడియా సమావేశంలో మాట్లాడుతూ.. తెలంగాణ ఉద్యమంలో కూడా సింగరేణి భాగస్వామ్యమైందని.. తెలంగాణ వచ్చాక సింగరేణికి ఇబ్బందులు ఎదురవుతున్నాయని అన్నారు. లాభాల బాటలో ఉన్న సింగరేణి.. ఇప్పుడు సమస్యలతో కొట్టుమిట్టాడుతోందన్నారు. సింగరేణిలో 51 శాతం తెలంగాణకు, 49 శాతం కేంద్రానికి వాటాలు ఉన్నాయన్నారు. నైనీ కోల్ బ్లాక్ విషయంలో కేంద్రం సహకారం అందిస్తోందని చెప్పారు. ఒడిశాలో బిజెపి ప్రభుత్వం వచ్చాక అక్కడి ప్రభుత్వంతో అనుమతులపై చర్చించానని.. నైనీ బొగ్గు గనులకు చివరి అనుమతులు వచ్చాక పనులు ఎందుకు ఆలస్యం చేశారు? కిషన్ రెడ్డి ప్రశ్నించారు.

## ప్రతి జులైలో హైదరాబాద్‌లో వరల్డ్ ఎకనమిక్ ఫోరమ్ ఫాలో అప్ సదస్సు

### దావోస్ వేదికపై సీఎం రేవంత్ రెడ్డి ప్రతిపాదన
### 'జాయిన్ ది రైజ్' కార్యక్రమంలో తెలంగాణ విజన్ ప్రదర్శన
### ప్రత్యేక ఆకర్షణగా సినీ నటుడు చిరంజీవి



దావోస్ ::ప్రతి ఏడాది జులై లో హైదరాబాద్‌లో వరల్డ్ ఎకనామిక్ ఫోరం (ఔజుఫీ) ఫాలో-అప్ సదస్సు నిర్వహించాలని ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి ప్రతిపాదించారు.

దావోస్‌లో జరిగిన 'జాయిన్ ది రైజ్' కార్యక్రమంలో ఈ ప్రతిపాదనకు గ్లోబల్ బిజినెస్ లీడర్లు, పాలసీ నిర్ణేతలు ఏకగ్రీవంగా మద్దతు తెలిపారు.

ఈ రోజుల్లో పెట్టుబడుల ఒప్పందాలు, వ్యాపార వాణిజ్య నిర్ణయాలకు ఒక సంవత్సరం చాలా ఎక్కువ సమయమని ముఖ్యమంత్రి అన్నారు. అందుకే ప్రతి ఏడాది జులై లేదా ఆగస్టులో హైదరాబాద్‌లో ఫాలో-అప్ ఫోరం నిర్వహించాలని వరల్డ్ ఎకనమిక్ ఫోరమ్ ప్రతినిధులకు సూచించారు.

హైదరాబాద్ లో ఇటీవల నిర్వహించిన తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమ్మిట్ విజయవంతమైందని, రూ.5.75 లక్షల కోట్లకు పైగా పెట్టుబడులు ఆకర్షించిందని సీఎం తెలిపారు.



'ప్రతి ఏడాది మేము ఎంవోయూలపై సంతకాలు చేయడానికి దావోస్ కు వస్తాం.. కానీ ఈసారి గ్లోబల్ సమ్మిట్ విజయవంతం కావటంతో, తెలంగాణ రైజింగ్ విజన్, ప్రజా ప్రభుత్వం అమలు చేస్తున్న పాలసీలను ప్రపంచానికి చూపించడానికి వచ్చాం" అని తెలిపారు.

హైదరాబాద్ గ్లోబల్ క్యాపబిలిటీ సెంటర్లకు (+జజం) ప్రధాన కేంద్రంగా మారిందని సీఎం అన్నారు. మూసీ నది పునరుజ్జీవనంతో పాటు రివర్ ఫ్రంట్ అభివృద్ధి చేసి నైట్ టైమ్ ఎకానమీపై దృష్టి పెడుతామని చెప్పారు. దేశంలోనే 24 గంటలు పనిచేసే తొలి నగరంగా హైదరాబాద్ ను అభివృద్ధి చేస్తామన్నారు.



భవిష్యత్ అవసరాలకు అనుగుణంగా 30 వేల ఎకరాల్లో భారత్ ఫ్యూచర్ సిటీని నిర్మిస్తున్నామని ప్రకటించారు. ఇందులో 50 శాతం కంటే ఎక్కువ గ్రీన్ కవర్ ఉంటుందని అన్నారు.

ఈ కార్యక్రమంలో తెలంగాణ రైజింగ్ 2047 విజన్ డాక్యుమెంట్ లక్ష్యాలను ప్రదర్శించారు. అదే వేదికపై తెలంగాణ ాూ× ఇన్నోవేషన్ హబ్ (ాూ×ఎ), తెలంగాణ నెక్స్ట్-జెన్ లైఫ్ సైన్సెస్ పాలసీ 2026-2030ను ఆవిష్కరించారు.

సమావేశంలో పాల్గొన్న మంత్రులు శ్రీధర్ బాబు, పొంగులేటి శ్రీనివాస రెడ్డి హైదరాబాద్ లో మెట్రో రైలు విస్తరణ, చెర్వులు కుంటల పునరుజ్జీవనం వంటి గేమ్-చేంజర్ ప్రాజెక్టులను వివరించారు. కొత్తగా ప్రతిపాదించిన కోర్, ప్యూర్, రేర్ అర్థిక వృద్ధి జోన్ల ప్రణాళికలను ప్రస్తావించారు. తెలంగాణకు అపారమైన పెట్టుబడి అవకాశాలు ఉన్నాయని, సాంకేతికత, అనుభవం, నైపుణ్యాల పరంగా గ్లోబల్ కంపెనీల సహకారం స్వీకరిస్తామని అన్నారు.

ప్రముఖ నటుడు చిరంజీవి ఈ కార్యక్రమంలో ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు. ముఖ్యమంత్రితో కలిసి ఆయన విందులో పాల్గొన్నారు.

# దంతన్‌పల్లిలో వైభవంగా గృహప్రవేశ మహోత్సవం

### నూతన గృహాన్ని ప్రారంభించిన రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క
### అర్హులైన ప్రతి పేదవాడికి సొంత ఇల్లు కల్పించడమే ప్రభుత్వ లక్ష్యం







**ప్రజాబలం ప్రతినిధి: జనవరి 21, 2026- ఆదిలాబాద్** ఉట్నూర్ మండల పరిధిలోని దంతన్‌పల్లి గ్రామంలో బుధవారం పండుగ వాతావరణం నెలకొంది. గ్రామానికి చెందిన లింగంపెల్లి తారమ్మ నూతనంగా నిర్మించుకున్న ఇందిరమ్మ గృహానికి నిర్వహించిన గృహప్రవేశ మ త్సవం అత్యంత వైభవంగా జరిగింది. ఈ కార్యక్రమానికి రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క ముఖ్య అతిథిగా హాజరై, నూతన గృహాన్ని ఘనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా గృహ యజమాని తారమ్మను పట్టు చీర అందించి సత్కరించారు. ఈ సందర్భంగా ఉప ముఖ్యమంత్రి మాట్లాడుతూ, అర్హులైన ప్రతి నిరుపేదకు సొంత ఇల్లు కల్పించడమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యం అని స్పష్టం చేశారు. గతంలో ఇచ్చిన హామీ మేరకు రాష్ట్రవ్యాప్తంగా 4 లక్షల 50 వేల ఇందిరమ్మ ఇళ్లను మంజూరు చేశామని, ప్రతి నియోజకవర్గానికి 3,500 ఇళ్ల చొప్పున కేటాయించామని తెలిపారు. ప్రత్యేకంగా ఆదిలాబాద్ జిల్లా అభివృద్ధికి ప్రభుత్వం కట్టుబడి ఉందని పేర్కొంటూ, ఇప్పటివరకు జిల్లాకు రూ.150 కోట్ల నిధులను మంజూరు చేసినట్లు వెల్లడించారు. ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలను వేగవంతం చేస్తూ, పనుల పురోగతిని బట్టి వారం వారం లబ్ధిదారుల ఖాతాల్లో నేరుగా నిధులు జమ చేస్తున్నామని తెలిపారు. ఇందిరమ్మ ఇళ్ల మంజూరు ఒక నిరంతర ప్రక్రియగా కొనసాగుతుందని, అర్హులైన ప్రతి ఒక్కరికీ దశలవారీగా ఇళ్లు మంజూరు చేస్తామని భరోసా ఇచ్చారు. ఈ సందర్భంగా ప్రజలందరికీ నూతన సంవత్సర, సంక్రాంతి శుభాకాంక్షలు తెలియజేశారు. అంతకుముందు గ్రామానికి చేరుకున్న ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్కకు, మంత్రి లక్ష్మణ్, ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్‌కు గ్రామస్తులు డప్పు వాయిద్యాలు, పూలతో ఘన స్వాగతం పలికారు. అనంతరం గ్రామంలోని డా. బి.ఆర్. అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. గృహ యజమాని తారమ్మతో పాటు వారి కుటుంబ సభ్యులకు మంత్రులు ప్రత్యేకంగా శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం ఉప ముఖ్యమంత్రి కి అంబేద్కర్ చిత్రపటాన్ని అందించి సత్కరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ రాజర్షి షా, ఎస్పీ అఖిల్ మహాజన్, ఐటీడీఏ పీవో యువరాజ్ మర్మట్, సంబంధిత శాఖల అధికారులు, ప్రజా ప్రతినిధులు, పెద్ద సంఖ్యలో గ్రామస్థులు పాల్గొన్నారు.

ప్రజాబలం

22 జనవరి 2026 గురువారం

# మహిళా సాధికారతకు మరింత తోడ్పాటును అందిస్తాం.

- గ్రేటర్ లో లక్ష స్వయం సహాయక సంఘాల ఏర్పాటు లక్ష్య సాధనకు కృషి చేయాలి.
- బిపిఎల్ కుటుంబానికీ చెందిన ప్రతి మహిళా సంఘంలో సభ్యులుగా చేర్చాలి.
- హెచ్ సిటీ, ఒతీఎజూ వంటి కీలక ప్రాజెక్ట్ లను త్వరితగతిన పూర్తి చేసేందుకు టైమ్ బౌండ్ తో పనిచేయాలి
- హైదరాబాద్ స్వచ్ఛ బ్రాండ్ ఇమేజ్ సాలిడ్ వేస్ట్ మేనేజ్మెంట్ పైనే ఉంది.
- జిహెచ్ఎంసి అధికారులతో నిర్వహించిన సమావేశంలో జిల్లా ఇంచార్జీ మంత్రి పొన్నం ప్రభాకర్










**హైదరాబాద్ ప్రజాబలం ప్రతినిధి** హైదరాబాద్, 21 జనవరి 2026:కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేసే క్రమంలోహైదరాబాద్ మహానగరంలోమహిళా సాధికారతకు మరింత తోడ్పాటును అందిస్తామని జిల్లా ఇంచార్జీ మంత్రి పొన్నం ప్రభాకర్ తెలిపారు.జీహెచ్ఎంసీ విస్తరించి బృహత్ నగరంగా ఆవిర్భవించడం, మరో 20 రోజుల్లో పాలకవర్గ కాలపరిమితి ముగియనున్న నేపథ్యంలోబుధవారం రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి, హైదరాబాద్ జిల్లా ఇన్చార్జి మంత్రి పొన్నం ప్రభాకర్ జీహెచ్ఎంసీ ప్రధాన కార్యాలయంలో జీహెచ్ఎంసీ కమిషనర్, అదనపు కమిషనర్ లు, జోనల్ కమిషనర్ లు, డిప్యూటీ కమిషనర్ లు , విభాగాల ఉన్నతాధికారులతో గ్రేటర్ హైదరాబాద్ పరిధిలో అమలవుతున్న అభివృద్ధి కార్యక్రమాలు, వాటి పురోగతి పై సమీక్షించారు. హెచ్ సిటీ (ఎజ×ు×), ఎస్ఆర్డీపీ (ూ=ఱూ), (స్టాటజిక్ నాలా డెవలప్మెంట్ ప్రోగ్రామ్ (ూచీఱూ), రోడ్లు-స్టార్మ్ వాటర్ డ్రెయిన్లు, సానిటేషన్, ప్రజారోగ్యం, ఐటీ, టౌన్ ప్లానింగ్, మహిళా సంక్షేమం, పట్టణ స్వయం సహాయక సంఘాల కు చేయూత,పర్యావరణం , గాలి నాణ్యత (NCAP) వంటి అంశాలను వాటి పురోగతిని, క్షేత్ర సమస్యలు, ప్రభుత్వ సహకారం ను పేర్కొంటూ సంబంధిత అధికారులు మంత్రికి పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించారు.పాలకవర్గం పదవి కాలం మరో 20 రోజుల్లో ముగియనుండడంతో జీహెచ్ఎంసీ అధికారులపై మరింత బాధ్యత పెరగనుందన్నారు. నిత్యం అప్రమత్తంగా ఉంటూ పబ్లిక్ గ్రీవెన్స్ పరిష్కారానికి అధిక ప్రాధాన్యత నివ్వాలన్నారు. డిప్యూటీ కమిషనర్ లు తమ పరిధిలోని పనులను త్వరితగిన పూర్తి చేయాలన్నారు.ప్లానప్ ఆక్షన్ సిద్ధం చేసుకుంటూ క్షేత్రస్థాయిలో సమస్య పరిష్కారానికి శక్తివంచన లేకుండా కృషి చేస్తూ ప్రభుత్వానికి మంచి పేరు తీసుకురావాలని ఆయన అధికారులు సూచించారు. మహిళా ఆర్థిక సాధికారిత ,సంక్షేమం లక్ష్యంగా ప్రభుత్వం పనిచేస్తుందన్నారు.గ్రేటర్ లో 72, 942 పైగా ఉన్న స్వయం సహాయక సంఘాలను లక్ష సంఘాల కు పైగా పెంచాలన్నారు. 15 లక్షల మందిని సభ్యులుగా చేర్చాలన్నారు. బిపిఎల్ కుటుంబానికీ చెందిన ప్రతి మహిళా సంఘంలో సభ్యులుగా చేర్చాలన్నారు.సెట్విన్ సహకారంతో నగరంలోని మహిళా సంఘాలకు వివిధ జీవనోపాధుల పై తర్ఫీదు నుంచి తమ కాళ్లపై తాము నిలబడేలా ఉపాధి కల్పిస్తామని మంత్రి తెలిపారు. ఇప్పటికే గ్రామీణ స్వయం సహాయక సంఘాలకు ఎలక్ట్రిక్ బస్సుల ద్వారా అదనపు ఆదాయం వచ్చేలా ప్రయత్నించి సక్సెస్ అయ్యామని, అదేవిధంగా గ్రేటర్ హైదరాబాద్ లో 40 నుంచి 50 బస్సులు స్వయం సహాయక సంఘాలకు ఇస్తామని తెలిపారు.హెచ్ సిటీ , ఎస్ఆర్డీపీ, (స్టాటజిక్ నాలా డెవలప్మెంట్ ప్రోగ్రామ్ కింద చేపట్టిన పనులను త్వరితగతిన పూర్తి చేసేందుకు పకడ్బంది కార్యాచరణతో ముందుకు సాగాలన్నారు.హైదరాబాద్ లో కాలుష్య నివారణ పై ప్రత్యేక దృష్టి సారించాలని ప్రకృతిని కాపాడుకునేందుకు ప్రాధాన్యత నివ్వాలని మంత్రి అధికారులు సూచించారు. వాయు నాణ్యతను కాపాడు కాపాడడంలో జిహెచ్ఎంసి ప్రధాన బాధ్యత తీసుకోవాలన్నారు. గ్రేటర్ హైదరాబాద్ లో భూగర్భ జలాలను కాపాడేందుకు అధికారులు ప్రత్యేక శ్రద్ధ పెట్టాలన్నారు. సామ దాన దండోపాయలను ఉపయోగించి ఇంటి నిర్మాణ సమయంలోనే ఇంకుడు గుంతలను తప్పనిసరిగా నిర్మించుకునేలా చూడాలన్నారు.నగరంలో విద్యుద్దీపాల నిర్వహణ పై ప్రత్యేక దృష్టి పెట్టాలని, పూర్తి స్థాయిలో వెలిగేలా చూడాలన్నారు.ఘన వ్యర్థాల నిర్వహణ పైనే హైదరాబాద్ స్వచ్ఛ బ్రాండ్ ఇమేజ్ ఆధారపడి ఉందని చెప్పారు. స్వచ్ఛత కార్యక్రమాలు క్రమం తప్పకుండా ప్రభావంతంగా నిర్వహించేలా చూడాలని ఆదేశించారు. బస్తీ దవాఖాన, ఇందిరమ్మ క్యాంటీన్ లు సజావుగా నిర్వహించేలా పర్యవేక్షణ చేయాలని చెప్పారు.మేయర్ గద్వాల్ విజయలక్ష్మి మాట్లాడుతూ 5 ఏండ్ల తమ పాలకవర్గ పాలనలో సహకరించిన ప్రభుత్వం , ప్రజా ప్రతినిధులు, అధికారులు, నగర ప్రజలకు కృతజ్ఞతలు తెలిపారు.టీజీ ఆర్టీసీ చైర్మన్, మేనేజింగ్ డైరెక్టర్ వై నాగిరెడ్డి మాట్లాడుతూ..నగరంలో వాయు కాలుష్యాన్ని తగ్గించేందుకు ఎలక్ట్రిక్ బస్సులను దశలవారీగా పెంచుతున్నట్లు ఆయన తెలిపారు. నగరంలో ప్రజా రవాణా వ్యవస్థను మరింతగా మెరుగుపరిచేందుకు ఎంఎంటీఎస్ స్టేషన్ , మెట్రో స్టేషన్ లకు బస్ కనెక్టివిటీ పెంచాల్సిన అవసరం ఉందన్నారు. జీహెచ్ఎంసీ కమిషనర్ మాట్లాడుతూ...గ్రేటర్ హైదరాబాద్ లో స్వచ్ఛత కార్యక్రమాలు మరింత ప్రభావంతంగా జరిగేందుకు పర్యవేక్షణ బాధ్యతలను మెడికల్ అధికారుల నుంచి ఇంజనీర్లకు అప్పగించమన్నారు. హెచ్ సిటీ, ఒతీఎజూ, డీ సిల్టింగ్ పనులను టైమ్ బౌండ్ తో పూర్తి చేస్తామని చెప్పారు.సమావేశంలో డిప్యూటీ మేయర్ శ్రీలత శోభన్ రెడ్డి, అదనపు కమిషనర్లు సృజన, వినయ్ కృష్ణారెడ్డి, అనురాగ్ జయంతి ,హేమంత్ కేశవ్ పాటిల్, జోనల్ కమిషనర్లు తదితరులు పాల్గొన్నారు. 22 మందికి కారుణ్య నియామక పత్రాలు అందించిన మంత్రి, మేయర్సమావేశం అనంతరం జీహెచ్ఎంసీ హెడ్ ఆఫీస్ లో మంత్రి, మేయర్ లు 22 మందికి ఆఫీస్ సబార్డినెట్ లు, జూనియర్ అసిస్టెంట్ లుగా కారుణ్య నియామక పత్రాలు అందించారు. అంకిత భావంతో విధులు నిర్వర్తించి జిహెచ్ఎంసికి మంచి పేరు తీసుకురావాలని ఉద్యోగులకు సూచించారు.

# బీజేపీలో యువతరం....

భారతీయ జనతా పార్టీలో తరాల మార్పు మొదలైంది. కొంతకాలంగా వినిపిస్తున్న ఊహాగానాలకు తెరదించుతూ, బీజేపీ జాతీయ సారథ్య బాధ్యతలను యువ నాయకుడు నితిన్ నబిన్కు అప్పగించడం భారత రాజకీయాల్లో పెను సంచలనంగా మారింది. కేవలం 45 ఏళ్ల వయసులో ప్రపంచంలోనే అతిపెద్ద రాజకీయ పార్టీకి అధ్యక్షుడవ్వడం అంటే అది సామాన్య విషయం కాదు. ఇది కేవలం ఒక నియామకం మాత్రమే కాదు, రాబోయే రెండు దశాబ్దాల రాజకీయాలను శాసించేలా మోదీ-షా ద్వయం రచించిన ఒక పకడ్బందీ వ్యూహం అని చెప్పొచ్చు.నితిన్ నబిన్ ఎదుగుదల వెనుక వారసత్వ రాజకీయాల నీడ లేదు.. కేవలం కఠోర శ్రమ, అంకితభావం మాత్రమే ఉన్నాయి. ఆయన రాజకీయ ప్రస్థానం బీహార్ గల్లీల నుండి మొదలైంది. భారతీయ జనతా యువమోర్చా జాతీయ ప్రధాన కార్యదర్శిగా, బీహార్ యువమోర్చా అధ్యక్షుడిగా ఆయన పార్టీ క్యాడర్ను కింది స్థాయి నుండి నిర్మించారు. 2006లో మొదటిసారి ఎమ్మెల్యేగా గెలిచిన నితిన్, అప్పటి నుండి వెనుదిరిగి చూడలేదు. పాట్నాలోని బంకీపూర్ నియోజకవర్గం నుంచి వరుసగా ఐదుసార్లు ఎమ్మెల్యేగా గెలుపొందడం ఆయన ప్రజాదరణకు నిదర్శనం. బీహార్ ప్రభుత్వంలో రోడ్లు, న్యాయశాఖ, పట్టణాభివృద్ధి వంటి కీలక శాఖల మంత్రిగా పనిచేసిన అనుభవం ఆయనకు ఉంది. కేవలం పార్టీని నడపడమే కాకుండా, ప్రభుత్వాన్ని ఎలా నడపాలో కూడా తెలిసిన నాయకుడు కావడంతో అధిష్టానం ఆయన వైపు మొగ్గు చూపింది.బీజేపీలో ఎంతోమంది సీనియర్లు, హేమాహేమీలు ఉన్నప్పటికీ నితిన్ నబిన్ వైపే మొగ్గు చూపడానికి ప్రధాన కారణం ఆయనకున్న 'సమన్వయ కర్త' అనే ఇమేజ్. మోదీ-షాల వ్యూహాలను తు.చ. తప్పకుండా అమలు చేయడంలో ఆయన దిట్ట. పార్టీ గీసిన గీతను దాటకుండా, అందరినీ కలుపుకుపోవడం ఆయన ప్రత్యేకత. ఆయన కాయస్థ సామాజిక వర్గానికి చెందినవారు. ఇది రాజకీయంగా తటస్థ వర్గంగా పరిగణించబడుతుంది. ఏ ఇతర బలమైన కుల వర్గాలతోనూ ఘర్షణ లేని నేపథ్యం కావడం వల్ల, దేశవ్యాప్తంగా ఉన్న వివిధ కుల సమీకరణాలను సమన్వయం చేయడం ఆయనకు సులభమవుతుంది. కాంగ్రెస్ పార్టీ 80 ఏళ్లు పైబడిన సీనియర్ నేత మల్లికార్జున ఖర్గే సారథ్యంలో నడుస్తుంటే, బీజేపీ 45 ఏళ్ల యువకుడిని తెరపైకి తెచ్చి దేశ యువతకు ఒక బలమైన సంకేతాన్ని పంపింది.నితిన్ నబిన్ సామర్థ్యంపై అధిష్టానానికి పూర్తి నమ్మకం కలిగించింది 2023 ఛత్తీస్గఢ్ ఎన్నికలే. అప్పట్లో అక్కడ కాంగ్రెస్ ముఖ్యమంత్రి భూపేశ్ బఘేల్ తిరుగులేని శక్తిగా ఉండేవారు. సర్వేలన్నీ బీజేపీ ఓడిపోతుందని చెప్పాయి. ఆ క్లిష్ట సమయంలో పార్టీ ఇన్చార్జ్గా వెళ్లిన నబిన్, తన మైక్రో మేనేజ్మెంట్ వ్యూహంతో అద్భుతం చేశారు. గ్రౌండ్ లెవల్లో బూత్ కమిటీలను బలోపేతం చేసి, కాంగ్రెస్ కోటను బద్దలు కొట్టి బీజేపీని అధికారంలోకి తెచ్చారు. ఇటీవల ఢిల్లీలో బీజేపీ తిరిగి తన ఉనికిని చాటుకోవడంలో కూడా ఆయన కీలక పాత్ర పోషించారు. కష్టమైన టాస్క్లను సైతం సైలెంట్గా పూర్తి చేసే 'ట్రబుల్ షూటర్'గా ఆయన పేరు తెచ్చుకున్నారు.నితిన్ నబిన్ ముందు ఇప్పుడు పూలపాన్పు లేదు, ముళ్ల బాట ఉంది. బీజేపీకి ఇప్పటికీ సవాల్గా ఉన్న దక్షిణాది రాష్ట్రాల్లో పార్టీని విస్తరించడం ఆయన ప్రాథమిక లక్ష్యం. త్వరలో జరగబోయే బెంగాల్, ఉత్తరప్రదేశ్, అస్సాం ఎన్నికల్లో పార్టీ విజయం సాధించడం ఆయన సారథ్యానికి పరీక్షగా నిలవనుంది. 2029 సార్వత్రిక ఎన్నికల నాటికి దేశంలో కొత్తగా చేరే కోట్లాది మంది యువ ఓటర్లను బీజేపీ వైపు తిప్పుకోవడం కోసం ఆయన తనదైన శైలిలో పార్టీని డిజిటల్, క్షేత్రస్థాయిలో ఆధునీకరించాల్సి ఉంది. తిన్ నబిన్ 1980 మే 23న జార్ఖండ్లోని రాంచీలో జన్మించారు. ఆయన తండ్రి నబిన్ కిశోర్ ప్రసాద్ సిన్హా, తల్లి మీరా సిన్హా. కిశోర్ సిన్హా సీనియర్ బీజేపీ నాయకుడు. ఆయన పాట్నా వెస్ట్ నియోజకవర్గం నుంచి నాలుగుసార్లు బీహార్ శాసనసభ సభ్యుడిగా ఎన్నికయ్యారు. కాగా, నితిన్ నబిన్ 1996లో పాట్నాలోని సెయింట్ మైఖేల్స్ హై స్కూల్ నుంచి పదో తరగతి పరీక్షలో పాసయ్యారు. ఆ తర్వాత ఢిల్లీలోని సీఎస్కేఎం పబ్లిక్ స్కూల్ నుంచి 1998లో ఇంటర్మీడియట్ పూర్తి చేశారు.నితిన్ నబిన్.. దీప్మాలా శ్రీవాస్తవను వివాహం చేసుకున్నారు. ఈ దంపతులకు ఒక కుమారుడు, కుమార్తె ఉన్నారు. ఇదిలా ఉండగా.. నితిన్ నబిన్ రాజకీయ ప్రస్థానం 2006 ప్రారంభమైంది. పాట్నా వెస్ట్ నియోజకవర్గానికి జరిగిన ఉప ఎన్నికలో గెలిచి.. రాజకీయాల్లోకి ప్రవేశించారు నితిన్. నియోజకవర్గాల పునర్విభజన తర్వాత.. ఆయన బాంకిపూర్కు మారారు. అప్పటి నుంచి 2010, 2015, 2020, 2025 అసెంబ్లీ ఎన్నికల్లోనూ విజయం సాధిస్తూ.. తన కంచుకోటను కాపాడుకున్నారు.నితీష్ కుమార్ నేతృత్వంలోని బీహార్ ప్రభుత్వంలో కూడా నితిన్ నబిన్ కీలక పదవుల్లో పనిచేశారు. 2021 ఫిబ్రవరి నుంచి 2022 ఆగస్టు వరకు రహదారుల నిర్మాణ శాఖ మంత్రిగా పనిచేశారు. 2025 ఫిబ్రవరి నుంచి 2025 డిసెంబర్ వరకు తిరిగి అదే శాఖ బాధ్యతలను చేపట్టారు. ఇక 2024 మార్చి 2025 ఫిబ్రవరి మధ్య.. ఆయన పట్టణాభివృద్ధి, గృహనిర్మాణ శాఖతో పాటు న్యాయ మంత్రిత్వ శాఖను కూడా నిర్వహించారు. ఆయన మంత్రిగా ఉన్న కాలంలో మౌలిక సదుపాయాల అభివృద్ధి, పట్టణ గృహనిర్మాణ కార్యక్రమాలు, సంక్షేమ చర్యలపై దృష్టి సారించారు.బీజేపీ యువ విభాగం నుంచి వచ్చిన నబిన్.. సంస్థాగతంగా పార్టీ నిర్మాణంలో కీలక పాత్ర పోషించారు. గతంలో నితిన్ బీజేపీ యువ మోర్చా (బీజేవైఎం) జాతీయ ప్రధాన కార్యదర్శిగా, బీజేవైఎం బీహార్ రాష్ట్ర అధ్యక్షుడిగా పనిచేశారు. ఇదే సమయంలో జమ్మూకాశ్మీర్లో జరిగిన జాతీయ ఐక్యతా యాత్ర, 1965 యుద్ధంలో వీరమరణం పొందిన అమరవీరులకు నివాళులర్పిస్తూ గౌహతి నుంచి తవాంగ్ వరకు నిర్వహించిన పాదయాత్ర సహా అనేక పార్టీ ప్రచార కార్యక్రమాలలో చురుకుగా పాల్గొన్నారు.మరోవైపు, బీజేపీ సిక్కిం ఇంచార్జిగా, ఛత్తీస్గఢ్ కో- ఇంచార్జిగా నితిన్ నబిన్ పనిచేశారు. ఆయా రాష్ట్రాల్లో పార్టీ బలోపేతంలో కీలక పాత్ర పోషించారు. 2025 డిసెంబర్లో బీజేపీ పార్లమెంటరీ బోర్డు.. ఆయన్ను పార్టీ జాతీయ వర్కింగ్ ప్రెసిడెంట్గా నియమించింది.మొత్తానికి, నితిన్ నబిన్ నియామకంతో బీజేపీ ఒక కొత్త శకానికి నాంది పలికింది. అమిత్ షా చాణక్యం, మోదీ చరిష్మాకు నితిన్ నబిన్ యువశక్తి తోడైతే.. రాబోయే ఎన్నికల్లో బీజేపీ దూసుకుపోవడం ఖాయమని రాజకీయ విశ్లేషకులు భావిస్తున్నారు. ఇది కేవలం పార్టీ అధ్యక్ష పదవి మార్పు కాదు, 2029లో సరికొత్త రికార్డులను సృష్టించేందుకు వేసిన 'మాస్టర్ ప్లాన్'.

# సర్వే ఆధారంగానే టికెట్లు డిసైడ్ చేస్తాం

**మ్యాచ్ ఫిక్సింగ్ లకు పాల్పడితే శాశ్వతంగా సస్పెండ్ చేస్తాం**
**అభ్యర్థులను గెలిపించే భాద్యత కాంగ్రెస్ క్యాడర్ పై ఉంది**
**టికెట్లురాని వారు ఆందోళన చెందవద్దు**
**నామినేటెడ్ పోస్టుల్లో వారికి న్యాయం చేస్తాం**
**జిల్లాలోని నాలుగు మున్సిపాలిటీ ల్లో కాంగ్రెస్ జెండా ఎగురావేస్తాం**
**మాజీ ఎమ్మెల్యే మైనం పల్లి హన్మంత రావ్**




**మెదక్ ప్రజాబలం ప్రతినిధి:** మెదక్ మున్సిపల్ ఎన్నికల్లో సర్వే ఆధారంగానే అభ్యర్థులకు టికెట్లు డిసైడ్ చేస్తామని, ఇప్పటికే ఒకసారి సర్వే పూర్తి అయిందని, ఇంకా సర్వేలు నిర్వహిస్తున్నామని మెదక్ మాజీ ఎమ్మెల్యే, కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు మైనం పల్లి హన్మంత రావ్ స్పష్టం చేశారు. ఎన్నికల్లో పోటీచేసే అభ్యర్థుల నుంచి డిసిసి అధ్యక్షులు ఆంజనేయులు గౌడ్ తో కలిసి బుధవారం మెదక్ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో దరఖాస్తులు స్వీకరించారు. ఈ సందర్భంగా మైనం పల్లి హన్మంత రావ్ మాట్లాడుతూ జిల్లాలోని నాలుగు మున్సిపాలిటీ లపై కాంగ్రెస్ జెండా ఎగురవేస్తామని ధీమా వ్యక్తం చేశారు.మ్యాచ్ ఫిక్సింగ్ లకు పాల్పడితే పార్టీ నుంచి శాశ్వతంగా తొలగిస్తామని హెచ్చరించారు. గెలిచే అవకాశం ఉన్న అభ్యర్థులుంటే ఈ రోజు పార్టీలో చేరిన టికెట్లు ఇస్తామన్నారు. టికెట్లు రాని సీనియర్లు ఆందోళన చెందవద్దని, వారికి నామినేటెడ్ పోస్టుల్లో అవకాశం కల్పిస్తామన్నారు.మంచి మెజార్టీ తో గెలిస్తే సీఎం తో మాట్లాడి మరిన్ని నామినేటెడ్ పోస్టులు తీసుకవస్తానన్నారు. అభ్యర్థులను గెలిపించే భాద్యత కాంగ్రెస్ కార్యకర్తలపై ఉందన్నారు. ఎన్నికలు అయ్యే లోపు ఇతర పార్టీల నేతలతో మాట్లాడవద్దని సూచించారు. కాంగ్రెస్ దెబ్బకు హరీష్ రావ్ మెదక్ వైపు తొంగి చూడవద్దని, ఆ దిశగా కాంగ్రెస్ శ్రేణులు పనిచేసి అభ్యర్థులను భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. రెండేళ్లలో మెదక్ నియోజక వర్గ అభివృద్ధి కి వందలాది కోట్ల రూపాయల నిధులు తెచ్చామన్నారు. సీఎం రేవంత్ రెడ్డి ప్రత్యేక చోరువతో మెదక్ ఎమ్మెల్యే డాక్టర్ మైనం పల్లి రోహిత్ రావ్ ఇటీవల మెదక్ మున్సిపాలిటీకి రూ 85 కోట్లు అభివృద్ధి పనుల నిమిత్తం తీసుకొచ్చారన్నారు. ఏడుపాయల కు రూ 35కోట్లు, మెదక్ చర్చి కి రూ 30కోట్లు తెచ్చామని పనులు సైతం జరుగుతున్నాయన్నారు. ఈ కార్యక్రమం లో జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు రెడ్డిపల్లి ఆంజనేయులు గౌడ్, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు మందుగుల గంగాధర్, మున్సిపల్ మాజీ చైర్మన్ తోడుపు నూరి చంద్రపాల్, గూడూరి కృష్ణ, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ మేడి మధుసూదన్ రావ్,సీనియర్ నాయకులు మ్యాడం బాలకృష్ణ, రాగి అశోక్,బొజ్జ పవన్, అరుణార్తి వెంకట రమణ,ఉప్పల రాజేష్ ముత్యాంగౌడ్, మున్నా, అఫ్జల్, దుర్గ ప్రసాద్,శంకర్ గౌడ్, ఆంజనేయులు గౌడ్,దయా సాగర్, మధు, దేవులా తదితరులు పాల్గొన్నారు.

# కవాడి గూడ, ముషీరాబాద్ సర్కిల్ కార్యాలయాలను ప్రారంభించిన మంత్రి పొన్నం,మేయర్ గద్వాల్ విజయలక్ష్మి

### పాల్గొన్న ఎంపీ అనిల్ కుమార్, కమిషనర్ ఆర్ వి కర్ణన్, ఎమ్మెల్యే ముఠా గోపాల్ , స్థానిక కార్పొరేటర్ లు







**సికింద్రాబాద్ ప్రజాబలం ప్రతినిధి:**హైదరాబాద్ జిహెచ్ఎంసి లో సికింద్రాబాద్ జోన్ పరిధిలో 10.50 కోట్ల రూపాయల తో నూతనంగా నిర్మించిన కవాడిగూడ , ముషీరాబాద్ సర్కిల్ కార్యాలయాలు హైదరాబాద్ ఇంచార్జి మంత్రి పొన్నం ప్రభాకర్ బుధవారం ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మేయర్ గద్వాల విజయ లక్ష్మీ, రాజ్యసభ సభ్యులు అనిల్ కుమార్ యాదవ్, డిప్యూటీ మేయర్ మోతె శ్రీలత ,ఎమ్మెల్యే ముఠా గోపాల్, జీహెచ్ఎంసీ కమిషనర్ ఆర్వీ కర్ణన్, ఇతర ముఖ్య నేతలు, అధికారులు తదితరులు పాల్గొన్నారు. మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ సికింద్రాబాద్ జోన్ లోని కవాడీగూడా , ముషీరాబాద్ సర్కిల్ కార్యాలయాన్ని పరిపాలన వికేంద్రీకరణ లో ప్రజల సౌల్యభం కోసం భాగంగా రింగ్ రోడ్డు లోపల ఉన్న గ్రామ పంచాయతీ లు , మున్సిపాలిటీ లు ,కార్పొరేషన్ లు ఒకే రకమైన వ్యవస్థకి తీసుకురావడం జరిగిందని అన్నారు. ప్రణాళికబద్ధంగా అభివృద్ధి జరగడానికి ప్రజా పాలన ప్రభుత్వం అన్ని వ్యవస్థలు ఒకే గొడుగు కిందికి తీసుకురావడం జరిగింది. 12 జోన్స్, 60 సర్కిళ్లు ,300 వార్డులతో ఏర్పడింది వాటికి జోనల్ కమిషనర్లు , డిప్యూటీ కమిషనర్లు ,ఇతర అధికారులను నియమించుకోవడం జరిగింది. జీహెచ్ఎంసీ లో విలీనమైన ప్రాంతాల అభివృద్ధిపై ప్లాన్ ఆఫ్ యాక్షన్ తీసుకువోడం జరిగింది. హైదరాబాద్ కాలుష్యం ఢిల్లీ లాంటి పరిస్థితి రాకుండా ఉండాలన్న ఒక కార్యాచరణ తో ముందుకు పోతున్నామని అన్నారు.

## జీహెచ్ఎంసి పనుల పురోగతిపై సమీక్షా సమావేశం పాల్గొన్న మంత్రి పొన్నం




**హైదరాబాద్ ప్రజాబలం ప్రతినిధి** హైదరాబాద్ జీహెచ్ఎంసీ ప్రధాన కార్యాలయంలో అధికారులతో హైదరాబాద్ ఇంచార్జి మంత్రి పొన్నం ప్రభాకర్ సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో మేయర్ గద్వాల విజయ లక్ష్మీ,డిప్యూటీ మేయర్ మోతె శ్రీలత,జీహెచ్ఎంసీ కమిషనర్ ఆర్వీ కర్ణన్ , ఆర్టీసీ ఎండీ నాగిరెడ్డి , అడిషనల్ కమిషనర్లు , జోనల్ కమిషనర్లు డిప్యూటీ కమిషనర్లు ,వివిధ విభాగాల అధికారులు పాల్గొన్నారు.

జీహెచ్ఎంసీ లో మున్సిపాలిటీ లు ,కార్పొరేషన్ల విలీనం ,వార్డుల విభజన అనంతరం జరిగిన తొలి సమీక్షా సమావేశం ఇది. జీహెచ్ఎంసీ లో అభివృధి కార్యక్రమాలు ,పెండింగ్ వర్క్స్, శానిటేషన్ , హెచ్ సిటీ, ఎస్ఆర్డీపీ ప్రాజెక్ట్ లో పలు దశల్లో ఉన్న పనుల పురోగతి తదితర అంశాలపై సమీక్ష నిర్వహించారు. శానిటేషన్ పై ప్రత్యేక దృష్టి సారించి హైదరాబాద్ ను క్లీన్ అండ్ గ్రీన్ సిటీ గా మార్చేందుకు ప్రణాళికల్లో భాగంగా పలువురు ఇంజనీరింగ్ అధికారులకు ప్రత్యేక విధులు కేటాయింపు వారి కార్యచరణ పై చర్చ జరిగింది.

## దివ్యాంగులను అన్ని రంగాల్లో ప్రోత్సహించాలి...



హైదరాబాద్, జనవరి 21: బ్లూ ఫౌండేషన్, ఎనేబుల్డ్ ఇండియా, క్యాడర్ సంస్థల సంయుక్త ఆధ్వర్యంలో నిర్వహించిన ‹సంకల్ప మేళా› లాలాపేట్‌లో విజయవంతంగా జరిగింది. లాలాపేట్‌లోని జయశంకర్ క్రీడా మైదానంలో బుధవారం జరిగిన ఈ మేళాను జీహెచ్ఎంసీ డిప్యూటీ మేయర్ శ్రీమతి మోతే శ్రీలతా శోభన్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు. దివ్యాంగులకు సేవలందిస్తున్న స్వచ్ఛంద సంస్థలను ఒకే వేదికపైకి తీసుకువచ్చిన నిర్వాహకుల కృషిని ఆమె అభినందించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, దివ్యాంగుల్లో అపారమైన ప్రతిభ దాగి ఉందని, ఆ ప్రతిభను గుర్తించి అన్ని రంగాల్లో వారికి సముచిత అవకాశాలు కల్పించాలని సూచించారు. దివ్యాంగుల సాధికారతే సమాజ అభివృద్ధికి మార్గమని ఆమె పేర్కొన్నారు. ఈ మేళాలో నిర్వహించిన సభలో ఎనేబుల్ ఇండియా సీఓఓ మోజెస్ చౌదరి, గ్రామీణ పేదరిక నిర్మూలన సంస్థ (సెర్ప్) డైరెక్టర్ కృష్ణమూర్తి, తెలంగాణ యాంటి నార్కోటిక్స్ బ్యూరో డీఎస్పీ కె. సైదులు, ఇన్‌స్పెక్టర్ కె. శ్రీనివాసరావు, క్యాడర్ సంస్థ డైరెక్టర్ హరిబాబు, మేనేజర్ మల్లికార్జున్, బ్లూ ఫౌండేషన్ డైరెక్టర్ వి. క్రాంతి కిషోర్, హెలెన్ కెల్లర్ సంస్థ చైర్మన్ ఉమర్ ఖాన్ తదితరులు పాల్గొని ప్రసంగించారు. మేళాలో సుమారు 40 స్వచ్ఛంద సంస్థలు దివ్యాంగులకు అందిస్తున్న సేవలను వివరించేందుకు ప్రత్యేక స్టాళ్లను ఏర్పాటు చేశాయి.



పెద్ద ఎత్తున ప్రజలు స్టాళ్లను సందర్శించి, దివ్యాంగుల సంక్షేమానికి అందుబాటులో ఉన్న పథకాలు, సేవలపై అవగాహన పొందారు.

## దోపిడీ ఆక్రమణదారుల గుండెలు చీల్చే విక్రమార్కుడు మా భట్టి అన్న

### మాదిగ సంఘాల మహాకూటమి చైర్మన్ పోకల కిరణ్ కుమార్ మాదిగ




హైదరాబాద్ జనవరి 22 ;తెలంగాణ ఉపముఖ్యమంత్రి బట్టి విక్రమార్క పై వేమూరి రాధాకృష్ణ అసత్య తప్పుడు కథనాలను తెలంగాణ మాదిగ సంఘాల మహాకూటమి చైర్మన్ పోకల కిరణ్ కుమార్ మాదిగ తీవ్రంగా ఖండించారు. బుదవారం మీడియా సమావేశం లో మాట్లాడుతూ అట్టడుగు స్థాయి నుంచి ఈరోజు తెలంగాణ రాష్ట్రంలో దళిత బహుజనుల ఆత్మగౌరవ నినాదాన్ని నిలబెడుతూ బడుగు బలహీన వర్గాల ప్రజల గొంతుకగా అనేక పర్యాయాలుగా చట్టసభలలో అట్టడుగు వర్గాల గొంతుకగా 40 సంవత్సరాల తన రాజకీయ జీవితాన్ని ఎంతో ఆదర్శంగా విలువలతో కూడిన వ్యక్తిగా ముందుకెళ్తున్నదన్నారు. ఈ తరుణంలో దోపిడీ సామ్రాజ్య ప్రతినిధులకు జర్నలిజం ముసుగులో అనుకూల వార్తలను ప్రచారం చేస్తున్న రాధాకృష్ణ దళితుడైనటువంటి ఒక ఉప ముఖ్యమంత్రి లాంటి ఉన్నత స్థానంలో ఉన్నటువంటి మల్లు బట్టి విక్రమార్క పట్ల తాను చేసిన వ్యాఖ్యలను వెనక్కి తీసుకోవాలని వేమూరి రాధా కృష్ణను హెచ్చరించారు. ఉపముఖ్యమంత్రి బట్టి విక్రమార్క పేద దళిత కుటుంబాల నుంచి ఎంతో కష్టపడి చదువుకొని మంచి రాజకీయ విలువలతోనే ఈ సమాజంలో ఓటమి ఎరుగని నాయకుడిగా చట్టసభలకు ఎంతో గౌరవాన్ని తెచ్చే విధంగా ఈనాడు ప్రజాపాలనలో వారి మార్కుని పేదల నాయకుడిగా ముందుకెళ్తున్న ఈ పరిస్థితుల్లో ఇలాంటి అసహ్యమైనటువంటి ఆరోపణలు ఎలాంటి అవినీతి మచ్చ లేనటువంటి వ్యక్తిపై బురద చల్లడం అనేది దళిత సమాజం జీర్ణించుకోలేక పోతుందన్నారు. ఈ కథనాలకు క్షమాపణ చెప్పి భట్టి విక్రమార్క పట్ల వారు చేసిన ప్రతి ఆరోపణపై క్షమాపణ చెప్పవలసిందిగా తెలంగాణ మాదిగ సంఘాల మహాకూటమి తరపున డిమాండ్ చేసారు. ఈ కార్యక్రమంలో జాతీయ ప్రజా సంఘా జేఏసీ చైర్మన్ గొల్లపల్లి దయానందరావు పొట్ట జంగన్న గౌడ్ బీసీ సంఘం దక్షిణాది రా(ష్టాల అధ్యక్షులు తదితరులు పాల్గొన్నారు

## ప్రతిజ్ఞ చేయించిన డీఎంసీ ఉమాప్రకాశ్



**గోషామహల్ ప్రజాబలం ప్రతినిధి:**అబిడ్స్ జీహెచ్ఎంసీ కార్యాలయంలో బుధవారంనాడు డిప్యూటీ మున్సిపల్ కమీషనర్ ఉమాప్రకాశ్ ఆధ్వర్యంలో అన్ని పార్టీలకు సంబంధించిన గోషామహల్ నియోజకవర్గం లోని పార్టీ ప్రతినిధులతో సమావేశం నిర్వహించి ప్రతిఓటర్‌తో ఓటు విలువ కోసం అందరికి తెలియజేయాల్సిన భాద్యత సంబంధిత అధికారులతో పాటురాజకీయ పార్టీలకు ఉందని అన్నారు. ప్రతి పౌరుని చేత ఓటు విలువ కోసం తెలియజేస్తూ ప్రమాణ ం ప్రతిజ్ఞ చేయించాలని కోరుతూ స్వయంగా అధికారులతో పార్టీల ప్రతనిధులతో ఈ విధంగా ప్రతిజ్ఞ చేయించినారు.



***భారత పౌరులమైన మేము, ప్రజాస్వామ్యంపై శాశ్వత విశ్వాసం కలిగి, మన దేశ ప్రజాస్వామ్య సంప్రదాయాలను మరియు స్వేచ్ఛాయుతమైన, న్యాయమైన మరియు చట్టబద్ధమైన ఎన్నికల గౌరవాన్ని కాపాడుతామని మరియు ప్రతి ఎన్నికలలో నిర్భయంగా మరియు మతం, జాతి, కులం, వర్గం, భాష లేదా ఏదైనా ప్రేరేపణల ప్రభావానికి లోనవకుండా ఓటు వేస్తామని ఇందుమూలంగా ప్రతిజ్ఞ చేస్తున్నాము.***

ఈ కార్యాక్రమంలో డిప్యూటీ మున్సిపల్ కమీషనర్ ఉమాప్రకాశ్ జీహెచ్ఎంసీ అధికారులు కాంగ్రెస్ పార్టీ ,తెలుగు దేశం పార్టీ ,బీఎస్పీ పార్టీ మరియు ఇతర పార్టీల నాయకులు షామెహమ్మద్ ఆరీఫ్, మెహమ్మద్ ఇఫ్తాకార్‌అలీ, కళ్యాణీ ,నందేశ్ కూమార్ ,కేడీ దినేశ్,సలీం , అమీర్ , తదితరులు పాల్గోన్నారు.

# ఏవీ రంగనాథ్ ఆదేశాల మేరకు

## బాచుపల్లిలో 2.30 ఎకరాల పార్కును కాపాడిన హైడ్రా

## రూ. 300ల కోట్ల విలువైన భూమికి హైడ్రా ఫెన్సింగ్










**ప్రజాబలం ప్రతినిధి** మేడ్చల్ – మల్కాజిగిరి జిల్లా బాచుపల్లి మండలం, గ్రామంలో 2.30 ఎకరాల ప్రభుత్వ భూమిని హైడ్రా కాపాడింది. ఆ పక్కనే ఎమ్మార్వో కార్యాలయానికి కేటాయించిన 30 గుంటల ప్రభుత్వ భూమిని కూడా కబ్జాల చెర నుంచి హైడ్రా విడిపించింది. సర్వే నంబరు 142, 143, 144లో ఉన్న 2.30 ఎకరాల ప్రభుత్వ భూమిని 2016లో అప్పటి జిల్లా కలెక్టర్ పార్కు కోసం కేటాయించారు. మొక్కలు నాటి పార్కును అభివృద్ధి చేశారు. అర్బన్ నర్సరీని ఏర్పాటు చేశారు. వందలాది మొక్కలు నాటి పచ్చదనాన్ని పెంచారు. బోర్‌వెల్, వాటర్ సంప్, వాచ్‌మన్ గది, ఇనుప గేట్లు, ఫెన్సింగ్ ఏర్పాటు చేశారు. 2023లో కొంతమంది ప్రైవేటు వ్యక్తులు పార్కులోని మొక్కలను ధ్వంసం చేసి నర్సరీని తొలగించారు. తమ ల్యాండ్‌గా చెబుతూ రాత్రికి రాత్రి ప్రహరీ నిర్మించారు. ప్రజావాణిలో వచ్చిన ఫిర్యాదు మేరకు క్షేత్రస్థాయిలో సంబంధిత అధికారులతో హైడ్రా పరిశీలించింది. పార్కు స్థలంగానే నిర్ధారించింది. హైడ్రా కమిషనర్ శ్రీ ఏవీ రంగనాథ్ గారి ఆదేశాల మేరకు మంగళవారం ఆక్రమణలను తొలగించింది. ఫెన్సింగ్ ఏర్పాటు చేసి ప్రభుత్వ భూమిగా పేర్కొంటూ హైడ్రా బోర్డులను ఏర్పాటు చేసింది. అదే సర్వే నంబర్లలో 30 గుంటలు ఎమ్మార్వో కార్యాలయానికి కేటాయించిన స్థలం కూడా కబ్జాలకు గురైతే.. ఆక్రమణలను హైడ్రా తొలగించింది. 30 గుంటల ప్రభుత్వ భూమి చుట్టూ ఫెన్సింగ్ వేసి హైడ్రా బోర్డులు ఏర్పాటు చేసింది. పార్కు స్థలాన్ని కాపాడడంతో బాచుపల్లి నివాసితులు-- బాచుపల్లిలో 2.30 ఎకరాల పార్కును కాపాడిన హైడ్రా-- రూ. 300ల కోట్ల విలువైన భూమికి హైడ్రా ఫెన్సింగ్

మేడ్చల్ – మల్కాజిగిరి జిల్లా బాచుపల్లి మండలం, గ్రామంలో 2.30 ఎకరాల ప్రభుత్వ భూమిని హైడ్రా కాపాడింది. ఆ పక్కనే ఎమ్మార్వో కార్యాలయానికి కేటాయించిన 30 గుంటల ప్రభుత్వ భూమిని కూడా కబ్జాల చెర నుంచి హైడ్రా విడిపించింది. సర్వే నంబరు 142, 143, 144లో ఉన్న 2.30 ఎకరాల ప్రభుత్వ భూమిని 2016లో అప్పటి జిల్లా కలెక్టర్ పార్కు కోసం కేటాయించారు. మొక్కలు నాటి పార్కును అభివృద్ధి చేశారు. అర్బన్ నర్సరీని ఏర్పాటు చేశారు. వందలాది మొక్కలు నాటి పచ్చదనాన్ని పెంచారు. బోర్‌వెల్, వాటర్ సంప్, వాచ్‌మన్ గది, ఇనుప గేట్లు, ఫెన్సింగ్ ఏర్పాటు చేశారు. 2023లో కొంతమంది ప్రైవేటు వ్యక్తులు పార్కులోని మొక్కలను ధ్వంసం చేసి నర్సరీని తొలగించారు. తమ ల్యాండ్‌గా చెబుతూ రాత్రికి రాత్రి ప్రహరీ నిర్మించారు. ప్రజావాణిలో వచ్చిన ఫిర్యాదు మేరకు క్షేత్రస్థాయిలో సంబంధిత అధికారులతో హైడ్రా పరిశీలించింది. పార్కు స్థలంగానే నిర్ధారించింది. హైడ్రా కమిషనర్ ఏవీ రంగనాథ్ ఆదేశాల మేరకు మంగళవారం ఆక్రమణలను తొలగించింది. ఫెన్సింగ్ ఏర్పాటు చేసి ప్రభుత్వ భూమిగా పేర్కొంటూ హైడ్రా బోర్డులను ఏర్పాటు చేసింది. అదే సర్వే నంబర్లలో 30 గుంటలు ఎమ్మార్వో కార్యాలయానికి కేటాయించిన స్థలం కూడా కబ్జాలకు గురైతే.. ఆక్రమణలను హైడ్రా తొలగించింది. 30 గుంటల ప్రభుత్వ భూమి చుట్టూ ఫెన్సింగ్ వేసి హైడ్రా బోర్డులు ఏర్పాటు చేసింది. పార్కు స్థలాన్ని కాపాడడంతో బాచుపల్లి నివాసితులు హైడ్రాకు ధన్యవాదాలు తెలిపారు. హైడ్రా, ప్రభుత్వానికి మద్ధతుగా నినాదాలు చేశారు.

## ఒకడు సంచులు మోసేటోడు.. ఇంకొకడు చెప్పులు మోసేటోడు : కేటీఆర్



హైదరాబాద్ జనవరి 22 ;ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా మాజీ జెడ్పీ వైస్ చైర్మన్ మూల రాజిరెడ్డి, చెన్నూరు నియోజకవర్గానికి చెందిన 15 మంది తాజా సర్పంచులు, 10 మంది మాజీ ఎంపీటీసీలు, 1000 మంది అనుచరులతో కలిసి బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ సమక్షంలో గులాబీ కండువా కప్పుకున్నారు. తెలంగాణ భవన్‌లో జరిగిన ఈ కార్యక్రమంలో కేటీఆర్ వారికి గులాబీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా కేటీఆర్ మాట్లాడుతూ.. పదవులు కాపాడుకోవడానికి కాంగ్రెస్ నేతలకు తెలిసిందొక్కటే.. ఢిల్లీకి సంచులు మోస్తరు గంతే. ఇక్కడున్నోళ్లకు ఏం ఇయ్యరు. తెలంగాణ ప్రజలకు మన్ను కూడా ఇయ్యరు. కానీ ఢిల్లీకి మాత్రం ముఖ్యమంత్రి ఇప్పటికి 62 సార్లు పోయిండని× అన్ని సార్లు ఎందుకు పోతడు. పోయేది మనకోసమో.. రాష్ట్రం కోసమో కాదు. పోయేది కేవలం సంచులు మోసుకపోవాలే.. జీ హుజూర్ అనాలే.. సెల్యూట్ కొట్టాలే.. జర దండం పెడతా.. పోస్టును ఇంకో నాలుగు రోజులు ఉంచు.. నీకింత నాకింత అని మాట్లాడుకోవాలే.. ఆడింత మూట పెట్టాలే. అమ్మా అయ్యా అనుకుంటా దండం పెట్టాలే రావాలే. ఇది కూడా మనం ముందే చెప్పినమన్నారు .ఢిల్లీ పార్టీలకు మన జుట్టు ఇస్తే తెలంగాణ ఆగమైతది.. కాంగ్రెసోడైనా.. బీజేపోడైనా.. ఒకడు సంచులు మోసేటోడు.. ఇంకొకడు చెప్పులు మోసేటోడు. పెద్ద తేడా ఏం లేదని కేటీఆర్ ఎద్దేవా చేశారు. ఒకటేమో సంచులు మోసే పార్టీ.. ఇంకొకటేమో చెప్పులు మోసే పార్టీ.. అమిత్ షా రాంగనే చెప్పులు ఎక్కడ విప్పుతరా అని వెనకనే తిరుగుతడు ఒకాయన. ఆయనెవరో మీకు తెలుసు. నేను చెప్ప అన్నారు

## విశాఖలో ఇమ్మిగ్రేషన్ ఆఫీస్

విశాఖపట్టణం, జనవరి 21, విశాఖపట్నం నగరం రోజురోజుకీ విస్తరిస్తూ ఒక మెగా సిటీగా రూపుదిద్దుకుంటోంది. ఇప్పటికే పారిశ్రామిక, వాణిజ్య, పర్యాటక కేంద్రంగా గుర్తింపు పొందిన ఈ నగరానికి తాజాగా కేంద్ర ప్రభుత్వం మరో కీలక బహుమతి అందించింది. కేంద్ర హోం శాఖఆధ్వర్యంలో పనిచేసే ఇమ్మిగ్రేషన్ బ్యూరో కార్యాలయాన్ని విశాఖలో ఏర్పాటు చేయాలని నిర్ణయం తీసుకోవడం ఉత్తరాంధ్ర ప్రజలకు ఎంతో ఉపయోగకరంగా మారనుంది. ఈ కార్యాలయం ప్రారంభం కావడంతో విశాఖతో పాటు చుట్టుపక్కల జిల్లాల ప్రజలకు విదేశీ ప్రయాణాల విషయంలో పెద్ద ఊరట లభించనుంది. ఇప్పటికే మరో ముఖ్యమైన అభివృద్ధి కూడా సమీప భవిష్యత్తులో పూర్తి కాబోతోంది. భోగాపురం అంతర్జాతీయ విమానాశ్రయం వచ్చే కొన్ని నెలల్లో అందుబాటులోకి రానుంది. అక్కడి నుంచి తొలి అంతర్జాతీయ విమానం విదేశాలకు ఎగరబోతున్నట్టు సమాచారం. రానున్న రోజుల్లో అమెరికా, ఆస్ట్రేలియా సహా పలు దేశాలకు నేరుగా విమాన సర్వీసులు ప్రారంభమయ్యే అవకాశం ఉంది. అలాంటి పరిస్థితుల్లో ఇమ్మిగ్రేషన్ సేవలు తప్పనిసరి కావడంతో విశాఖలోనే ఈ కార్యాలయం ఏర్పాటు చేయడం సమయోచిత నిర్ణయంగా భావిస్తున్నారు. ఇంతవరకూ విశాఖ లేదా ఉత్తరాంధ్ర ప్రాంతాల నుంచి విదేశాలకు వెళ్లాలనుకునే వారు తప్పనిసరిగా హైదరాబాద్ లేదా చెన్నై నగరాలకు వెళ్లి అక్కడ ఇమ్మిగ్రేషన్ ప్రక్రియ పూర్తి చేయాల్సి వచ్చేది. దీనివల్ల సమయం, ఖర్చు రెండూ ఎక్కువయ్యేవి. ఇప్పుడు ఈ సదుపాయం నేరుగా విశాఖ లో లభించనుండటంతో ప్రజలకు పెద్దగా ఉపశమనం కలగనుంది. విదేశీ ఉపాధి, ఉన్నత విద్య, వ్యాపార అవసరాల కోసం వెళ్లే వారి సంఖ్య ఈ ప్రాంతంలో వేగంగా పెరుగుతోంది. ఈ అవసరాలను దృష్టిలో పెట్టుకునే కేంద్ర ప్రభుత్వం ఈ నిర్ణయం తీసుకున్నట్టు తెలుస్తోంది. విశాఖకు అంతర్జాతీయ హోదా మరింత బలపడేందుకు ఈ ఇమ్మిగ్రేషన్ బ్యూరో కార్యాలయం కీలకంగా మారనుంది. రాష్ట్రంలోని కూటమి ప్రభుత్వం విశాఖలో ఈ కార్యాలయం ఏర్పాటు చేయాలని కేంద్రాన్ని కోరగా, వెంటనే సానుకూల స్పందన లభించడం విశేషం. ఇప్పటివరకు దేశీయ విమానాలకే పరిమితమైన విశాఖ విమానాశ్రయ కార్యకలాపాలు, ఇకపై అంతర్జాతీయ స్థాయికి చేరుకోనున్నాయి. అందుకు అనుగుణంగా అవసరమైన మౌలిక వసతులు అందుబాటులోకి తేవడం కేంద్రం లక్ష్యంగా పెట్టుకుంది. రాబోయే రోజుల్లో అంతర్జాతీయ ప్రయాణికుల రాకపోకలతో పాటు కార్గో విమాన సేవలు కూడా విస్తరించే అవకాశం ఉందని అధికారులు అంచనా వేస్తున్నారు. దీంతో ఉత్తరాంధ్ర ప్రాంతంలో వాణిజ్య కార్యకలాపాలు మరింత ఊపందుకుంటాయి. ఐటీ రంగం, పర్యాటక రంగం అభివృద్ధికి కూడా ఇది దోహదపడుతుందని విశ్లేషకులు చెబుతున్నారు. భోగాపురం విమానాశ్రయం కేవలం ఉత్తరాంధ్రకే కాకుండా ఒడిశా , ఛత్తీస్‌గఢ్ వంటి పొరుగున ఉన్న రాష్ట్రాల ప్రజలకు కూడా ఉపయోగపడనుంది. అంతేకాదు, కేంద్ర ప్రభుత్వ కార్యాలయాలు మరిన్ని విశాఖలో ఏర్పాటు కావడం ద్వారా ఉపాధి అవకాశాలు పెరిగి, నగర అభివృద్ధి మరింత వేగవంతమవుతుందన్న ఆశాభావం వ్యక్తమవుతోంది.

## తెలుగు రాష్ట్రాల మధ్య చిచ్చు 42 ఎకరాల భూమి

విజయవాడ, జనవరి 21, హైదరాబాద్‌లోని అత్యంత ఖరీదైన కొండాపూర్ ప్రాంతంలో గల 42 ఎకరాల భూమి ఇప్పుడు రెండు తెలుగు రాష్ట్రాల మధ్య చిచ్చు పెట్టింది. సుమారు 4,000 కోట్ల రూపాయల విలువ చేసే ఈ భూమిపై తమకే అధికారం ఉందంటూ ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం తెలంగాణ హైకోర్టులో కౌంటర్ దాఖలు చేయడంతో ఈ వివాదం సరికొత్త మలుపు తిరిగింది. కర్నూలు కేంద్రంగా పనిచేసే బాలసాయిబాబా సెంట్రల్ ట్రస్ట్ కు చెందిన ఈ భూములపై తెలంగాణ ప్రభుత్వానికి ఎలాంటి అధికారం లేదని ఏపీ ప్రభుత్వం స్పష్టం చేయడం సంచలనంగా మారింది. ఈ వివాదానికి మూలాలు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ కాలంలోనే ఉన్నాయి. కర్నూలు జిల్లా కేంద్రంగా బాలసాయిబాబా సెంట్రల్ ట్రస్ట్ రిజిస్టర్ అయింది. ఈ ట్రస్ట్‌కు కొండాపూర్‌లోని సర్వే నంబర్లు 105 నుంచి 108 వరకు సుమారు 42.03 ఎకరాల భూమి ఉంది. 2005లో అప్పటి ప్రభుత్వం జీఓ 2065 ద్వారా ఈ యూఎల్‌సీ మిగులు భూములను ట్రస్ట్‌కు క్రమబద్ధీకరించింది. బాలసాయిబాబా మరణం తర్వాత ట్రస్ట్ నిర్వహణ బాధ్యతలను ఏపీ దేవాదాయ శాఖ చేపట్టింది. కర్నూలు దేవాదాయ శాఖ కార్యనిర్వహణాధికారిని ఈ ట్రస్ట్‌కు అధికారిగా నియమించారు. ఈ వివాదంలో ప్రైవేటు సంస్థ అయిన భూపతి ఎస్టేట్స్ ప్రవేశించడంతో సమస్య సంక్లిష్టంగా మారింది. 2023లో తెలంగాణ ప్రభుత్వం రెవెన్యూ రికార్డులలో మార్పులు చేస్తూ, ట్రస్ట్ పేరుకు బదులుగా 'భూపతి ఎస్టేట్స్' పేరును చేర్చింది. బాలసాయిబాబా ట్రస్ట్ భూములను ఈ ప్రైవేటు సంస్థకు అప్పగించడంపై తీవ్ర అభ్యంతరాలు వ్యక్తమయ్యాయి. తమకు సమాచారం ఇవ్వకుండా, ఏపీ పరిధిలో ఉన్న ట్రస్ట్ భూములను తెలంగాణ ప్రభుత్వం ఎలా బదలాయిస్తుందని ఏపీ దేవాదాయ శాఖ ప్రశ్నిస్తోంది. ఈ క్రమబద్ధీకరణ చెల్లదని, తెలంగాణ తీసుకున్న నిర్ణయం చట్టవిరుద్ధమని ఏపీ ప్రభుత్వం వాదిస్తోంది. తమ్మనబోయిన సంతోష్ కుమార్ అనే వ్యక్తి దాఖలు చేసిన పిల్ పై విచారణ సందర్భంగా ఏపీ దేవాదాయ శాఖ కమిషనర్ కె. రామచంద్రమోహన్ కీలకమైన కౌంటర్ దాఖలు చేశారు. ఈ ట్రస్ట్ ఆంధ్రప్రదేశ్ చట్టం కింద ఏపీలో రిజిస్టర్ అయింది. కాబట్టి దాని ఆస్తుల నిర్వహణ ఏపీ దేవాదాయ శాఖ పరిధిలోకే వస్తుంది. రాష్ట్ర విభజన తర్వాత ఆయా రాష్ట్రాల్లోని భూములు ఆ రాష్ట్రాలకే చెందుతాయన్న నియమం ఉన్నప్పటికీ, ఒక రాష్ట్ర దేవాదాయ శాఖ పరిధిలోని ట్రస్ట్ ఆస్తులను మరో రాష్ట్ర ప్రభుత్వం ప్రైవేటు వ్యక్తులకు ఎలా కట్టబెడుతుందని ఏపీ ప్రశ్నిస్తోంది. ఈ భూములపై తెలంగాణకు ఎలాంటి పరిపాలనాపరమైన అధికారం లేదని ఏపీ తేల్చి చెప్పింది. తెలంగాణ ప్రభుత్వం ఈ భూములు తమ భౌగోళిక పరిధిలో ఉన్నాయని, స్థానిక రెవెన్యూ నిబంధనల ప్రకారమే మార్పులు జరిగాయని భావిస్తోంది. అయితే, ఏపీ ప్రభుత్వం దాఖలు చేసిన కౌంటర్‌పై తెలంగాణ ప్రభుత్వం తన తదుపరి వాదనలను కోర్టులో వినిపించాల్సి ఉంది. గతంలో కొందరు పిటిషన్లు వేసి ఉపసంహరించుకోవడం వెనుక భారీ కుట్ర దాగి ఉందని ఏపీ ప్రభుత్వం ఆరోపిస్తుండటంతో, ఈ వ్యవహారం మరింత ముదిరేలా కనిపిస్తోంది. 4,000 కోట్ల విలువైన భూమి కావడం, ఇందులో ఒక ఆధ్యాత్మిక ట్రస్ట్, ప్రైవేటు రియల్ ఎస్టేట్ సంస్థలు భాగస్వామ్యం కావడంతో ఈ కేసు తెలుగు రాష్ట్రాల్లో ఉత్కంఠ రేపుతోంది. హైకోర్టు ఇచ్చే తీర్పు రెండు రాష్ట్రాల మధ్య ఉన్న ఆస్తుల పంపకాల వివాదాలపై కూడా ప్రభావం చూపే అవకాశం ఉంది.

## టీడీపీలో సెకండ్ జనరేషన్

విజయవాడ, జనవరి 21, తెలుగుదేశం పార్టీ రాజకీయ ప్రయాణం ఇప్పుడు ఒక కీలక మలుపు వద్ద నిలిచింది. ఈ మార్చితో పార్టీకి 44 సంవత్సరాలు పూర్తై 45వ సంవత్సరంలోకి అడుగుపెడుతోంది. పార్టీ ఆవిర్భావ సమయంలో యువకులుగా రాజకీయాల్లోకి వచ్చిన చాలా మంది నేతలు ఇప్పుడు వయోభారంతో సీనియర్ స్థాయికి చేరుకున్నారు. అప్పట్లో అన్న ఎన్టీఆర్ చేతుల మీదుగా తొలి టికెట్ తీసుకుని అసెంబ్లీలో అడుగుపెట్టిన యువ నాయకులే, నేడు పార్టీలో అత్యంత అనుభవజ్ఞులుగా గుర్తింపు పొందుతున్నారు. కాలం మారినట్లే, రాజకీయాల్లోనూ మార్పు అవసరమన్న ఆలోచనలు ఇప్పుడు ఆ సీనియర్లలో మొదలయ్యాయని పార్టీ వర్గాలు చెబుతున్నాయి. ఆంధ్రప్రదేశ్ అంతటా చూస్తే, టీడీపీలోని సీనియర్ నేతల నుంచి ఒకే రకమైన మాట వినిపిస్తోంది. తాము ఇక రాజకీయాల నుంచి తప్పుకోవాలని, యువతకు అవకాశం ఇవ్వాలని పలువురు బహిరంగంగానే చెబుతున్నారు. ఇది ఒకరిద్దరి అభిప్రాయం మాత్రమే కాకుండా, చాలా జిల్లాల్లో వినిపిస్తున్న స్వరం కావడం విశేషం. ఈ జాబితా ఎంత పెద్దదంటే, ఒక ప్రాంతీయ పార్టీలో ఇంతమంది నేతలు ఒకేసారి పక్కకు తప్పుకునే పరిస్థితి దేశ రాజకీయాల్లో అరుదేనని చర్చ సాగుతోంది. సాధారణంగా రాజకీయాల్లో వయస్సుతో సంబంధం లేదని, చివరి శ్వాస వరకూ కొనసాగుతామని చెప్పే నాయకులు ఎక్కువ. కానీ టీడీపీ సీనియర్లు మాత్రం భిన్నంగా ఆలోచిస్తున్నారని అంటున్నారు. దీనికి ప్రధాన కారణంగా రాబోయే ఎన్నికల్లో యువతకు ప్రాధాన్యం ఇవ్వాలన్న పార్టీ వ్యూహం ఉందన్న ప్రచారం సాగుతోంది. ముఖ్యంగా నారా లోకేష్ నాయకత్వం మరింత బలపడుతూ, ఆయన చుట్టూ కొత్త తరం నాయకుల బృందం తయారవుతుందని భావిస్తున్నారు. ఈ మార్పును దృష్టిలో పెట్టుకుని, ముందుగానే తాము తప్పుకుంటే మంచిదన్న ఆలోచన సీనియర్లలో ఏర్పడినట్టు చెబుతున్నారు. ఇదే సమయంలో మరో వ్యూహాత్మక ఆలోచన కూడా ఉందని రాజకీయ వర్గాలు విశ్లేషిస్తున్నాయి. గతంలో చంద్రబాబు నాయుడు వద్ద తాము కీలక పాత్ర పోషించినట్లే, ఇప్పుడు తమ వారసులను లోకేష్ టీంలోకి చేర్చితే భవిష్యత్తులో కుటుంబ రాజకీయాలకు భరోసా ఉంటుందన్న భావన కూడా ఈ నిర్ణయాల వెనుక ఉందని అంటున్నారు. "దీపం ఉండగానే ఇల్లు చక్కబెట్టుకోవాలి" అన్న సామెత రాజకీయాల్లో ఉన్నవారికి మరింత వర్తిస్తుందన్న మాట వినిపిస్తోంది. ఇటీవల నర్సీపట్నం లో జరిగిన ఎన్టీఆర్ విగ్రహావిష్కరణ సభలో స్పీకర్ అయ్యన్నపాత్రుడు తనకు 70 ఏళ్లు వచ్చాయని, ఇక రాజకీయాలకు గుడ్‌బై చెప్పాలని వేదికపైనే ప్రకటించడం పెద్ద చర్చకు దారితీసింది. ఆయన కుమారుడు విజయ్ పాత్రుడుకు వచ్చే ఎన్నికల్లో అవకాశం కల్పించాలన్న ప్రయత్నం జరుగుతోందన్న ప్రచారం కూడా ఉంది. అదే విధంగా భీమిలి ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు కూడా వయోపరంగా అదే దశకు చేరుకుంటుండటంతో, ఆయన కుటుంబ వారసత్వంపై దృష్టి పెట్టారని అంటున్నారు. ఈ జాబితాలో బండారు సత్యనారాయణమూర్తి , కిమిడి కళా వెంకటరావు , దాడి వీరభద్రరావు వంటి పలువురు ప్రముఖులు ఉన్నారు. ఒక అంచనాగా చూస్తే 2029 ఎన్నికల నాటికి కనీసం ముప్పయి నుంచి నలభై మంది సీనియర్ నేతలు రాజకీయాల నుంచి తప్పుకునే అవకాశం ఉందన్న మాట వినిపిస్తోంది. అదే సంఖ్యలో కొత్త తరం నాయకులు రంగప్రవేశం చేసే అవకాశమూ ఉందని అంటున్నారు. ఈ మార్పులను టీడీపీ హైకమాండ్ ఎలా సమతుల్యం చేస్తుంది, అనుభవం?యువత మధ్య సమన్వయాన్ని ఎలా సాధిస్తుంది అన్నదే ఇప్పుడు రాజకీయ వర్గాల్లో ప్రధాన చర్చగా మారింది.

# కార్యకర్తలు సరే... లీడర్లు ఏరీ

కడప, జనవరి 21, వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ రాబోయే ఎన్నికల్ని లక్ష్యంగా చేసుకుని తన వ్యూహాలను పునర్వ్యవస్థీకరించుకునే ప్రయత్నంలో ఉంది. ప్రధానంగా ప్రజల మధ్యకు వెళ్లడం, ప్రజా సమస్యలపై పోరాటాలు చేయడం, వచ్చే ఎన్నికల్లో తిరిగి అధికారంలోకి రావడం అన్నదే పార్టీ ముందున్న ప్రధాన లక్ష్యంగా కనిపిస్తోంది. అయితే ఈ లక్ష్యాలు కార్యరూపం దాల్చడంలో మాత్రం స్పష్టత కొరవడినట్టు రాజకీయ వర్గాలు విశ్లేషిస్తున్నాయి.కూటమి ప్రభుత్వం తీసుకుంటున్న ప్రజావ్యతిరేక విధానాలపై పోరాటాలు చేయాలని పార్టీ నిర్ణయించినప్పటికీ, ఆ ఉద్యమాలు పరిమిత స్థాయిలోనే కొనసాగుతున్నాయి. ఎక్కువగా కార్యకర్తలు, స్థానిక నాయకులకే ఈ బాధ్యతలు అప్పగించడంతో ప్రజల్లోకి బలమైన సంకేతం వెళ్లడం లేదనే అభిప్రాయం వ్యక్తమవుతోంది. దాదాపు గత ఇరవై నెలలుగా పార్టీ చేపట్టిన పలు కార్యక్రమాల్లో పార్టీ అధ్యక్షుడు వైఎస్ జగన్మోహన్ రెడ్డి ప్రత్యక్షంగా పాల్గొనకపోవడం గమనార్హం. అంతేకాదు, ఆయనకు సన్నిహితుడిగా భావించే సీనియర్ నేత సజ్జల రామకృష్ణారెడ్డి కూడా ఈ కార్యక్రమాల్లో ఎక్కడా కనిపించలేదు.ఈ పరిస్థితుల్లో పార్టీ పోరాటాలు కేవలం కార్యకర్తల స్థాయికే పరిమితమయ్యాయని విమర్శలు వినిపిస్తున్నాయి. ప్రజల మధ్యకు వస్తానని జగన్మోహన్ రెడ్డి గతంలో రెండు సార్లు తేదీలు ఇచ్చారన్న ప్రచారం జరిగింది. గత ఏడాది జూలై నెలలో ప్రజల్ని కలుస్తానని చెప్పినా, అది కేవలం కొద్ది సమయం పర్యటనకే పరిమితమైంది. ఆ తర్వాత ఈ ఏడాది జనవరి నుంచి విస్తృతంగా ప్రజల్లోకి వస్తానన్న మాట కూడా వాయిదా పడింది. తాజాగా పార్టీ వర్గాల్లో పాదయాత్రే తుది నిర్ణయం అన్న చర్చ నడుస్తోంది.అయితే ఈ పాదయాత్ర ఎప్పుడు అనే దానిపై స్పష్టత లేదు. పార్టీ నాయకుల మాటల్లో చెప్పాలంటే 2027 లేదా 2028 వరకూ దీనికి ముహూర్తం ఉండకపోవచ్చని అంటున్నారు. ఇప్పుడే పాదయాత్ర చేపట్టినా ఎన్నికలకు ఇంకా సమయం ఎక్కువగా ఉండటంతో దాని ప్రభావం తగ్గిపోతుందనే ఆలోచనతోనే ఈ నిర్ణయం తీసుకుంటున్నారని సమాచారం. అందుకే ఎన్నికలకు ఒకటి లేదా రెండు సంవత్సరాల ముందు మాత్రమే పాదయాత్ర ప్రారంభించే యోచనలో ఉన్నారని చెబుతున్నారు.ఇదిలా ఉండగా, మధ్యలో రానున్న స్థానిక సంస్థల ఎన్నికలు , కార్పొరేషన్ ఎన్నికలు పార్టీకి కీలకంగా మారనున్నాయి. ఈ ఎన్నికల్లో వైసీపీ ఎలా ముందుకు సాగుతుంది, ఎలాంటి వ్యూహాలు అమలు చేస్తుందన్నది పెద్ద ప్రశ్నగా మారింది. పైగా జగన్మోహన్ రెడ్డి ఆరోగ్య పరిస్థితిపై కూడా చర్చ సాగుతోంది. ఆయన మోకాళ్ల సమస్యతో పాటు నడుము నొప్పితో బాధపడుతున్నారని ప్రచారం ఉంది. బహిరంగంగా చెప్పకపోయినా, గత కొన్నేళ్లుగా ఆయన వ్యవహార శైలిని గమనిస్తే ఆరోగ్య ఇబ్బందులు ప్రభావం చూపుతున్నాయన్న అభిప్రాయం వ్యక్తమవుతోంది. ఇలాంటి పరిస్థితులను ఎదుర్కొంటూ వైసీపీ భవిష్యత్ అడుగులు ఎలా ఉండబోతాయన్నదే రాజకీయ వర్గాల్లో ఆసక్తికరంగా మారింది.

# వెడ్డింగ్ హబ్ గా తిరుపతి

తిరుపతి, జనవరి 21 కలియుగ ప్రత్యక్ష దైవంగా భక్తులు భావించే వేంకటేశ్వర స్వామి కొలువైన తిరుమల లో వివాహం చేసుకోవడం అత్యంత పవిత్రమని చాలామంది విశ్వసిస్తారు. ఆ పవిత్ర వాతావరణంలో కొత్త జీవితం ప్రారంభిస్తే దాంపత్య జీవితం సుఖశాంతులతో, ఆరోగ్యంగా సాగుతుందని భక్తుల నమ్మకం. ప్రపంచ వ్యాప్తంగా పేరుగాంచిన ఆధ్యాత్మిక క్షేత్రం కావడంతో, అక్కడి ఆధ్యాత్మిక వాతావరణం వివాహ జీవితానికి శుభకారకమని భావిస్తారు. ఏడుకొండల వాడి సన్నిధిలో జరిగే పెళ్లిని ఎంతో పవిత్రంగా కుటుంబ సభ్యులు, బంధుమిత్రులు గౌరవిస్తారు.ఈ నేపథ్యాన్ని దృష్టిలో పెట్టుకుని తిరుమల?తిరుపతి ప్రాంతాన్ని వివాహాల కోసం ప్రత్యేక గమ్యస్థానంగా అభివృద్ధి చేయాలని కూటమి ప్రభుత్వం ఆలోచిస్తోంది. ఇటీవల సంక్రాంతి పండుగ సందర్భంగా తన స్వగ్రామం నారావారిపల్లె కు వెళ్లిన ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు తిరుపతిని వెడ్డింగ్ డెస్టినేషన్‌గా తీర్చిదిద్దే దిశగా అధికారులకు సూచనలు చేసినట్లు తెలుస్తోంది.ముఖ్యమంత్రి ఆదేశాలతో తిరుమల తిరుపతి దేవస్థానం అధికారులు, పర్యాటక శాఖ కలిసి ప్రత్యేక ప్యాకేజీపై కసరత్తు చేస్తున్నారని సమాచారం. ప్రస్తుతం తిరుమలలో ఏటా సుమారు పదిహేను వేల నుంచి ఇరవై వేల వరకు వివాహాలు జరుగుతున్నాయి.

శుభ ముహూర్తాలు ఉన్న రోజుల్లో ఈ సంఖ్య మరింత పెరుగుతుంది. తిరుపతి , తిరుచానూరు ప్రాంతాల్లో జరిగే పెళ్లిళ్లు వీటికి అదనమే.ఇప్పటికే టీటీడీ వివాహాలు చేసుకునే జంటలకు కొన్ని సౌకర్యాలు అందిస్తోంది. 'కళ్యాణ వేదిక' లో వివాహం చేసుకున్న వారికి ప్రత్యేక దర్శన అవకాశం, ఆశీర్వచన కార్యక్రమం, ప్రసాదాల పంపిణీ వంటి సదుపాయాలు ఉన్నాయి. అయితే ఈ వేదికలో ఆర్భాటాలకు అవకాశం తక్కువగా ఉండటంతో, కొందరు భక్తులు కొండపై ఉన్న ప్రైవేటు మఠాలు, సత్రాలు లేదా దిగువ ప్రాంతాల్లోని కల్యాణ మండపాలను ఎంచుకుంటున్నారు. తొండవాడ , శ్రీనివాసమంగాపురం వంటి ప్రాంతాలు కూడా పెళ్లిళ్లకు ప్రాధాన్యం పొందుతున్నాయి.అయితే ఈ విధంగా ఇతర చోట్ల వివాహాలు చేసుకునే వారికి ఇప్పటివరకు ప్రత్యేక దర్శన సౌకర్యాలు లేకపోవడం వల్ల భక్తుల్లో అసంతృప్తి వ్యక్తమవుతోంది. ఈ అంశం ప్రభుత్వ దృష్టికి రావడంతో, ఇకపై కళ్యాణ వేదిక వెలుపల పెళ్లి చేసుకున్నా కూడా శ్రీవారి దర్శనం, ఆశీర్వచనం, ప్రసాదాలు అందించే విధంగా కొత్త విధానం తీసుకురావాలని యోచిస్తోంది.వివాహ వేదిక అలంకరణ, భోజన ఏర్పాట్లు, రవాణా, వసతి వంటి సేవలను ప్రైవేటు సర్వీసు ప్రొవైడర్లకు అప్పగించి, ప్రభుత్వ పర్యవేక్షణలో ప్యాకేజీగా అందించాలని ప్రతిపాదనలు రూపొందిస్తున్నారు. దీని వల్ల పెళ్లి చేసుకునే వారికి సౌలభ్యం కలగడంతో పాటు, స్థానికులకు ఉపాధి అవకాశాలు పెరుగుతాయని అధికారులు భావిస్తున్నారు.

ఈ ప్రతిపాదనలకు ప్రభుత్వం ఆమోదం తెలుపితే, తిరుమల?తిరుపతి ప్రాంతం ఆధ్యాత్మికతతో పాటు వివాహాల కోసం కూడా దేశవ్యాప్తంగా మరింత గుర్తింపు పొందే అవకాశం ఉందని అంచనా వేస్తున్నారు.

# సీబీఐ కీలకం

కడప, జనవరి 21, వైఎస్ వివేకానంద రెడ్డిహత్య కేసు మరోసారి తెరపైకి వచ్చింది.. సిబిఐ ఇప్పటికే విచారణ పూర్తి చేసినట్లు చెప్పిన నేపథ్యంలో కొన్ని రకాల అనుమానాలు వ్యక్తం చేస్తూ వైయస్ సునీత ఇదే సుప్రీంకోర్టులో పిటిషన్ వేశారు. దీనిపై ట్రయల్ కోర్టులో పిటిషన్ వేయాలని సూచించడంతో ఆమె కింది కోర్టును ఆశ్రయించారు. అయితే ఆమె లేవనెత్తిన అనుమానాలు, ఆపై నిందితులుగా భావిస్తున్న వారిని విచారించకుండానే సిబిఐ దర్యాప్తు పూర్తి అవ్వడాన్ని ప్రస్తావించారు. కానీ కింది కోర్టు అవేవీ పరిగణలోకి తీసుకోలేదు. దీంతో మళ్లీ ఆమె సుప్రీంకోర్టును ఆశ్రయించారు. ఈరోజు విచారణ జరగగా కోర్టు ఆసక్తికరమైన అంశాలను సిబిఐ ని అడిగి తెలుసుకుంది. వచ్చేనెల ఐదుకు విచారణను వాయిదా వేసింది.ప్రధానంగా ఈ కేసులో దర్యాప్తు పూర్తిస్థాయిలో ముగిసింది అని సిబిఐ కోర్టుకు చెబితే.. సుప్రీంకోర్టు ఈ కేసును ఒక కొలిక్కి తెచ్చే అవకాశం ఉంది. సిబిఐ దర్యాప్తు పూర్తిగా జరిగిందా? ఇంకేమైనా దర్యాప్తు చేయాల్సి ఉందా? అని అడిగింది కోర్టు. అయితే సునీత మాత్రం జగన్మోహన్ రెడ్డి దంపతులకు ముందుగానే ఎలా తెలిసింది అనేది సందేహం వ్యక్తం చేస్తూ వచ్చారు. అదే కీ పాయింట్ అని చెప్పుకొచ్చారు. వైయస్ వివేకానంద రెడ్డి హత్యకు గురయ్యారని జగన్మోహన్ రెడ్డి దంపతులకు ఎవరు చెప్పారు అన్నది సునీత సందేహం. రాజకీయ కోణంలోనే ఈ హత్య జరిగిందని ఆమె ఆది నుంచి సందేహం వ్యక్తం చేస్తూ వచ్చారు. అయితే సుప్రీంకోర్టు ఆదేశాలతో ట్రైల్ కోర్టుకు సునీత రాగా.. అందరూ కుటుంబ సభ్యులు కావడం వల్లే సమాచారం ఇచ్చి ఉంటారని కోర్టు అభిప్రాయ పడింది. అయితే దీనితో ఏకీభవించలేదు సునీత. అందుకే మరోసారి సుప్రీంకోర్టును ఆశ్రయించారు. ఇప్పుడు సుప్రీంకోర్టు సిబిఐ అభిప్రాయం అడిగింది.అంటే వివేకానంద రెడ్డి హత్య కేసులో కీలక ఘట్టం ఆసన్నం అయిందన్నమాట. ఇప్పుడు సిబిఐ తన మనసులో ఉన్న మాటను కచ్చితంగా చెప్పాల్సిందే. సీరియస్ గా విచారణ చేపట్టామని చెప్పాలి. లేకుంటే కొంతమందిని విచారణ చేయాల్సి ఉందని చెప్పాలి. కానీ ఏదో ఒక విషయం మాత్రం స్పష్టంగా చెప్పాలి. అప్పుడే అత్యున్నత న్యాయస్థానం సంచలన తీర్పు ఇవ్వడానికి అవకాశం ఉంటుంది. ఒకవేళ సిబిఐ మళ్లీ దర్యాప్తును కోరితే మాత్రం అత్యున్నత న్యాయస్థానం సమ్మతించే అవకాశం ఉంది. అయితే ఇప్పుడు సిబిఐ ఏమి చెబుతోంది అనేది హాట్ టాపిక్. ఆ విషయం వచ్చే నెల 5న తేలనుంది.

# వైసీపీకి కొత్త అధ్యక్షుడు... ధర్మాన

గుంటూరు, జనవరి 21, చంద్రబాబు ఆలోచన జగన్ చేస్తున్నారా? పార్టీ అధినేతగా ఉంటూ రాష్ట్ర పగ్గాలు మరొకరికి అప్పగించనున్నారా? అంటే అవుననే సమాధానం వినిపిస్తోంది. 2014 వరకు తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడిగా ఉండేవారు చంద్రబాబు. కానీ తర్వాత జాతీయ అధ్యక్షుడిగా మారి రాష్ట్ర పార్టీ బాధ్యతలను వేరొకరికి అప్పగించారు. ఇప్పుడు జగన్ సైతం వైసీపీ రాష్ట్ర పగ్గాలు సీనియర్ నేతకు అప్పగించాలన్న నిర్ణయానికి వచ్చినట్లు తెలుస్తోంది. మొత్తం జగన్మోహన్ రెడ్డి సోలో అన్నట్టు పరిస్థితి మారింది. ఆపై ఆయన చుట్టూ ఆ నలుగురు చేరారని.. వారి వల్లే పార్టీ ఓడిపోయిందన్న విమర్శ ఉంది. అందుకే ఈసారి రాష్ట్ర పార్టీ అధ్యక్ష బాధ్యతలను సీనియర్ నేతకు అప్పగించేందుకు జగన్మోహన్ రెడ్డి కీలక నిర్ణయానికి వచ్చినట్లు తెలుస్తోంది. తద్వారా పార్టీలో సీనియర్లకు సైతం గౌరవం కల్పించినట్లు అవుతుంది.వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఆవిర్భావం తర్వాత ఆ పార్టీ అధ్యక్షుడిగా జగన్మోహన్ రెడ్డి కొనసాగుతూ వచ్చారు. గౌరవ అధ్యక్షురాలిగా విజయమ్మ ఉండేవారు. కానీ షర్మిల తెలంగాణలో పార్టీ పెట్టడంతో ఆమెకు అండగా నిలిచేందుకు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ గౌరవ అధ్యక్షురాలి పదవి నుంచి తప్పుకున్నారు విజయమ్మ. అప్పటినుంచి పార్టీని అంతా తానై నడిపిస్తున్నారు జగన్మోహన్ రెడ్డి. అయితే గతంలో విజయసాయిరెడ్డి కొద్దిరోజులపాటు జగన్ తర్వాత అన్నట్టు పరిస్థితి ఉండేది. అటు తరువాత సజ్జల రామకృష్ణారెడ్డి పార్టీ బాధ్యతలను చూస్తున్నారు. అయితే జగన్ చుట్టూ ఉన్న వారితో పని జరగదని.. పార్టీ అత్యంత క్లిష్ట పరిస్థితుల్లో ఉన్నందున రాష్ట్ర అధ్యక్ష పదవి అనేది క్రియేట్ చేయాలన్న ఆలోచన వచ్చినట్లు సమాచారం. పార్టీ అధినేతగా జగన్మోహన్ రెడ్డి ఉంటే.. రాష్ట్ర పార్టీ బాధ్యతలను వేరే నేతకు అప్పగిస్తే బాగుంటుందన్న అభిప్రాయం పార్టీ వర్గాల నుంచి వినిపించిందట. అందుకే పార్టీలో ఒక సీనియర్ నేతకు అధ్యక్ష బాధ్యతలు కానీ.. పార్టీ వర్కింగ్ కమిటీ ప్రెసిడెంట్గా కానీ అవకాశం ఇస్తారని తెలుస్తోంది.ఉమ్మడి రాష్ట్రంలోనే సీనియర్ నేతగా ఉన్నారు ధర్మాన ప్రసాదరావు. 1989లో తొలిసారిగా ఆయన పోటీ చేసి గెలిచారు. అసెంబ్లీలో అడుగు పెట్టారు. మంత్రి కూడా అయ్యారు. రాజశేఖర్ రెడ్డి కి అత్యంత ఆప్తుడిగా మెదిలారు. కాంగ్రెస్ ప్రభుత్వంలో పదేళ్లపాటు మంత్రిగా వ్యవహరించారు. వైయస్సార్ కాంగ్రెస్ హయాంలో రెండున్నర ఏళ్ల పాటు మంత్రి అయ్యారు. మంచి వాగ్దాటితోపాటు సబ్జెక్టు ఉన్న నేత. అటువంటి నాయకుడికి వైసిపి రాష్ట్ర అధ్యక్ష పదవి కానీ.. పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ పదవి కానీ ఇస్తే బాగుంటుందన్న అభిప్రాయం వ్యక్తం అవుతుంది. తద్వారా జగన్మోహన్ రెడ్డి చుట్టూ ఉన్న కోటరీ కి చెక్ పడవచ్చు అన్నది ఆలోచన. ఆపై జగన్మోహన్ రెడ్డి సీనియర్లను కలుపుతున్నారని సంకేతాలు పంపించినట్లు అవుతుంది. అందుకే త్వరలో ధర్మాన ప్రసాదరావు కు కీలక పదవి ఖాయమని తెలుస్తోంది.

# వరంగల్ డిప్యూటీ కలెక్టర్ వెంకట్‌రెడ్డి ఇంట్లో ఏసీబీ సోదాలు

వరంగల్ డిప్యూటీ కలెక్టర్ వెంకట్‌రెడ్డి ఇంట్లో ఏసీబీ అధికారులు ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. ఆదాయానికి మించిన ఆస్తుల కేసులో భాగంగా తెలంగాణ వ్యాప్తంగా మొత్తం 10 చోట్ల ఏసీబీ సోదాలు కొనసాగుతున్నాయి. హైదరాబాద్, రంగారెడ్డి, వరంగల్ జిల్లాల్లో ఉన్న ఆయనకు సంబంధించిన ఇళ్లు, కార్యాలయాలు, అనుబంధ ప్రదేశాల్లో ఒకేసారి తనిఖీలు చేపట్టినట్లు సమాచారం.ప్రాథమిక విచారణలో అక్రమంగా వందల కోట్ల రూపాయల ఆస్తులు కూడబెట్టినట్లు ఆరోపణలు ఉన్నాయి. నగదు, కీలక పత్రాలు, స్థిరాస్తుల వివరాలపై అధికారులు సవివరంగా పరిశీలిస్తున్నారు. సోదాలు పూర్తయ్యాక పూర్తి వివరాలను ఏసీబీ వెల్లడించే అవకాశం ఉంది.

# ప్రైవేటు బస్సులు ఢీ.. 26 మందికి గాయాలు



రాజమండ్రి రాజమహేంద్రవరం దివాన్చెరువు వద్ద మంగళవారం అర్ధరాత్రి రోడ్డు ప్రమాదం జరిగింది. విహారయాత్ర ముగించుకుని వస్తున్న నల్గొండ జిల్లా గుండ్లపల్లి మోడల్ స్కూల్ విద్యార్థుల బస్సులు ఒకదానినొకటి ఢీకొన్నాయి. రోడ్డుపై గేదె అడ్డు రావడంతో ముందు వెళ్తున్న బస్సు అకస్మాత్తుగా బ్రేక్ వేయగా, వెనుక ఉన్న మూడు బస్సులు ఢీకొన్నాయి. ఈ దుర్ఘటనలో 26 మంది విద్యార్థులకు గాయాలయ్యాయి. క్షతగాత్రులను వెంటనే ప్రభుత్వాసుపత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు

# సొంత ఆయిల్ ఉత్పత్తిపై భారత్ దృష్టి

న్యూఢిల్లీ, జనవరి 21, (న్యూస్ పల్స్) భారత్ ప్రపంచంలో చమురు వినియోగ దేశాల్లో రెండోస్థానంలో ఉంది. మొదటిస్థానంలో చైనా ఉంది. భారత్ 90 శాతం చమురును విదేశాల నుంచి దిగుమతి చేసుకుంటోంది. మూడేళ్లుగా జరుగుతున్న ఉక్రెయిన్?రష్యా యుద్ధంతో అమెరికా, యూరోపియన్ యూనియన్ దేశాలు రష్యా ఆయిల్ దిగుమతులు నిలిపివేశాయి. ఈ నేపథ్యంలో మిత్రదేశమైన రష్యాకు భారత్ అండగా నిలిచింది. మరోవైపు రష్య కూడా బహిరంగ మార్కెట్ కన్నా తక్కువ ధరకు ఇంధనం సరఫరా చేస్తోంది. అయితే దీనిని అమెరికా జీర్ణించుకోవడం లేదు. ఈ కరణంగానే అమెరికా అధినేత డొనాల్డ్ ట్రంప్ భారత్‌పై 25 శాతం అదనపు సుంకాలు విధించారు. ఇంకా విధిస్తామని బెదిరిస్తున్నాడు. మరోవైపు వెనుజువెలా ఆక్రమణ నేపథ్యంలో రష్యాలోని షెల్ ఆయిల్‌ను భారత్‌కు సరఫరా చేయాలని ప్లాన్ వేస్తున్నాడు. ఈ క్రమంలో భారత్ వైవిధ్యమైన మార్గాలు అన్వేషిస్తోంది. ఇంధన భద్రతను బలోపేతం చేస్తోంది. తాజాగా యూఏఈ అధ్యక్షుడు మొహమ్మద్ బిన్ జాయెద్ పర్యటన సందర్భంగా మోదీతో కీలక చర్చలు జరిపారువెనెజువెలాలోని 'సాన్ క్రిస్టోబల్' ప్రాజెక్టుల్లో ఓఎన్జీసీకి పెద్ద వాటాలు ఉన్నాయి. 600 మిలియన్ డాలర్ల లాభాలు చమురు రూపంలో అందుతాయి. కానీ అక్కడి ముదురో ప్రభుత్వం కూలిపోవడంతో ఇప్పుడు సరఫరా ప్రశ్నార్థకంగా మారింది. మరోవైపు గయానాలో 11 బిలియన్ బ్యారెళ్ల నిల్వల్లో ఓఎన్జీసీ, రిలయన్స్ 2026 వేలంలో పాల్గొని ఉత్పత్తి హక్కులు సాధించబోతున్నాయిరష్యాలో ఓఎన్జీసీకి సాఖాలిన్?1లో 20%, వాంకోర్ క్షేత్రంలో 26% వాటాలు. 2009లో టామ్స్క్ ప్రాంతంలో ఇంపీరియల్ ఎనర్జీని పూర్తిగా స్వాధీనం చేసుకుంది. ఈ ప్రాజెక్టులు భారత ఇంధన అవసరాలకు స్థిరమైన మద్దతు.అబుదాబిలో బీపీసీఎల్, ఐవోసీ కలిసి ఃఉర్జా భారత్' సంస్థ ఆన్‌షోర్ బ్లాక్?1లో చమురు కనుగొన్నాయి. తాజాగా ఎక్స్ఎన్?76 (షిలైఫ్) బావిలో తేలిక ముడి చమురు, ఎక్స్ఎన్?79 (హబ్షాన్)లో కొత్త నిక్షేపాలు లభించాయి. 6,162 చ.కి.మీ. విస్తీర్ణంలో 100% హక్కులతో పూర్తి ఉత్పత్తి అనుమతి. 2019 నుంచి సాగుతున్న అన్వేషణ దశ ముగిసి, భారీ పెట్టుబడులతో తవ్వకాలు మొదలయ్యాయి. యూఏఈ ఇంధన ఉత్పత్తిలో కూడా ఇప్పుడు భారత్‌కు అతిపెద్ద భాగస్వామిగా మారింది.సౌదీ సరఫరాలు, రష్యా?వెనెజువెలా?గయానా ప్రాజెక్టులు, అబుదాబి ఉత్పత్తి ? ఇవి భారతాన్ని దిగుమత ఆధారాల నుంచి స్వావలంబన వైపు నడిపిస్తున్నాయి. అమెరికా ఒత్తిడికి భారత్ స్వయం సమృద్ధి మార్గం ఎంపిక చేసుకుంది.

# పోలీసుల అదుపులో ఆదివతి

తిరువనంతపురం, జనవరి 21, అబద్ధం ఊరు మొత్తం తిరిగేలోపు నిజం గడప దాటుతుంది అంటారు. కానీ, అబద్ధాల వల్ల చాలామంది జీవితాలు ప్రభావితం అవుతుంటాయి. ఊహించని విధంగా మారిపోతుంటాయి.. కొన్ని సందర్భాలలో జరగకూడని దారుణాలు చోటు చేసుకుంటాయి. అటువంటిదే ఈ సంఘటన కూడా.ఆ వ్యక్తి పేరు దీపక్. కేరళ రాష్ట్రంలో ఓ వస్త్ర పరిశ్రమలో పనిచేస్తున్నాడు. ఇటీవల అతడు కేరళ రాష్ట్రంలోని ప్రభుత్వం నడిపే బస్సులో ప్రయాణించాడు.

ఆ సమయంలో బస్సులో సీట్ లేకపోవడంతో నిలబడి ప్రయాణించాడు. అతని ముందు ఒక యువతి ఉంది. ఆ యువతికి, అతనికి చాలా దూరమే ఉంది. అయినప్పటికీ ఆమె సెల్ఫీ వీడియో తీసుకొని.. తనను అతడు అసభ్యంగా తాకాడు అంటూ సోషల్ మీడియాలో పోస్ట్ చేసింది. వాస్తవానికి ఆ వీడియోలో అతడు ఆమెను తాకుతున్నట్టుగాని.. ఇబ్బంది పెడుతున్నట్టు గాని కనిపించలేదు.సోషల్ మీడియాలో ఆ వీడియో విస్తృతంగా కనిపించడంతో దీపక్ అవమానానికి గురయ్యాడు. అసలే సున్నిత మనస్కుడైన దీపక్ తన గదిలో బలవన్మరణానికి పాల్పడ్డాడు. దీంతో అతడు నివసించే గోవిందాపురం గ్రామంలో విషాదఛాయలు అలముకున్నాయి. దీపక్ వ్యవహారం కేరళ రాష్ట్రంలో సంచలనం సృష్టించింది. ఎవరితోనూ గొడవలు పెట్టుకోకుండా.. మర్యాదపూర్వకంగా వ్యవహరించే దీపక్ మీద ఆ యువతి ఆ స్థాయిలో ఆరోపణలు చేయడం కలకలం సృష్టించింది. దీంతో స్థానికులు ఈ విషయాన్ని మీడియా ద్వారా బయటపెట్టారు. అది కాస్త సోషల్ మీడియా లోకి ఎక్కింది.

ద్వారా దీపక్ కు దేశ వ్యాప్తంగా సానుభూతి పెరిగింది.ఈ వ్యవహారం కేరళ రాష్ట్ర ప్రభుత్వ పెద్దల వరకు వెళ్లడంతో.. విచారణకు ఆదేశించారు. దీంతో పోలీసులు రంగంలోకి దిగి వాస్తవాలను బయటపెట్టే ప్రయత్నం చేశారు. వాస్తవానికి ఈ వ్యవహారంలో దీపక్ ప్రమేయం లేదని.. అతడు ఎటువంటి అసభ్యకరమైన ప్రవర్తనకు పాల్పడలేదని తేలింది. దీంతో కేరళ రాష్ట్రంలోని కోజికోడ్ ప్రాంత పోలీసులు ఆ యువతిపై కేసు నమోదు చేశారు..

ప్రస్తుతం ఆదివతి పోలీసుల అదుపులో ఉంది.

దీపక్ మీద ఆమె ఆరోపణ చేయడం వెనక బలమైన కారణం ఉందని తెలుస్తోంది. సోషల్ మీడియాలో ఫేమస్ కావడానికి ఆమె ఈ ప్రయత్నం చేసిందని.. కానీ ఆమె చేసిన ఈ పని వల్ల ఒక వ్యక్తి నిండు జీవితం బలైపోయిందని నెటిజన్లు వాపోతున్నారు.

## హామీల అమలుపై వైకాపా నిరసన

విశాఖపట్నం కూటమి ప్రభుత్వం ఎన్నికల ముందు ఇచ్చిన హామీల ను అమలు చేయడంలో విఫలమైం దని విశాఖ గురుద్వారా జంక్షన్ వద్ద వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ఆధ్వ ర్యంలో నేతలు నిరసన తెలిపారు. నగర మహిళా విభాగం అధ్యక్షురా లు పేడాడ రమణికుమారి, రాష్ట్ర విద్యార్థి విభాగం కార్యనిర్వహణ అధ్యక్షులు ద్రోణంరాజు శ్రీవత్సవ నేతృత్వంలో జరిగిన ఈ ఆందోళ నలో కూటమి ప్రభుత్వ తీరు పై ఆందోళన వ్యక్తం చేశారు.గత ప్రభుత్వ అభివృద్ధి, సంక్షేమాన్ని కొనసాగించకపోగా, చంద్రబాబు నాయుడు హామీ ఇచ్చిన సూపర్ సిక్స్', 'సూపర్ సెవెన్' పథకాలను విస్మరించారని విమర్శించారు. ఆడబిడ్డ నిధి, నిరుద్యోగ భృతి, మహిళలకు పెన్షన్ వంటి పథకాలపై ప్రశ్నిస్తే ప్రభుత్వం ఎదురుదాడులకు దిగుతోందని ఆరోపించారు.

## హోంగార్డ్ పై రాళ్లతో యువకుల దాడి

హైదరాబాద్ హైదరాబాద్ లంగర్ హౌస్ పరిధిలోని బాగ్దాద్ కాలనీలో హోంగార్డ్ ఆలీంపై ఇద్దరు యువకులు దాడికి పాల్పడ్డ విషయం తెలిసిందే. గొడవ పడుతున్న యువకులను విడిపించేందుకు హోంగార్డ్ ఆలీం వెళ్లారు. ఈ క్రమంలో ఆ యువకులు అతనిపై రాళ్లతో దాడి చేశారు. దీంతో రాయి తగాలడంతో హోంగార్డ్ ఆలీం కుప్పకూలిపోయాడు. తాజాగా ఈ ఘటనకు సంబంధించిన సీసీఫుటేజ్ వెలుగులోకి రావడంతో వైరల్ అవుతోంది.

# 5 వేల కోట్ల కోసం 42 ఎకరాల భూమి అమ్మకం

హైదరాబాద్, జనవరి 21, హైదరాబాద్‌లో మరోసారి భూములు వేలం వేయడానికి తెలంగాణ ప్రభుత్వం పచ్చజెండా ఊపింది. మూసాపేట, బంజారాహిల్స్, కొండాపూర్‌లో మొత్తం 42 ఎకరాలను వేలం వేయాలని ప్రభుత్వం యోచిస్తోంది. దీని ద్వారా సుమారు రూ. 5 వేల కోట్లు సేకరించాలని టార్గెట్‌గా పెట్టుకుంది. దీనికి సంబంధించి హెచ్‌ఎండీఏ ఇప్పటికే కసరత్తు ప్రారంభించింది. అయితే గతంలో హైదరాబాద్‌లో జరిగిన భూముల వేలాల్లో రికార్డు ధరలు పలికాయి. దీంతో ఈసారి కూడా భారీ స్పందన వస్తుందని ప్రభుత్వం భావిస్తోంది.తెలంగాణ ప్రభుత్వం హైదరాబాద్‌లో మరోసారి భూములు వేలం వేయడానికి సిద్ధమవుతోంది. మొత్తం 42 ఎకరాల భూమి వేలం వేయాలని నిర్ణయించింది. దీని ద్వారా దాదాపు రూ. 5 వేల కోట్లు సేకరించాలని టార్గెట్‌గా పెట్టుకుంది. కాగా, భాగ్యనగరంలో భూములు వేలం వేసిన ప్రతిసారి రికార్డు ధరలు పలుకుతున్నాయి. ఇటీవల కోకాపేటలో ఎకరం రూ. 151 కోట్లు పలికింది. అంతకుముందు రాయదుర్గంలో జరిగిన వేలంలో ఎకరం ఏకంగా రూ. 177 కోట్లు పలికి రికార్డు సృష్టించింది. ఈ తరుణంలో త్వరలో జరగబోయే వేలంలో ఎకరం ఎంత పలుకుతుంది అనేది ఆసక్తిగా మారింది.మూసాపేటలో 14 ఎకరాలు, బంజారాహిల్స్‌లో 8.37 ఎకరాలు, కొండాపూర్‌లో 20 ఎకరాల వేలం వేయడానికి హైదరాబాద్ మెట్రోపాలిటన్ డెవలప్‌మెంట్ అథారిటీ (హెచ్‌ఎండీఏ) కసరత్తు చేస్తోంది. దాదాపు రెండు నెలల క్రితం కోకాపేటలో భూములు వేలం వేసినప్పుడే.. మూసాపేటలో భూములను కూడా విక్రయించాలనిలని ప్రభుత్వం భావించింది. అయితే భూములు వేలం వేయొద్దంటూ స్థానికులు, ప్రజాప్రతినిధుల నుంచి వ్యతిరేకత రావడం వల్ల.. ప్రభుత్వం వెనక్కి తగ్గింది. కాగా, ఆ భూములు అన్యాక్రాంతం అవుతున్నాయని, రాత్రికి రాత్రే నిర్మాణాలు చేపడుతున్నారని అధికారులు ప్రభుత్వానికి నివేదిక ఇవ్వడంతో మరోసారి ఈ భూముల వేలం మరోసారి తెరపైకి వచ్చింది. ఆ నివేదికను పరిశీలించిన ప్రభుత్వం.. స్థానిక ప్రజాప్రతినిధులతో చర్చలు జరిపి భూములను వేలం వేసేందుకు ఆమోదం తెలిపింది.బంజారా హిల్స్‌లోనూ ఇదే పరిస్థితి నెలకొంది. సుమారు 15 ఎకరాల వరకు ఉన్న భూమి.. చాలా వరకు కబ్జాకు గురైంది. ప్రభుత్వ స్థలంలోకి నిర్మాణాలు చొచ్చుకొచ్చాయి. దీంతో కొండ ప్రాంతాన్ని పక్కకు పెట్టి.. 8.37 ఎకరాలను విక్రయించాలని ప్రభుత్వం భావించింది. కొండాపూర్‌లో 20 ఎకరాలు, మూసాపేటలోని 14 ఎకరాలు కలిపి మొత్తం 42 ఎకరాలను ఆన్‌లైన్‌లో వేలం వేసేందుకు హెచ్‌ఎండీఏ కసరత్తు చేస్తోంది.మరోవైపు, హైదరాబాద్ ప్రపంచస్థాయి నగరంగా అభివృద్ధి చెందుతోంది. భారత్‌లోని టాప్ నగరాలతో పోటీ పడుతూ అత్యంత నివాసయోగ్యమైన ప్రాంతంగా గుర్తింపు పొందుతోంది. మౌలిక సదుపాయాలు, మానవవనరులు పుష్కలంగా ఉండటంతో.. ప్రపంచ ప్రసిద్ధి గాంచిన సంస్థలు హైదరాబాద్‌లో తమ కార్యాలయాలను ప్రారంభించడానికి ఆసక్తి చూపిస్తున్నాయి. ఈ నేపథ్యంలో భారీ నిర్మాణ ప్రాజెక్టులు చేపట్టాలనుకునే సంస్థలకు భూములు దొరకడం కష్టంగా మారింది. ప్రైవేటు స్థలాలు వివిధ ప్రాంతాల్లో ఉన్నా.. విక్రయించడానికి యజమానులు ముందుకు రావడం లేదు. ఈ నేపథ్యంలో గతంలో టీజీఐఐసీ, హెచ్‌ఎండీఏలు వేలం వేసిన భూములకు మంచి రెస్పాన్స్ వచ్చింది. మూసాపేట, బంజారాహిల్స్, కొండాపూర్‌లో కూడా అలాంటి రెస్పాన్స్ వచ్చి.. రూ. 5 వేల కోట్ల టార్గెట్ చేరుకుంటామని ప్రభుత్వం భావిస్తోంది.

# మున్సిపల్ ఎన్నికల బరిలో కవిత



హైదరాబాద్, జనవరి 21, బీఆర్ఎస్ నుంచి బయటకు వచ్చిన కల్వకుంట్ల కవిత.. కొత్త పార్టీ ఏర్పాటు దిశగా కసరత్తు ముమ్మరం చేస్తున్నారని వార్తలు వస్తున్నాయి. ఈ నేపథ్యంలో రాజకీయ వ్యూహకర్త ప్రశాంత్ కిశోర్‌తో వరుస సమావేశాలు నిర్వహిస్తున్నారని ప్రచారం జరిగింది. త్వరలోనే కొత్త రాజకీయ పార్టీ ప్రకటించే అవకాశం ఉందని రాజకీయ విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు. ఈ క్రమంలో త్వరలో జరగబోయే మున్సిపల్ ఎన్నికల్లో.. తెలంగాణ జాగృతి నేతలు బరిలోకి దిగే అవకాశం ఉందని.. ఈ మేరకు కవిత కసరత్తు చేస్తున్నారని వార్తలు వస్తున్నాయి.బీఆర్ఎస్ నుంచి బయటకు వచ్చిన కల్వకుంట్ల కవిత.. కొత్త పార్టీ ఏర్పాటు దిశగా కసరత్తు ముమ్మరం చేస్తున్నారని వార్తలు వస్తున్నాయి. అందులో భాగంగా రాజకీయ వ్యూహకర్త ప్రశాంత్ కిశోర్‌తో వరుస సమావేశాలు నిర్వహిస్తున్నట్లు ప్రచారం జరిగింది. త్వరలోనే కొత్త రాజకీయ పార్టీ ప్రకటించే అవకాశం ఉందని రాజకీయ విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు. ఈ నేపథ్యంలో మరో వార్త రాజకీయ వర్గాల్లో చర్చనీయాంశమైంది. త్వరలో జరగబోయే మున్సిపల్ ఎన్నికల్లో కూడా.. కవిత నేతృత్వంలోని తెలంగాణ జాగృతి బరిలోకి దిగుతున్నట్లు ప్రచారం జరుగుతోంది.తెలంగాణలో త్వరలో మున్సిపల్ ఎన్నికలు నిర్వహించాలని ప్రభుత్వం కసరత్తు చేస్తోంది. ఇప్పటికే మేయర్లు, చైర్‌పర్సన్ల రిజర్వేషన్లు ఖరారయ్యాయి. మొత్తం పదవుల్లో 50 శాతాన్ని మహిళలకు కేటాయించినట్లు అధికారులు తెలిపారు. ఈ నేపథ్యంలో మున్సిపల్ ఎన్నికల్లో జాగృతి నేతలు బరిలో దిగుతారని వార్తలు వస్తున్నాయి. ఆశావహులతో హైదరాబాద్‌లోని తన నివాసంలో కవిత భేటీ అయినట్లు సమాచారం. ఎన్నికల్లో అనుసరించాల్సిన వ్యూహాలు.. ఇతర అంశాలపై కవిత చర్చించినట్లు తెలుస్తోంది. అంతేకాకుండా ఈ మున్సిపల్ ఎన్నికల్లో నిజామాబాద్‌లో 20- 30 స్థానాల్లో జాగృతి అభ్యర్థులు బరిలోకి దిగే అవకాశాలు ఉన్నట్లు రాజకీయ వర్గాల్లో చర్చ జరుగుతోంది.కాగా, తెలంగాణ జగృతి అభ్యర్థులు సింహం గుర్తుపై బరిలోకి దిగే అవకాశాలు ఉన్నట్లు తెలుస్తోంది. మున్సిపల్ ఎన్నికల్లో పోటీపై కవిత గానీ, తెలంగాణ జాగృతి ప్రతినిధులు గానీ అధికారికంగా ప్రకటించలేదు. వారు అధికారికంగా వెల్లడిస్తేనే ఈ వార్తలపై ఒక క్లారిటీ వస్తుంది. అయితే ఎన్నికలకు ముందే ప్రజల్లో గుర్తింపు పొందాలన్న వ్యూహంతోనే కవిత ఇలాంటి నిర్ణయం తీసుకునే అవకాశం ఉందని రాజకీయ విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు.తెలంగాణ మున్సిపల్ ఎన్నికల్లో తాము పోటీ చేస్తామని జనసేన పార్టీ ప్రకటించింది. ఇప్పటికే కార్యాచరణ ప్రారంభించామని తెలిపింది. సాధ్యమైనన్ని స్థానాల్లో పోటీ చేస్తామని తెలిపింది. ఇప్పుడు జాగృతి కూడా ఇదే విధంగా అడుగులు వేస్తున్నట్లు వార్తలు వస్తున్నాయి. దీంతో ఈసారి జరగనున్న తెలంగాణ మున్సిపల్ ఎన్నికలపై ఆసక్తి నెలకొంది. అయితే జనసేన, జాగృతి వల్ల ఎవరి ఓటు బ్యాంకుకు గండిపడుతుంది.. ఏ పార్టీపై ప్రభావం చూపిస్తుందని ప్రజల్లో చర్చ మొదలైంది.కాగా, తెలంగాణ మున్సిపల్ ఎన్నికలకు రాష్ట్ర ఎన్నికల సంఘం ఇటీవల మార్గదర్శకాలు విడుదల చేసింది. అభ్యర్థుల అర్హతలు, నామినేషన్ పత్రాలు, డిపాజిట్ వివరాలు, వ్యయ పరిమితులపై క్లారిటీ ఇచ్చింది. కార్పొరేషన్‌లలో పోటీ చేసే అభ్యర్థులకు రూ. 10 లక్షలు, మున్సిపాలిటీలకు రూ. 5 లక్షల వ్యయ పరిమితి విధించింది. అంతేకాకుండా ప్రత్యేక బ్యాంకు ఖాతా తప్పనిసరి చేసింది.

# బొంద రాజకీయాలు

హైదరాబాద్, జనవరి 21, తెలంగాణ రాజకీయాల్లో ప్రస్తుతం “బొంద పెట్టాలి” అనే పదం చుట్టూ పెద్ద దుమారమే రేగుతోంది. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేసిన వ్యాఖ్యలు, దానికి బీఆర్ఎస్ ఇస్తున్న కౌంటర్లు ఇప్పుడు రాష్ట్రంలో హాట్ టాపిక్ అయ్యాయి. ఖమ్మం వేదికగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేసిన వ్యాఖ్యలు తెలంగాణ రాజకీయాల్లో కొత్త సమీకరణాలకు తెరలేపాయి. ఒకప్పుడు తాను పెరిగిన తెలుగుదేశం పార్టీని తెలంగాణలో నామరూపాలు లేకుండా చేసిన కేసీఆర్‌పై రేవంత్ తన కసిని వెళ్లగక్కారు. అయితే, దీనికి బీఆర్ఎస్ ఇస్తున్న రిటార్ట్ రాజకీయ వర్గాల్లో ఆసక్తికర చర్చకు దారితీసింది.రేవంత్ రెడ్డి కాంగ్రెస్ ముఖ్యమంత్రి అయినప్పటికీ, ఆయన రాజకీయ ప్రస్థానం టీడీపీ నుంచే మొదలైంది. తెలంగాణలో నేడు టీడీపీకి బలమైన నాయకత్వం లేకపోయినా, క్షేత్రస్థాయిలో ఆ పార్టీ సానుభూతిపరులు, కేడర్ ఇంకా ఉన్నారు. గత ఎన్నికల్లో టీడీపీ పోటీకి దూరంగా ఉండటంతో, ఆ ఓటు బ్యాంకులో మెజారిటీ కాంగ్రెస్‌కు మళ్లినట్లు విశ్లేషణలు ఉన్నాయి. ఏపీలో చంద్రబాబుకు వ్యతిరేకంగా కేసీఆర్, జగన్ చేతులు కలిపారనే భావన టీడీపీ అభిమానుల్లో బలంగా ఉంది. దీనిని క్యాష్ చేసుకునేందుకే రేవంత్ రెడ్డి “టీడీపీని దెబ్బతీసిన కేసీఆర్‌ను, ఆయన బీఆర్ఎస్ పార్టీని బొంద పెట్టాలి” అంటూ సెంటిమెంట్ అస్త్రాన్ని ప్రయోగించారు.రేవంత్ వ్యాఖ్యలపై బీఆర్ఎస్ అగ్రనేతలు తీవ్రంగా స్పందిస్తూ ఒక చారిత్రక కోణాన్ని ముందుకు తెచ్చారు. తెలుగుదేశం పార్టీ పుట్టిందే కాంగ్రెస్ వ్యతిరేక భావజాలంపైన..! ఎన్టీఆర్ తన జీవితాంతం కాంగ్రెస్ అరాచక పాలనపైనే పోరాడారు. “ఎన్టీఆర్ ఆత్మ శాంతించాలంటే ఆయన బద్ధశత్రువైన కాంగ్రెస్‌నే బొంద పెట్టాలి కానీ, ఆయన శిష్యుడైన కేసీఆర్‌ను కాదు” అనేది బీఆర్ఎస్ వాదన. రేవంత్ రెడ్డి ఇప్పటికీ టీడీపీ ఏజెంట్‌గా కాంగ్రెస్‌లో పనిచేస్తున్నారని వారు ఆరోపిస్తున్నారు.ప్రస్తుతం సోషల్ మీడియాలో నెటిజన్లు ఈ వ్యవహారంపై సెటైర్ల వర్షం కురిపిస్తున్నారు. ఒకవైపు రేవంత్ ఏమో బీఆర్ఎస్ ను బొంద పెట్టాలంటున్నారు. మరోవైపు బీఆర్ఎస్ ఏమో కాంగ్రెస్ ను బొంద పెట్టాలంటోంది. మరికొందరు నెటిజన్లు “అసలు ఒకప్పుడు టీడీపీలో కలిసి పనిచేసిన రేవంత్, కేసీఆర్.. ఇప్పుడు ఒకరినొకరు బొంద పెట్టుకుంటామనడం విడ్డూరంగా ఉంది” అని కామెంట్ చేస్తున్నారు.తెలంగాణలో టీడీపీ ఉనికి కోల్పోవడానికి కేసీఆర్ ఆపరేషన్ ఆకర్ష్ ప్రధాన కారణం అనడంలో సందేహం లేదు. ఓటుకు నోటు కేసు తర్వాత చంద్రబాబు ఏపీకి పరిమితం కావడం, ఇక్కడి నేతలంతా బీఆర్ఎస్ లో చేరిపోవడం చకచకా జరిగిపోయాయి. ఇప్పుడు రేవంత్ రెడ్డి పిలుపుతో పాత టీడీపీ శ్రేణులు ఆలోచనలో పడ్డాయి. అయితే, రేవంత్ కాంగ్రెస్ లో ఉండి టీడీపీ గురించి మాట్లాడటాన్ని కొంతమంది కాంగ్రెస్ విధేయులు కూడా జీర్ణించుకోలేకపోతున్నారు.తెలంగాణలో ఇప్పుడు పాత కక్షలు, పార్టీల మనుగడ చుట్టూ తిరుగుతోంది. రేవంత్ రెడ్డి తన ‘టీడీపీ మూలాలను’ వాడుకొని బీఆర్ఎస్ ను దెబ్బతీయాలని చూస్తుంటే, బీఆర్ఎస్ అదే ‘ఎన్టీఆర్ సెంటిమెంట్’తో రేవంత్ ను ఇరకాటంలో పెట్టాలని చూస్తోంది. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో ఈ ‘బొంద’ రాజకీయం ఎవరికి లాభిస్తుందో చూడాలి.

# 3 జిల్లాలో 6 అర్బన్ ఫారెస్టులు

హైదరాబాద్, జనవరి 21, తెలంగాణకు కేంద్ర ప్రభుత్వం శుభవార్త చెప్పింది. ‘నగర్ వన్ యోజన’ కింద రాష్ట్రంలోని మూడు జిల్లాల్లో 6 అర్బన్ ఫారెస్టుల ఏర్పాటుకు ఆమోదం తెలిపింది. వీటి అభివృద్ధికి రూ. 8.26 కోట్లు మంజూరు చేసింది. పట్టణాల్లో పచ్చదనం పెంచే లక్ష్యంతో కేంద్ర ప్రభుత్వం ఈ పథకానికి శ్రీకారం చుట్టింది. కాగా, పట్టణాల్లో ఏర్పాటు చేయబోయే ఈ వనాలల్లో స్థానిక వృక్ష జాతులకు ప్రాధాన్యం ఇవ్వనున్నట్లు తెలంగాణ అటవీ శాఖ అధికారులు తెలిపారు.తెలంగాణకు కేంద్ర ప్రభుత్వం శుభవార్త అందించింది. తెలంగాణలోని మూడు జిల్లాల్లో 6 అర్బన్ ఫారెస్ట్‌లు అభివృద్ధి చేయడానికి ఆమోదం తెలిపింది. ఈ మేరకు ‘నగర్ వన్ యోజన’ కింద రాష్ట్రానికి రూ. 8.26 కోట్లు మంజూరు చేసింది. అర్బన్ ఫారెస్టుల ఏర్పాటుకు సంబంధించి విడతల వారీగా నిధులు విడుదల చేయనున్నట్లు వెల్లడించింది. అందులో భాగంగా తొలివిడతలో 70 శాతం నిధులు విడుదల చేసింది. ఈ మేరకు తెలంగాణ అటవీ శాఖ అధికారులు వివరాలు వెల్లడించారు.పట్టణ ప్రాంతాల్లో పచ్చదనాన్ని పెంచడానికి కేంద్ర ప్రభుత్వం.. నగర్ వన్ యోజన పథకాన్ని 2020 జూన్ 5న ప్రతిష్టాత్మకంగా ప్రారంభించింది. పట్టణాల పరిధిలో అర్బన్ ఫారెస్ట్‌ల ఏర్పాటు ద్వారా.. పర్యావరణ సమతుల్యత కాపాడడం, కాలుష్యాన్ని తగ్గించడం ప్రజలకు ఆరోగ్యకరమైన జీవన వాతావరణాన్ని అందించాలని లక్ష్యంగా పెట్టుకుంది. కాగా, మొదటి ఐదేళ్లలో 200 పట్టణాల్లో అర్బన్ ఫారెస్టులను అభివృద్ధి చేయాలని టార్గెట్ పెట్టుకుంది. ఇప్పుడు 1000 నగరాల్లో వీటిని అభివృద్ధి చేయాలని కేంద్రం భావిస్తోంది. అందులో భాగంగా తాజాగా తెలంగాణలో 6 అర్బన్ ఫారెస్టులకు ఆమోదం తెలిపింది.మరోవైపు, పట్టణాల్లో నగర్ వన్ యోజన కింద ఏర్పాటయ్యే అర్బన్ ఫారెస్ట్‌లల్లో.. స్థానిక వృక్ష జాతికి చెందిన మొక్కలకు ప్రాధాన్యం ఇస్తున్నారని అటవీ శాఖ అధికారులు తెలిపారు. ఇవి అర్బన్ ప్రజలకు ప్రకృతిలో గడిపిన అనుభూతిని అందిస్తాయని చెప్పారు. ఈ పట్టణ వనాల్లో వాకింగ్ ట్రాక్‌లు, విశ్రాంతి కేంద్రాలు, పచ్చని మైదానాలు ఏర్పాటు చేయనున్నారు.ఆదిలాబాద్, మంచిర్యాల, మేడ్చల్- మల్కాజ్‌గిర్ జిల్లాలో ఈ 6 అర్బన్ ఫారెస్టులను అభివృద్ధి చేయనున్నారు. ఆదిలాబాద్ జిల్లాలో మావళా, యాపల్‌గూడ?ఎఎ పట్టణాల్లో అర్బన్ ఫారెస్టులు ఏర్పాటు కానున్నాయి. ఇక మంచిర్యాల జిల్లాలో ఇందారం (క్యాతనపల్లి మండలం), చెన్నూర్‌లలో ఏర్పాటు చేస్తారు. మేడ్చల్ ?మల్కాజ్‌గిరి జిల్లాలో యెల్లంపేట, చెంగిచెర్లలో పట్టణ వనాలు అభివృద్ధి చేయనున్నారు.మరోవైపు, తెలంగాణలో 9 జిల్లాల్లోని మున్సిపాలిటీల పరిధిలో.. 14 అర్బన్ ఫారెస్టులను ఏర్పాటు చేయనున్నట్లు 2025 డిసెంబర్‌లో కేంద్ర ప్రభుత్వం ప్రకటించింది. ఒక్కో పార్కుకు రూ. 2 కోట్ల చొప్పున.. రూ. 28 కోట్లను కేటాయించింది. తాజాగా మూడు జిల్లాలో ఆరు పట్టణ వనాలకు నిధులు విడుదల చేసింది. మిగతా వికారాబాద్ (4), భూపాలపల్లి (1), కొత్తగూడెం (1), జగిత్యాల (1), పెద్దపల్లి (1) జిల్లాలోని పట్టణ వనాలకు నిధులు మంజూరు చేయాల్సి ఉంది.

# అమ్రాబాద్‌లో కొత్త అడ్వెంచర్

మహబూబ్ నగర్, జనవరి 21, వన్యప్రాణి, ప్రకృతి ప్రేమికులకు తెలంగాణ అటవీ శాఖ తీపి కబురు అందించింది. అమ్రాబాద్ టైగర్ రిజర్వ్‌లో త్వరలోనే 20 కిలోమీటర్ల సరికొత్త ‘కొల్లాం’ సఫారీ మార్గాన్ని ప్రారంభించనున్నట్లు అటవీ అధికారులు వెల్లడించారు. ఇందుకోసం రహదారి పనులను ఇప్పటికే పూర్తి చేశారు. ప్రస్తుతం అమ్రాబాద్‌లో మూడు రకాల సఫారీలు అందుబాటులో ఉన్నాయి. ఫరాహాబాద్ సఫారీ మె?త్తం 16 కి.మీ. ప్రయాణం కాగా... 7 సీట్ల వాహనానికి రూ. 3 వేలు ఛార్జ్ చేస్తున్నారు. గుండం సఫారీ దట్టమైన అడవిలో 35 కి.మీ. ప్రయాణం కాగా..వాహనానికి రూ. 5 వేలు, అక్కమహాదేవి గుహల సఫారీ 14 కి.మీ ప్రకృతి అందాల మధ్య ప్రయాణానికి.. 5 సీట్ల వాహనానికి రూ. 3 వేలు వసూలు చేస్తున్నారు.ఈ సఫారీ కార్యకలాపాలన్నీ కూడా స్థానిక చెంచు గిరిజనులే నిర్వహిస్తున్నారు. మొత్తం 18 సఫారీ వాహనాలకు వారే డ్రైవర్లుగా, నేచర్ గైడ్‌లుగా వ్యవహరిస్తూ పర్యాటకులకు అడవి గురించి వివరిస్తారు. దీని ద్వారా వచ్చే ఆదాయాన్ని నేరుగా ‘టైగర్ కన్జర్వేషన్ ఫౌండేషన్’కు, గిరిజనుల జీవనోపాధికి మళ్లిస్తున్నారు. పర్యావరణానికి హాని కలగకుండా టైగర్ రిజర్వ్‌లో పలు అభివృద్ధి పనులు చేపట్టారు. ఫరాహాబాద్ వ్యూ పాయింట్, గుండం, దోమలపెంట వంటి ప్రాంతాల్లో బయో-టాయిలెట్లు ఏర్పాటు చేస్తున్నారు. ప్లాస్టిక్ వాడకాన్ని తగ్గించేందుకు పర్యాటకులు రాకపోకలు సాగించే చోట స్వచ్ఛమైన తాగునీటి సౌకర్యం కల్పించారు. వన్యప్రాణుల కోసం అడవి లోపల సోలార్ బోర్ వెల్స్, నీటి కుంటలను నిర్వహిస్తున్నారు. 2025 అక్టోబర్ నుంచి ఇప్పటివరకు దాదాపు 50 సార్లు పులులు పర్యాటకులకు కనిపించడం ఇక్కడి అడవి ఆరోగ్యాన్ని సూచిస్తోంది.దేశ వ్యాప్తంగా జరుగుతున్న ‘ఆల్ ఇండియా టైగర్ ఎస్టిమేషన్ 2026’ (పులుల గణన) కారణంగా జనవరి 20 నుంచి 25 వరకు అమ్రాబాద్‌లో సఫారీ కార్యకలాపాలను నిలిపివేశారు. ఈ పులుల గణన కార్యక్రమంలో మె?త్తం 139 మంది అటవీ సిబ్బందితో పాటు 170 మంది వాలంటీర్లు పాల్గొంటున్నారు.

# కాళేశ్వరం రిపేర్లు సాధ్యమేనా..

కరీంనగర్ జనవరి 21, కాళేశ్వరం లో బ్యారేజీల మరమ్మతులు ఇప్పట్లో జరిగేలా కనిపించడం లేదు. అసలు జరుగుతాయో లేదో కూడా అర్థం కావడం లేదు. కాళేశ్వరం ఎత్తిపోతల పథకంలో భాగంగా నిర్మించిన మేడిగడ్డ, అన్నారం, సుందిళ్ల లో లోపాలు బయటపడ్డాయి. వీటికి మరమ్మతులు చేయడానికి నిర్మాణ సంస్థలు ముందుకు రావడం లేదు. పైగా ఇప్పుడు ఆ సంస్థలు సర్కార్ తోనే న్యాయపోరాటానికి దిగుతున్నాయి.కాళేశ్వరం లో బ్యారేజీలను నిర్మించారు. అయితే వీటిని రిజర్వాయర్లుగా ఉపయోగించడం వల్లే ఈ సమస్య ఏర్పడిందని నిర్మాణ సంస్థలు వాదిస్తున్నాయి. మరోవైపు బ్యారేజీల డిజైన్ల లోనే లోపాలు ఉన్నాయని.. బ్యారేజీలను రిజర్వాయర్లుగా ఉపయోగించడం వల్లే కాళేశ్వరం ఎత్తిపోతల పథకంలో లోపాలు బయటపడ్డాయని.. మాజీ ముఖ్యమంత్రి నిర్ణయాల వల్ల ఇవన్నీ జరిగాయని వివిధ నివేదికలు బయటపెట్టాయి. ఇదే విషయాన్ని నిర్మాణ సంస్థలు బలంగా వాదిస్తున్నాయి. “ ఇందులో మా బాధ్యత లేదు. మేము చేసిన తప్పు కూడా లేదు. ప్రభుత్వం క్రిమినల్ కేసులు పెడితే లొంగేది లేదు. మేడిగడ్డ నుంచి మొదలు పెడితే సుందిళ్ల వరకు మరమ్మతు, పునరుద్ధరణ.. ఇలా ఏ పనులు చేయాలన్నా సరే కొత్తగా ఒప్పందాలు కుదుర్చుకోవాల్సిందేనని” నిర్మాణ సంస్థలు చెబుతున్నాయి.మేడిగడ్డ బ్యారేజీ వైఫల్యం కావడంతో.. దానికి నిర్మాణ సంస్థ ఎల్ అండ్ టి కారణమని.. సొంత నిధులతో ఆ బ్యారేజీకి మరమ్మతు చేయకపోతే క్రిమినల్ కేసులు పెడతామని ప్రభుత్వం హెచ్చరించింది. అంతేకాదు నోటీసులు కూడా పంపింది. మిగతా బ్యారేజీలు నిర్మించిన సంస్థలకు కూడా ప్రభుత్వం ఇదేవిధంగా నోటీసులు పంపించింది. మేడిగడ్డలో సమస్య తీవ్రత అధికంగా ఉంది. అన్నారం, సుందిళ్ల లో మాత్రం చిన్న చిన్న సమస్యలు ఉన్నాయి.. అన్నారంలో గేట్ల నుంచి విడుదలయ్యే వరద విస్తరణకు.. ఇతర రక్షణ చర్యలు తీసుకుంటే బ్యారేజీ పూర్వస్థితికి వస్తుందని అధికారులు చెబుతున్నారు. సుందిళ్ల ప్రాంతంలో సీ పేజీ కట్టడి చేస్తే బ్యారేజీ వినియోగంలోకి వస్తుంది.మేడిగడ్డతోనే ప్రభుత్వానికి ఇబ్బందికరమైన వాతావరణం ఏర్పడింది. దీనిని నిర్మించిన ఎల్ అండ్ టీ సంస్థ మీద క్రిమినల్ కేసులు పెట్టి.. బ్యారేజ్ కి సంబంధించిన పునరుద్ధరణ వ్యయం మొత్తం ఆ సంస్థ నుంచి రాబట్టాలని ప్రభుత్వం భావిస్తోంది. కాళేశ్వరం ఎత్తిపోతల పథకంలో జరిగిన అవకతవకలకు సంబంధించి ప్రభుత్వ నియమించిన జస్టిస్ పినాకి చంద్ర గోష్ కమిషన్ కూడా ఇదే విషయాన్ని వెల్లడించింది. దీనికంటే ముందు విజిలెన్స్ అండ్ ఎన్ఫోర్స్మెంట్ విభాగం కూడా ఇదే విషయాన్ని ప్రకటించింది. అయితే బ్యారేజ్ లు నిర్మించిన సంస్థలు సర్కార్ కు వ్యతిరేకంగా పోరాటానికి సిద్ధం కావడంతో అధికారులు తలలు పట్టుకున్నారు. మరోవైపు తుమ్మిడి హెట్టి వద్ద బ్యారేజ్ నిర్మించాలని ప్రభుత్వం భావిస్తోంది.కాళేశ్వరం లో బ్యారేజీల పునరుద్ధరణకు చర్యలు తీసుకోవాలని నిర్ణయించినట్లు తెలుస్తోంది. కాగా, ప్రభుత్వం బ్యారేజీ నిర్మాణం పూర్తయిందని.. సర్టిఫికెట్లు జారీ చేసింది. డిఫెక్ట్ లయబిలిటీ కాలం కూడా గత ప్రభుత్వ హయాంలోనే పూర్తయింది. దీంతో నిర్మాణ సంస్థలతోనే బ్యారేజీలకు మరమ్మతులు చేయించే దిశగా అధికారులు అడుగులు వేస్తున్నారని తెలుస్తోంది

# మరో ప్రాజెక్టు కోసం 4,200 ఎకరాల భూసేకరణ

మహబూబ్ నగర్ జనవరి 21, కొడంగల్-నారాయణపేట ఎత్తిపోతల పథకానికి రాష్ట్ర ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. ఈ ప్రాజెక్టు కోసం 4,200 ఎకరాల భూసేకరణకు ప్రభుత్వం ఆమోదం తెలిపింది. లక్ష ఎకరాలకు సాగునీరు అందించే ఈ పథకానికి త్వరలోనే పర్యావరణ అనుమతులు లభించే అవకాశం ఉంది. రూ.4,885 కోట్ల వ్యయంతో నిర్మించనున్న ఈ ప్రాజెక్టు పనులు వేగవంతం కానున్నాయి. ఈ ప్రాజెక్టు నిర్మాణం ద్వారా వికారాబాద్, నారాయణపేట జిల్లాలోని పలు మండలాలకు సాగు నీరు అందించనున్నారు.ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లాలో నిర్మించ తలపెట్టిన కొడంగల్-నారాయణపేట ఎత్తిపోతల పథకానికి సంబంధించి రాష్ట్ర ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. ఈ ప్రాజెక్టు కోసం 4,200 ఎకరాల భూసేకరణ చేయాలని ప్రభుత్వం నిర్ణయించింది. త్వరలోనే ఈ పథకానికి పర్యావరణ అనుమతులు జారీ అయ్యే అవకాశం ఉంది. దీనికోసం రాష్ట్రస్థాయి పర్యావరణ ప్రభావ మదింపు మండలి హైదరాబాద్‌లో సోమవారం సమావేశమైంది. గతంలో జరిగిన బహిరంగ ప్రజాభిప్రాయ సేకరణ నివేదికలను పరిశీలించి, ఈ నిర్ణయం తీసుకున్నారు. ఈ ఎత్తిపోతల పథకం ద్వారా లక్ష ఎకరాలకు సాగునీరు అందించాలని ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకుంది.ఈ ఎత్తిపోతల పథకం పూర్తయితే.. వికారాబాద్, నారాయణపేట జిల్లాల పరిధిలోని కోస్గి, నారాయణపేట, దౌల్తాబాద్, బొంరాస్‌పేట, కొడంగల్, ధన్వాడ, ఊట్కూరు, మక్తల్, మద్దూర్, దామరగిద్ద మండలాల్లోని భూములకు సాగు నీరందుతుంది. భూసేకరణలో భాగంగా ఎకరాకు గరిష్ఠంగా రూ. 20 లక్షల పరిహారం చెల్లించనున్నట్లు ఇంజినీర్లు ూఇఎంంకు తెలిపారు. ఈ ప్రాజెక్టు కోసం 4,425 చెట్లను తొలగించాల్సి ఉంది. అలా తొలగించిన చెట్ల స్థానంలో కాలువలు, చెరువుకట్టలపై పదింతల చెట్లను పెంచుతామని అధికారులు హామీ ఇచ్చారు.ఈ ఎత్తిపోతల పథకం కోసం రూ. 4,885 కోట్ల వ్యయం అవుతుందని అధికారులు అంచనా వేస్తున్నారు. ఇంత భారీ మొత్తంతో నిర్మిస్తున్న ఈ పథకంలో 209 మెగావాట్ల సామర్థ్యం గల పంపులను ఏర్పాటు చేస్తున్నారు. ఇప్పటికే పంపుహౌస్‌లు, ప్రెజర్ మెయిన్ల నిర్మాణానికి ప్రభుత్వం టెండర్లు పిలిచి, పనులు అప్పగించింది. పర్యావరణ అనుమతులు మంజూరై, భూసేకరణ పూర్తయితే.. ప్రాజెక్టు నిర్మాణ పనులు శరవేగంగా ముందుకు సాగుతాయి.డిసెంబర్ 8న కాలుష్య నియంత్రణ మండలి, నీటిపారుదల శాఖలు ఈ ప్రాజెక్టు పరిధిలోని రెండు ప్రాంతాల్లో బహిరంగ ప్రజాభిప్రాయ సేకరణ సభలు నిర్వహించాయి. ఆ నివేదికల ఆధారంగానే ూఇఎంం సమావేశం జరిగింది. ఇంజినీర్ల అంచనా ప్రకారం, కొద్దిరోజుల్లోనే పర్యావరణ అనుమతులు జారీ అయ్యే అవకాశాలున్నాయి. ఆ వెంటనే భూసేకరణ జరిపి.. పనులు వేగవంతం చేయనున్నట్లు అధికారులు తెలిపారు.

# మంత్రి పొన్నం ప్రభాకర్ను అడ్డుకున్న దళిత నాయకులు

హైదరాబాద్ జీహెచ్ఎంసీ ఎన్నికల్లో ఎస్సీలకు సీట్లు పెంచాలని నిరసన వ్యక్తం చేస్తూ ముషీరాబాద్ దోమలగూడ సర్కిల్ కార్యాలయం ప్రారంభోత్సవానికి వచ్చిన మంత్రి పొన్నం ప్రభాకర్ను తెలంగాణ దళిత ఐక్యవేదిక నేతలు అడ్డుకొని వినతి పత్రం అందజేసారు.

# వివాదాల్లో కొండా సురేఖ...



హైదరాబాద్, జనవరి 21, తెలంగాణ దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ వివాదాలలో చిక్కుకోవడం పరిపాటిగా మారిపోయింది. అయితే తొలిసారిగా ఆమె ప్రమేయం లేకుండానే ఈసారి ఆమె శాఖలో వివాదం ఏర్పడింది. అది కాస్త ఏకంగా ఉద్యోగుల నిరసనకు దారి తీసే అవకాశం కనిపిస్తోంది. దీనికి సంబంధించిన కథనాలు మీడియాలో విస్తృతంగా కనిపిస్తున్నాయి.కొండా సురేఖ అటవీశాఖ తో పాటు దేవాదాయ శాఖను కూడా పర్యవేక్షిస్తున్నారు. దేశదేశాలలో ఇతర విభాగాల అధికారుల వలసలను నివారించడానికి ఆమె డిప్యూటేషన్ల ప్రక్రియను రద్దు చేశారు. గత ఏడాది జూన్లోనే సురేఖ ఆదేశాలు జారీ చేశారు. సొంత శాఖ అధికారుల ప్రయోజనాలను కాపాడేందుకు ఆమె ఈ నిర్ణయం తీసుకున్నారు. కానీ దేవాదాయ శాఖలో ఇతర విభాగాల అధికారులు వలసలు మొదలుపెట్టారని తెలుస్తోంది. సురేఖ ఇచ్చిన ఆదేశాలను సైతం ఉన్నత అధికారులు పక్కన పెట్టారని.. డిప్యూటేషన్లను వేగవంతం చేశారని తెలుస్తోంది. ఈ వ్యవహారం దేవాదాయ శాఖలో చర్చనీయాంశంగా మారింది.సచివాలయం స్థాయిలో ఈ దస్త్రాలు కదులుతున్నాయని.. ఆలయ కార్య నిర్వహణ అధికారి నుంచి మొదలు పెడితే సహాయ కమిషనర్ వరకు ఇలా అనేక రకాల పోస్టులలో ఇతర విభాగాల వారిని డిప్యూటేషన్ మీద తీసుకురావడానికి ప్రయత్నాలు జరుగుతున్నాయని తెలుస్తోంది. సొంత శాఖలో అధికారుల ప్రయోజనాలు కాపాడేందుకు గతంలోనే డిప్యూటేషన్ల ప్రక్రియను రద్దు చేస్తూ మంత్రి సురేఖ నిర్ణయం తీసుకున్నారు. ఆమె నిర్ణయాన్ని పక్కనపెట్టి కొంతమంది ఉన్నతాధికారులు పంచాయతీరాజ్, మున్సిపాలిటీ, రెవెన్యూ విభాగాలలో పనిచేస్తున్న వారిని.. దేవాదాయ శాఖలకు తీసుకురావడానికి ప్రయత్నాలు చేస్తున్నారు.సచివాలయం స్థాయిలో దస్త్రాలు కదులుతున్న నేపథ్యంలో దేవాదాయ శాఖ ఉద్యోగుల జేఏసీ తీవ్రస్థాయిలో ఆగ్రహం వ్యక్తం చేస్తోంది. సంవత్సరాలుగా ఒకే హోదాలో పనిచేసిన తమకు ఉద్యోగ ఉన్నతి కల్పించకుండా.. ఇతర శాఖల సిబ్బందితో భర్తీ చేయడం ఎంతవరకు సమంజసమని జేఏసీ ఆరోపిస్తున్నారు. సీనియార్టీ ఉన్నప్పటికీ పదోన్నతి కల్పించకుండా.. సర్వీస్ రూల్స్ అమలు చేయడం లేదని ఉద్యోగుల జేఏసీ ఆరోపిస్తోంది. కాగా, ముఖ్య కార్యదర్శి నుంచి డైరెక్టర్ కు లేఖ రావడంతో దేవాదాయ శాఖలో పనిచేస్తున్న ఉద్యోగులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. మరి దీనిపై మంత్రి సురేఖ ఎటువంటి నిర్ణయం తీసుకుంటారో చూడాల్సి ఉంది.

## రాష్ట్రస్థాయి ఎస్జీఎఫ్ రగ్బీ పోటీలకు రైజింగ్ సన్ పాఠశాల విద్యార్థి

పెద్దపల్లి కరీంనగర్ లోని అంబేద్కర్ క్రీడా మైదానంలో గత నవంబర్ నెలలో స్కూల్ గేమ్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో జరిగిన జిల్లా స్థాయి రగ్బీ పోటీలలో అత్యుత్తమ ప్రతిభ కనబరిచినరైజింగ్ సన్ పాఠశాల విద్యార్థి వికాస్ ఎంపికైనట్లు వ్యాయా మ ఉపాధ్యాయుడు తగరం తిరుపతి తెలియజేశారు. ఈ మేరకు ఈ నెల 22 నుండి 24 వరకు మహబూబాబాద్ జిల్లా డోర్నకల్ జిల్లా పరిషత్ హై స్కూల్ లో జరిగే రాష్ట్ర స్థాయి అండర్ 14 పోటీలలో పాల్గొననున్నాడు. ఈ సందర్భంగా బుధవారం పాఠశాల కరస్పాండెంట్ సయీద్ అహ్మద్, ప్రధానోపా ధ్యాయులు హాకీమ్ ఖాన్ విద్యార్థులను అభినందించా రు. జాతీయ స్థాయిలో కూడా రాణించి మంచి పేరు ప్రతిష్టలు తీసుకురావాలని కోరారు.

## అన్నీ వున్నా భూములకు కంచె వేసారు

కుత్బుల్లాపూర్ నిజాంపేట్ సర్కిల్ బాచుపల్లి లోని సర్వే నెంబరు 142, 143 ,144 లో దాదాపు 3 ఎకరాల భూమి తమ భూమిని కనీస సమాచారం లేకుండా,నోటీసులు ఇవ్వకుండా తమ భూమిలో కంచెను కూల్చి,హైడ్రా అధికారులు ఆక్రమైంచకున్నారని స్పీడ్ విద్యుత్ వెంచర్ నిర్వహకులు ఆరోపించారు. ఈ చర్యలపై ఎం/స్. స్పీడ్ విద్యుత్ వెంచర్ ప్రైవేట్ లిమిటెడ్ తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేసింది. తమ భూములు అర్బన్ ల్యాండ్ సీలింగ్ (జఒఅ) పరిధిలోకి రావని, చట్టబద్ధంగా కొనుగోలు చేసిన ప్రైవేట్ పట్టా భూములేనని సంస్థ స్పష్టం చేసింది.సర్వే నెంబర్లు 142/ం, 143/ం, 144/ంలలో ఉన్న సుమారు 20 ఎకరాలు 14 గుంటల భూమిని తాము రిజిస్ట్రేషన్ చేసిన సేల్ డీడ్లు మరియు సేల్ అగ్రిమెంట్?కమ్?జీపీయేల ద్వారా చట్టబద్ధంగా కొనుగోలు చేశామని సంస్థ తెలిపింది. ఈ భూములపై ప్రభుత్వానికి ఎలాంటి హక్కు లేదని, జిల్లా కలెక్టర్ కార్యాలయం జారీ చేసిన యూఎల్సీ స్పష్టీకరణలు దీనిని నిర్ధారిస్తున్నాయని పేర్కొంది.ఈ భూములపై గతంలో హైకోర్టులో విచారణ జరిగిందని, హైకోర్టు ఉత్తర్వుల మేరకు 27 జనవరి 2026న సంయుక్త సర్వే జరగాల్సి ఉండగా, ఆ సర్వే పూర్తయ్యేలోపే హైడ్రా ఫీల్డ్ అధికారులు ముందస్తు నోటీసు లేకుండా భూమిలోకి ప్రవేశించి తమ ఫెన్సింగ్ను తొలగించి, హూడ్రా ఫెన్సింగ్ ఏర్పాటు చేశారని సంస్థ ఆరోపించింది. తాము టైటిల్ డాక్యుమెంట్లు, యూఎల్సీ స్పష్టీకరణలు చూపించినప్పటికీ వాటిని పరిగణనలోకి తీసుకోకుండా చర్యలు చేపట్టడం చట్ట విరుద్ధమని స్పీడ్ విద్యుత్ వెంచర్ పేర్కొంది. హైడ్రా ం చర్యలను తక్షణమే పునఃపరిశీలించాలని, తమ ఫెన్సింగ్ను తొలగించి తిరిగి సంస్థకు ఫెన్సింగ్ ఏర్పాటు చేసుకునే అవకాశం ఇవ్వాలని సంస్థ డిమాండ్ చేసింది.

## పోలవరం ప్రాజెక్ట్ లో మూడో రోజు పర్యటిస్తున్న విదేశీ నిపుణుల బృందం

అమరావతి పోలవరం ప్రాజెక్టు లొఓ విదేశీ నిపుణుల బృందం మూడవరోజు పర్యటించింది. గ్యాప్ 1 నిర్మాణ ప్రాంతాన్ని పరిశీలించింది. తాము సూచించిన విధంగా గ్యాప్ 1 లో నిర్మించిన మట్టి పొరలను పరిశీలించటంతో పాటు పరీక్షల ఫలితాలు ఫీల్డ్ లో విశ్లేషించింది. గ్యాప్ 1 పరిశీలన తరువాత అనంతరం అధికారులతో విదేశీ నిపుణులు సీన్ హించిబెర్గెర్ , డేవిడ్ బి పాల్ , జియాన్ ఫ్రాంకో డి సీకో సమావేశమయ్యారు, గురువారం రాజమండ్రిలో పోలవరం ప్రాజెక్ట్ సి ఈ తో బృందం సభ్యులు సమావేశం కానున్నారు.

## ప్రభుత్వం వికలాంగులకు ఇచ్చిన ఇంటి స్థలాలు కబ్జా చేయాలనుకోవడం దుర్మార్గం.

### భూ కబ్జాదారులపై సీఎం చంద్రబాబుకు పిర్యాదు.- మాజీ ఎమ్మెల్యే బైరెడ్డి రాజశేఖరరెడ్డి.

నంద్యాల ప్రభుత్వం దివ్యాంగుల కోసం ఇంటి స్థలాలు ఇచ్చిందని, ఆ స్థలాలు కబ్జా చేయాలనుకోవడం దుర్మార్గమైన చర్య అని వికలాంగులకు న్యాయం చేసేందుకు రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు దృష్టికీ ఈ సమస్య తీసుకొని వెలుతానని, వికలాంగులకు న్యాయం జరిగేందుకు తాను అండగా ఉంటానని, భూ కబ్జాదారులపై కఠిన చర్యలు తీసుకోవాలని, లేకుంటే ప్రభుత్వంకు చెడ్డపేరు వస్తుందని టీడీపీ సీనియర్ నాయకులు, మాజీ ఎమ్మెల్యే బైరెడ్డి రాజశేఖరరెడ్డి అన్నారు.బుధవారం నంద్యాల జిల్లా నందికొట్కూరులోని బైరెడ్డి నివాసం లో మాజీ ఎమ్మెల్యే బైరెడ్డి రాజశేఖరరెడ్డి విలేకరుల సమావేశం నిర్వహించారు.ఈ సమావేశంలో బైరెడ్డి మాట్లాడుతూ 2004 వ సంవత్సరంలో నందికొట్కూరు పట్టణంలోని పగిడ్యాల రోడ్డులో సర్వే నెంబర్ 229ం, 229ఎ లో 12 ఎకరాల 5 సెంట్ల స్థలాన్ని తాను ఎమ్మెల్యే గా ఉన్న సమయంలో నేను వికలాంగులకు ఇంటి స్థలాలకు కేటాయించడం జరిగిందనీ.450 ప్లాట్లను పంపిణీ చేశామన్నారు. నా హయం తర్వాత ఎంతో మంది ఎమ్మెల్యేలు వచ్చిన వికలాంగుల ను ఎవ్వరూ కదిలించలేదన్నారు. దివ్యాంగులకు హౌసింగ్ కాలనీ ఏర్పాటు చేయాలనే ఉద్దేశ్యంతో ఉన్న మేము వీరు భవిష్యత్తు బాగు పడితే ఒక 4000 మందికి నివాసం ఏర్పాటు చేసిన వారమౌతమని అనుకున్నాం అన్నారు.అయితే ఇప్పుడు ఒక దేవాదాయ శాఖ వారు ఒక బోర్డును వికలాంగులకు ప్రభుత్వం ఇచ్చిన ఇంటి స్థలాల్లో బోర్డు ఏర్పాటు చేశారని, అక్కడి భూమిలో గల స్థలాన్ని చదను చేయించి ఒక టీడీపీ నాయకుడు కబ్జా చేయాలని ప్రయత్నం చేయడం చూస్తే వీరి ఆగడాలకు అంతులేకుండా పోతున్నాయని బైరెడ్డి రాజశేఖరరెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇలా చాలా స్థలాలను కబ్జా చేస్తూ దౌర్జన్యాలకు పలుకుతున్న వీరిపై ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు చర్యలు తీసుకోవాలని కోరుతున్నాననీ, దేవాదాయశాఖలో కలుపుకుని ఈ వికలాంగుల స్థలాన్ని కొట్టేయాలని ప్రయత్నాలు జరుగుతున్నాయని.ప్రభుత్వ కార్యాలయాల్లో తిష్టవేసి వీరి పనులు జరిపించుకోవడం చేస్తున్న వీరిపై కచ్చితంగా చర్యలు తీసుకోవాలని కోరుతున్నానని.వికలాంగులకు జరుగుతున్న ఈ అరాచక అన్యాయాన్ని కచ్చితంగా అడ్డుకుని వీరి న్యాయం జరిగేంతవరకు పోరాటం సాగిస్తామని బైరెడ్డి స్పష్టమైన హామీ ఇచ్చారు. నందికొట్కూరు నియోజకర్గమే కాకుండా నంద్యాల జిల్లాలోని ప్రతి ఒక్క నియోజకవర్గంలో ఇలా వికలాంగులకు ఒకకాలనీని ఏర్పాటు చేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్నితాను కోరుతున్నానన్నారు.దేశంలోనే ఎక్కడలేని విధంగా వికలాంగులకు ఇంటి స్థలాలను కేటాయించడం తాను ఎమ్మెల్యేగా ఉన్న సమయంలో నందికొట్కూరు నియోజకవర్గంలోనే జరగడం విశేషం అన్నారు.వీరికి ఇలా సాయం చేయడమే మేము చేసిన తప్పా అని కబ్జా చేస్తున్న వారిని అడుగుతున్నానని బైరెడ్డి నిలదీశారు.

# శ్రీకాకుళం జిల్లాలో హోం మంత్రి అనిత పర్యటన



శ్రీకాకుళం జిల్లా పర్యటనలో భాగంగా శ్రీకాకుళం పోలీస్ ప్రధాన కార్యాలయాన్ని మంత్రి అనిత సందర్శించారు. జిల్లా ఎస్పీ మహేశ్వర్ రెడ్డి, కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్, శ్రీకాకుళం స్థానిక శాసనసభ్యులు గోండు శంకర్ తదితరులు మంత్రికి స్వాగతం పలికారు.

జిల్లా ఎస్పీ కార్యాలయంలో శ్రీకాకుళం ఎస్పీ, కలెక్టర్, స్థానిక శాసనసభ్యులతో మంత్రి సమావేశం అయ్యారు. అరసవల్లి సూర్యనారాయణ స్వామి రథసప్తమి వేడుకలు నేపథ్యంలో ఎర్పాట్లు పై అధికారులతో పలు అంశాలపై చర్చించారు. క్యూ లైన్లు సక్రమంగా నిర్వహణ,ట్రాఫిక్ మళ్లింపు,, భక్తుల భద్రతపై అధికారులకు పలు సూచనలు చేసారు. అధికారులు సమన్వయంతో పనిచేయాలి. అధికారులు ఎప్పటికప్పుడు అప్రమత్తంగా ఉండాలి. ఎలాంటి అవాంఛనీయ ఘటనలు చోటు చేసుకోకుండా అధికారులు సమన్వయం తో రథసప్తమి వేడుకలు జరిగేలా చర్యలు చేపట్టాలని హోం మంత్రి అన్నారు.

# గంజాయి విక్రేతలు అరెస్టు



గుంటూరు మంగళగిరి గ్రామీణ పరిధిలో గంజాయి విక్రయ దారులను మంగళగిరి పోలీసులు పట్టుకున్నారు.జిల్లా ఎస్పీ వకుల్ జిందాల్ మాట్లాడుతూ మంగళగిరి పట్టణ పరిధిలో ఒక గంజాయి అమ్మే గ్యాంగ్ నీ పట్టుకున్నాం. మొత్తం 15 మందిని అరెస్ట్ చేశాం. వారిలో ఏడుగురు గంజాయి అమ్ముతున్నారు. మిగతా 8 మంది గంజాయి వాడుతున్న వారిని కూడా అరెస్ట్ చెసామని అన్నారు.

నిందితులనుంచి 4.2 కిలోల లా గంజాయిని స్వాధీనం చేసుకున్నాం. అరెస్ట్ అయిన వారిలో విజయవాడ, దుగ్గిరాల, మంగళగిరి, కాజ... ప్రాంతానికి చెందిన వారు ఉన్నారు. గంజాయి అమ్మటమే కాదు వినియోగించిన నేరమే గంజాయి కేసుల్లో ప్రతి ఒక్కరు జైలు కి వెళ్లాల్సిందే. గత నాలుగు నెలలలో 220 కి పైగా గంజాయి కేసులు పెట్టాము. గంజాయి పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని అన్నారు.

# ఓటర్ జాబితాల అందుబాటులో పారదర్శకత- గోప్యతకు సమతుల్యత అవసరం

### ఐఐడీఈఎం-2026లో తెలంగాణ సీఈఓ సుదర్శన్ రెడ్డి




హైదరాబాద్, జనవరి 21, 2026:ఓటర్ల జాబితా (వోటర్ రిజిస్టర్) ప్రజలకు సులభంగా, భద్రంగా అందుబాటులో ఉండటం ప్రజాస్వామ్య వ్యవస్థలో పారదర్శకత, ప్రజాభిమానం, విశ్వాసానికి మూలస్తంభమని తెలంగాణ రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సి. సుదర్శన్ రెడ్డి పేర్కొన్నారు.బుధవారం ఇండియా ఇంటర్నేషనల్ కాన్ఫరెన్స్ ఆన్ డెమోక్రసీ అండ్ ఎలక్షన్ మేనేజ్మెంట్ (IICDEM-2026)ýË “sÁÇV¾²+ºq »»Ease of Access to the Voter Registerµ’ అంశంపై జరిగిన ప్రత్యేక సదస్సులో ఆయన ప్రధాన ప్రసంగం చేశారు. ఓటర్లు, రాజకీయ పార్టీలు, పౌరసమాజ సంస్థలు తమ వ్యక్తిగత వివరాల పరిశీలన, ఎన్నికల ప్రణాళికలు, ఎన్నికల ప్రక్రియ పర్యవేక్షణ కోసం ఖచ్చితమైన ఓటర్ డేటాపై ఆధారపడుతున్నాయని తెలిపారు.అయితే సమాచార అందుబాటుతో పాటు వ్యక్తిగత గోప్యత, డేటా భద్రతకు సమాన ప్రాధాన్యం ఇవ్వాల్సిన అవసరం ఉందని స్పష్టం చేశారు. ఈ నేపథ్యంలో ఆన్లైన్ ఓటర్ లుక్-అప్ సేవలు, నియంత్రిత ప్రవేశ కియోస్కులు, పరిమిత వివరాలతో ఓటర్ జాబితాల ప్రచురణ వంటి విధానాలు భద్రతతో కూడిన, ప్రజలకు అనుకూలమైన మార్గాలుగా పనిచేస్తున్నాయని వివరించారు.సాంకేతికత ఆధారిత సేవల ద్వారా ఓటర్ సేవల్లో మెరుగుదల, ఫిర్యాదుల తగ్గింపు, ఎన్నికల వ్యవస్థపై ప్రజల నమ్మకం పెరగడం సాధ్యమైందని తెలిపారు. సమతుల్యమైన అందుబాటు వ్యవస్థలు ప్రజాస్వామ్య ప్రమాణాలకు అనుగుణంగా పారదర్శకతను పెంచడంతో పాటు పౌరుల సార్థక భాగస్వామ్యాన్ని బలోపేతం చేస్తాయని అన్నారు.ఈ సదస్సును సి. సుదర్శన్ రెడ్డి స్వయంగా మోడరేట్ చేయగా, సురినామ్, మెక్సికో దేశాల ఎన్నికల ప్రతినిధులు, హైదరాబాద్కు చెందిన విద్యావేత్తలు, భారత ఎన్నికల సంఘం ప్రతినిధులు ప్రసంగించారు. అనంతరం చర్చలు, ప్రశ్నోత్తరాల కార్యక్రమం జరిగింది.70కి పైగా దేశాల నుంచి ప్రతినిధులు పాల్గొంటున్న ××జఐజువీ-2026 సదస్సు, ఎన్నికల నిర్వహణలో అంతర్జాతీయ ఉత్తమ విధానాలు, ఆవిష్కరణలు, సవాళ్లపై గ్లోబల్ స్థాయి చర్చలకు వేదికగా నిలుస్తోంది.

## జిల్లా వ్యాప్తంగా స్కూల్స్, కాలేజీల వద్ద విస్తృత భద్రతా చర్యలు

### డ్రోన్ కెమెరాలతో నిఘా

ఒంగోలువిద్యార్థులు భద్రతతో, ప్రశాంత వాతావరణంలో చదువుకోవాలనే లక్ష్యంతో ప్రకాశం జిల్లా వ్యాప్తంగా స్కూల్స్, కాలేజీల పరిసరాల్లో పోలీసు నిఘాను సమర్థవంతమైన భద్రతా చర్యలు చేసినట్లు జిల్లా ఎస్పీ వి. హర్షవర్ధన్ రాజు తెలిపారు.జిల్లా పిసిఆర్, డ్రోన్ కెమెరాల ఇంచార్జి ఇన్స్పెక్టర్ దుర్గప్రసాద్ ఆధ్వర్యంలో స్కూల్, కాలేజీ ప్రారంభం , ముగింపు సమయాల్లో పోలీసు బీట్స్తో పాటు డ్రోన్ కెమెరాల ద్వారా నిఘా ఏర్పాటు చేసారు. జరిగింది. విద్యార్థులు స్కూల్స్, కాలేజీలకు వెళ్లే సమయంలో మోటార్ సైకిళ్లు, ఆటోల్లో వేధింపులకు పాల్పడే అకతాయిలను అరికట్టేందుకు ప్రత్యేక చర్యలు తీసుకున్నారు. ర్యాగింగ్, ఈవ్ టీజింగ్ వంటి అనుచిత చర్యలకు పాల్పడితే చట్టపరమైన చర్యలు తప్పవని అయన స్పష్టం చేశారు.తల్లిదండ్రులు తమ పిల్లలను స్కూల్స్, కాలేజీల వద్ద దింపే సమయంలో పరిసర ప్రాంతాలపై కాస్త శ్రద్ధ చూపాలని, ఏవైనా అనుమానంగా అనిపిస్తే సమీప పోలీసులకు సమాచారం ఇవ్వాలని కోరారు. ప్రభుత్వ, ప్రైవేటు స్కూల్స్ మరియు కాలేజీల వద్ద బయట రహదారి కనిపించే ప్రాంతాల్లో సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకుంటే మంచిదని సూచించారు. సీసీ కెమెరాల ద్వారా పరిసరాల్లో జరుగుతున్న అంశాలను సులభంగా గమనించవచ్చని తెలిపారు. స్కూల్స్ లేదా కాలేజీల పరిసర ప్రాంతాల్లో ఎటువంటి అసాంఘిక కార్యకలాపాలు జరగకుండా తగిన చర్యలు తీసుకుంటున్నారు. స్కూల్ ప్రారంభానికి ముందు ఉదయం మరియు సాయంత్రం వేళల్లో ఉపాధ్యాయులు స్కూల్ పరిసరాలను కాస్త గమనిస్తే భద్రత మరింత మెరుగవుతుందని పోలీసులు తెలిపారు.అలాగే స్కూల్స్ లేదా కాలేజీల పరిసరాల్లో ఇబ్బందులు కలిగించే లేదా వేధింపులకు పాల్పడే వారిపై చట్టప్రకారం చర్యలు తీసుకుంటామని పోలీసులు హెచ్చరించారు.

# పట్లూర్ ఫ్రెండ్స్ ఆధ్వర్యంలో క్రికెట్ టోర్నమెంట్, విజేతలకు బహుమతులు ప్రధానం




**వికారాబాద్ నియోజకవర్గ ప్రతినిధి జనవరి 21(ప్రజాబలం) వికారాబాద్ జిల్లా:** మర్పల్లి మండలం పట్లూర్ అనుబంధ గ్రామం కట్టేపాడు తండాలో ఫ్రెండ్స్ ఆధ్వర్యంలోక్రికెట్ టోర్నమెంట్ 9 గురు స్నేహితులు కలిసి క్రికెట్ టోర్నమెంట్ పాన్సర్స్ కలసి క్రికెట్ టోర్నమెంట్ నిర్వహించడం జరిగిందని తెలిపారు మొదటి బహుమతి పట్లూర్ కట్టెపాడు తండా అరవింద్ టీం 25000 వెయ్యిలు ఒక కప్పు రెండవ బహుమతి రాళ్ల గుడు పల్లి తండా15000 వెయ్యిలుఒక కప్పు ప్రధానం చేసుకున్నారు ఈ కార్యక్రమానికి 9 గురు ఫ్రెండ్స్ ఎండి కాజా ,ఎండి పర్వేజ్, ఎండి షకిల్ , ఎండి గులాం,ఎండి హమీద్, ఎండి ఇజాజ్, ఎండి రియాజ్, ఎండిఅబ్బో,ప న్సర్స్ మరియు ముఖ్య అతిథులు మర్పల్లి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తుమ్మల సురేష్ యాదవ్ ,పట్లూర్ గ్రామ సర్పంచ్ పరుశురాం ,ఉప సర్పంచ్ అఖిల్ ,మాజీ ఎంపిటిసి మహేష్, సురేష్ ,ఫ్రెండ్స్ యూత్ పాన్సర్స్ , రాంపూర్ సర్పంచ్ కృష్ణ, ఏఎంసి డైరెక్టర్ చౌకత్ అలీ, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ మనీలా సురేష్ యాదవ్, రియాజ్ పటేల్,వార్డు మెంబర్స్, నందు ప్రకాష్, గోవర్ధన్, చేతుల మీదుగాబహు



# జహీరాబాద్ లో "అరైవ్ అలైవ్ - 2026" రోడ్డు భద్రతా అవగాహన కార్యక్రమం...




**సంగారెడ్డి జిల్లా ప్రతినిధి జనవరి 21(ప్రజాబలం)సంగారెడ్డి జిల్లా:**జహీరాబాద్/"అరైవ్ అలైవ్ - 2026" రోడ్డు భద్రతా అవగాహన కార్యక్రమాలలో భాగంగా బుధవారం నాడు జహీరాబాద్ పట్టణంలోని ఎన్-కన్వెన్షన్ హాల్ నందు ఏర్పాటు చేసిన రోడ్డు భద్రతపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహిచడం జరిగింది,పట్టణంలోని వివిధ కళాశాలలు, పాఠశాలలకు చెందిన విద్యార్థిని, విద్యార్థులు, విద్యాసంస్థల యాజమాన్యం, బస్ డ్రైవర్లు, పట్టణ యువత,లారీ,ఆటో డ్రైవర్లు సుమారుగా 3500 మంది హాజరయ్యారు,ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన జిల్లా ఎస్పీ పరితోష్ పంకజ్, ఐపీఎస్ కి విద్యార్థులు ట్రాఫిక్ అవగాహనపై ఆటలు, పాటల ద్వారా ఘన స్వాగతం పలికారు,రోడ్డు భద్రతపై సిద్ధార్థ్ విద్యార్థి ఇచ్చిన స్పీచ్ కు ఎస్పీ అభినందనలు



తెలియజేశారు,ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ, రోడ్డు ప్రమాదాలను గణనీయంగా తగ్గించి ప్రజల ప్రాణాలను కాపాడాలనే లక్ష్యంతో నిర్వహిస్తున్న ప్రత్యేక కార్యక్రమమే "అరైవ్ అలైవ్ - 2026" అని అన్నారు,విద్యార్థులే భవిష్యత్తుకు బాధ్యతాయుత పౌరులని,చిన్న వయస్సు నుంచే ట్రాఫిక్ నియమాలపై అవగాహన కల్పిస్తేనే రోడ్డు ప్రమాదాలను తగ్గించవచ్చని అన్నారు. విద్యార్థులు ట్రాఫిక్ నిబంధనలను తెలుసుకుని తమ తల్లిదండ్రులకు కూడా అవగాహన కల్పించాలని సూచించారు. 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరూ డ్రైవింగ్ లైసెన్స్ తీసుకోవాలని అన్నారు. రోడ్డు ప్రమాదాల నివారణకు వాహనదారులు ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా ట్రాఫిక్ నిబంధనలు పాటిస్తూ, పరిమిత వేగంతో వాహనాలు నడపాలని సూచించారు. ద్విచక్ర వాహనాన్ని నడిపే వ్యక్తితో పాటు వెనుక కూర్చున్న వ్యక్తి కూడా ప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని, ఫోర్ వీలర్ వాహనాన్ని నడిపేటప్పుడు సీట్‌బెల్ట్ తప్పనిసరిగా ధరించాలని తెలిపారు,అదేవిధంగా మద్యం సేవించి వాహనాలు నడపరాదని, మద్యం మత్తులో వాహనం నడపడం వల్ల ఏకాగ్రత కోల్పోయి ప్రమాదాలకు దారితీసే అవకాశం అధికంగా ఉంటుందని హెచ్చరించారు,ఓవర్ స్పీడ్ క్షణిక ఆనందం ఇవ్వవచ్చుగానీ, ప్రాణాపాయానికి దారి తీయవచ్చని పేర్కొన్నారు,అనంతరం జిల్లా ఎస్పీ"అరైవ్ అలైవ్ - 2026" సబ్ డివిజన్ పోలీసు సిబ్బందికి హెల్మెట్లు పంపిణీ చేశారు. హెల్మెట్ తలకే కాకుండా మొత్తం కుటుంబానికి రక్షణ ఇస్తుందని గుర్తు చేశారు. అరైవ్ అలైవ్ రోడ్డు భద్రతా అవగాహనలో భాగంగా మహిళా కానిస్టేబుల్ వనజ ట్రాఫిక్ నియమాలను ప్రతిబింబించేలా అందమైన రంగురంగుల ముగ్గును రూపొందించి,ట్రాఫిక్ నియమాలను కళ్లకు కట్టినట్లు చిత్రీకరించిదని వనజను జిల్లా ఎస్పీ అభినందించి, సత్కరించారు. అనంతరం ట్రాఫిక్ నిబంధనలు పాటించాలనే ప్రతిజ్ఞ చేయించారు,ఈ కార్యక్రమానికి అసిస్టెంట్ సీనియర్ సివిల్ జడ్జ్ కవిత,సి.డి.పి.ఓ సుశీల,డిఎస్పీ సైదా నాయక్, ఎం.ఆర్.ఓ. ధశరత్, ఆర్డీఓ దేవజీ నాయక్,మోటార్ వెహికల్ వెంకటయ్య, ఐ.సి.డి.ఎస్ ,డి.డి.పి.ఓ, మహిళా సంఘాలు, ప్రాజెక్ట్ మేనేజర్స్,వివిధ గ్రామాలకు చెందిన సర్పంచ్లు, యువత, సబ్ డివిజన్ పోలీసు అధికారులు సిబ్బంది స్కూల్, కళాశాల యాజమాన్యం తదితరులు పాల్గొన్నారు.

# ప్రతి రైతు వ్యవసాయ యాంత్రీకరణ పథకాన్ని వినియోగించుకోవాలి...టీజీఐఐసీ చైర్ పర్సన్ నిర్మల జగ్గారెడ్డి




**సంగారెడ్డి జిల్లా ప్రతినిధి జనవరి 21(ప్రజాబలం)సంగారెడ్డి జిల్లా** సదాశివపేట/మండలంలోని రైతులకు వ్యవసాయ యాంత్రికరణ పథకంలో భాగంగా సబ్సిడీ పైన 50శాతం రాయితీతో ఎస్ఎంఏఎం పథకంలో భాగంగా పనిముట్లను పంపిణీ చేయడం జరిగింది,ఈ పంపిణీ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా టీజీఐఐసీ చైర్ పర్సన్ నిర్మల జగ్గారెడ్డి పాల్గొని పవర్ స్ప్రేయర్ లో రోటవేటర్లు కల్టివేటర్లు రైతులకు పంపిణీ చేశారు,అనంతరం వారు మాట్లాడుతూ ప్రతి రైతు వ్యవసాయ యాంత్రీకరణ పథకాన్ని 50 శాతం సబ్సిడీ రాయితీని వినియోగించుకోవాలి అని అన్నారు, ఈ కార్యక్రమంలో సీడీసీ చైర్మన్ రామ్ రెడ్డి, ఆత్మ కమిటీ చైర్మన్ ప్రభు ,మార్కెట్ కమిటీ చైర్మన్ మస్కు అలవేణి నరసింహారెడ్డి,మండల వ్యవసాయ అధికారి జి.రమేష్ ఏఈఓలు శ్రీదేవి,శిరీష ,మోనిక, ఉమారాణి ,ప్రకాష్,ఆంజనేయులు,కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు సిద్దా చాట్ల సిద్ధన్న,వివిధ గ్రామాల సర్పంచులు, స్థానిక ప్రజా ప్రతినిధులు, మరియు రైతు సోదరులు పాల్గొన్నారు.

# రక్తదానంతో నిండు గర్భిణీ ప్రాణాలు కాపాడిన ఎస్సై బోడకుంటి రామన్



**ప్రజాబలం మంచిర్యాల జిల్లా ప్రతినిధి జనవరి 21 :** మంచిర్యాల జిల్లాలోని దండేపల్లి మండలంలోని ముత్యంపేట గ్రామానికి చెందిన బోడకుంటి రమణ ప్రస్తుతం ఎస్సై గా నిర్వహిస్తున్న క్రమంగా కాగజ్ నగర్ ప్రజా లైఫ్ లో హాస్పిటల్ చికిత్స పొందుతున్న ఒక నిండు గర్భిణీ అత్యవసరం అని తెలపడంతో ఆ వెంటనే స్పందించి ఆసమయంలో మూడు యూనిట్ల రక్తం అవసరం అవసరమని తెలియజేయడంతో వెంటనే స్పందించి వారికి రక్తదానం చేయడం జరిగింది. ఈ విషయం తెలుసుకున్న వారి బంధువులు,కుటుంబ సభ్యులు,మిత్ర బృందం,స్థానిక స్టేషన్ పరిధిలోని ప్రజలు ఎస్సై కి రక్తదానం తో ఒక నిండు గర్భిణీ మహిళ ప్రాణాలు కాపాడిన ఎస్సై బోడకుంటి రమణ అని వారికి అందరూ కృతజ్ఞతలు తెలిపారు.

# అభివృద్ధి పనులకు శంఖుస్థాపన చేసిన టీజిఐఐసి చైర్ పర్సన్ నిర్మలా జగ్గారెడ్డి...



**సంగారెడ్డి జిల్లా ప్రతినిధి జనవరి 21(ప్రజాబలం)సంగారెడ్డి జిల్లా:**సంగారెడ్డి/సంగారెడ్డి మున్సిపాలిటీ లో 31.70 కోట్లతో చేపట్టనున్న వివిధ అభివృద్ధి పనులకు టీజిఐఐసి చైర్ పర్సన్ నిర్మలా జగ్గారెడ్డి శంకుస్థాపనలు చేశారు,మున్సిపాలిటీ పరిధి లోని 13 వార్డుల్లో స్థానిక నాయకులతో కలిసి ఆమె కొబ్బరి కాయ కొట్టి లాంఛనంగా శంకుస్థాపన చేశారు,రూ.31.70 కోట్ల నిధుల తో సంగారెడ్డి మున్సిపాలిటీ లో పలు వార్డుల్లో సిసి రోడ్లు,డ్రైన్ లతో పాటు 3 కోట్ల రూపాయల తో రాజీవ్ పార్క్ సుందరీకరణ,2 కోట్లతో రాజంపేట నుండి ఈద్గా వరకు ఫిల్టర్ బెడ్ రోడ్ నిర్మాణానికి బుధవారం నాడు శంఖుస్థాపనలు చేశారు,ఈ కార్యక్రమంలో టీపిసిసి ప్రధాన కార్యదర్శి తోపాజి అనంత్ కిషన్, కాంగ్రెస్ సీనియర్ నాయకులు బోంగుల రవి,అశోక్ రెడ్డి,కూన సంతోష్, షఫీ హాఫీజ్,కిరణ్ గౌడ్,మహేష్,శ్రీకాంత్ గౌడ్,ఆయా వార్డుల నాయకులు పాల్గొన్నారు.

# శాంతియుతంగా,స్వేచ్ఛగా, నిష్పక్షపాతంగా ఎన్నికలు జరిగేలా చర్యలు జిల్లా ఎన్నికల అధికారి,కలెక్టర్ కుమార్ దీపక్



**ప్రజాబలం మంచిర్యాల జిల్లా ప్రతినిధి జనవరి 21 :** 2వ సాధారణ మున్సిపల్ ఎన్నికలు - 2026 శాంతియుతంగా,స్వేచ్ఛగా, నిష్పక్షపాతంగా జరిగేలా 163 బి ఎన్ ఎస్ ఎస్ ప్రకారం చర్యలు తీసుకోవడం జరుగుతుందని జిల్లా ఎన్నికల అధికారి,కలెక్టర్ కుమార్ దీపక్ ఒక ప్రకటనలో తెలిపారు. ఎన్నికల నోటిఫికేషన్ విడుదల అయిన తర్వాత ఎన్నికల ప్రక్రియలో భాగంగా నామినేషన్, పోలింగ్, లెక్కింపు వంటి కీలక కార్యక్రమాల సమయంలో చట్ట ప్రకారం చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. చట్ట ప్రకారం పోలింగ్ ముగిసే సమయానికి నిర్ణయించిన 48 గంటల వ్యవధిలో నిబంధనలను ఉల్లంఘించే కార్యక్రమాలు, బహిరంగ సమావేశాలు నిషేధించడం జరిగిందని తెలిపారు. ఎన్నికలకు సంబంధించి బహిరంగ సభ, ఊరేగింపు,ప్రసంగాలు, ప్రసార,ప్రచార సాధనాల ద్వారా ప్రచారం,ఓటర్లను ప్రభావితం చేసే కార్యక్రమాలను నిర్వహించడం నిషిద్ధమని తెలిపారు. పోలింగ్ కేంద్రాల వద్ద ఆయుధాలు కలిగి ఉండడం, ప్రచార వాహనాలు,ప్రచారం చేయడం,5 కంటే ఎక్కువమంది కలిసి ఉండడం,ఓటర్లను పోలింగ్ కేంద్రాలకు తరలించేందుకు ఏర్పాట్లు చేయడం నిషేధించడం జరిగిందని తెలిపారు. నిబంధనలను ఉల్లంఘించిన వారిపై భారత్ నాగరిక్ సురక్ష సంహిత చట్టంతో పాటు ఎన్నికల సంఘం నియమావళి ప్రకారం చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు.

# ప్రభుత్వ మెడికల్ కాలేజీల్లో డిజిటల్ క్లాస్ రూమ్స్

**అంతర్జాతీయ ప్రమాణాలతో వైద్య విద్య**

**ఉస్మానియాలోనైనా, ఆసిఫాబాద్‌లోనైనా ఒకే స్థాయి విద్య అందాలి**

**అధికారులకు మంత్రి దామోదర్ రాజనర్సింహ ఆదేశం**




హైదరాబాద్:రాష్ట్రంలోని ప్రభుత్వ మెడికల్ కాలేజీల్లో వైద్య విద్య బోధనను మెరుగుపరిచే దిశగా వైద్యారోగ్య శాఖ కీలక నిర్ణయం తీసుకుంది. రాష్ట్రవ్యాప్తంగా ఉన్న 35 ప్రభుత్వ మెడికల్ కాలేజీల్లో సంప్రదాయ విద్యా విధానంతో పాటు, అత్యాధునిక సాంకేతికతతో కూడిన డిజిటల్ ఎడ్యుకేషన్ విధానాన్ని తక్షణమే అమలు చేయాలని ఆరోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ అధికారులను ఆదేశించారు.బుధవారం హైదరాబాద్‌లోని ఆరోగ్యశ్రీ ట్రస్ట్ కార్యాలయంలో జరిగిన ఉన్నత స్థాయి సమీ సమావేశంలో మంత్రి మాట్లాడుతూ.. వైద్య విద్యలో సాంకేతికతను జోడించడం ద్వారా గ్రామీణ, పట్టణ ప్రాంతాలనే తేడా లేకుండా విద్యార్థులందరికీ సమానమైన, నాణ్యమైన విద్యను అందించవచ్చని స్పష్టం చేశారు. ఈ సందర్భంగా మెడికల్ ఎడ్యుకేషన్ బలోపేతానికి తీసుకోవాల్సిన చర్యలపై అధికారులకు మంత్రి దిశానిర్దేశం చేశారు.నాణ్యతలో రాజీ పడకూడదు ప్రస్తుతం రాష్ట్రవ్యాప్తంగా ఏటా 4,140 మంది విద్యార్థులు ఎంబీబీఎస్ విద్యను అభ్యసిస్తున్నారు. రాష్ట్రంలో కాలేజీల సంఖ్య భారీగా పెరిగిన నేపథ్యంలో విద్యా ప్రమాణాలపై ఎటువంటి రాజీలేకుండా పటిష్ట చర్యలు తీసుకోవాలి. ఉస్మానియా, గాంధీ ఆసుపత్రుల్లో చదివిన వైద్యులకు ప్రపంచవ్యాప్తంగా ఉన్న గుర్తింపును దృష్టిలో ఉంచుకుని, అదే స్థాయి బోధనను కొత్తగా ఏర్పాటైన జిల్లాల కాలేజీల్లోనూ అందించాలి. ఉస్మానియా విద్యార్థికైనా, ఆసిఫాబాద్ మెడికల్ కాలేజీ విద్యార్థికైనా ఒకే రకమైన అత్యున్నత ప్రమాణాలతో కూడిన విద్య అందాలి.ప్రాక్టికల్ నాలెడ్జ్‌కు ప్రాధాన్య మెడికోలకు కేవలం పుస్తక విజ్ఞానానికే పరిమితం చేయకుండా, ప్రాక్టికల్ నాలెడ్జ్‌ను పెంపొందించాలి. ఇందుకోసం ప్రతి మెడికల్ కాలేజీలో ప్రాథమిక స్థాయి నుంచే డిజిటల్ మౌలిక వసతులను కల్పించాలి. తరగతి గదుల్లో స్మార్ట్ బోర్డులు, ఎల్ఈడీ స్క్రీన్లు, లెర్నింగ్ మేనేజ్‌మెంట్ సిస్టమ్ ఏర్పాటు చేయాలి. విద్యార్థుల నైపుణ్యాలను ఎప్పటికప్పుడు పరీక్షించేలా ప్రత్యేక సాఫ్ట్‌వేర్‌ను రూపొందించుకోవాలి.అత్యాధునిక సాంకేతికత క్లిష్టమైన అనాటమీ, సర్జికల్ ప్రొసీజర్ల పట్ల విద్యార్థులకు స్పష్టమైన అవగాహన కల్పించేందుకు వర్చువల్ ల్యాబ్స్, సిమ్యులేషన్ టూల్స్, వర్చువల్ రియాలిటీ వంటి అధునాతన పద్ధతులను వినియోగించాలి.సెంటర్స్ ఆఫ్ ఎక్సలెన్స్ రాష్ట్రంలోని ప్రతిష్టాత్మక ఉస్మానియా, గాంధీ, వరంగల్ ఎంజీఎం కళాశాలలను సెంటర్స్ ఆఫ్ ఎక్సలెన్స్‌గా తీర్చిదిద్దాలి. ఈ కేంద్రాల్లో ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్, ఆగ్మెంటెడ్ రియాలిటీ వంటి భవిష్యత్ సాంకేతికతపై ప్రత్యేక దృష్టి సారించి, వీటిని ఇతర కళాశాలలకు మెంటార్/శిక్షణా కేంద్రాలుగా మార్చాలి.డిజిటల్ లైబ్రరీలు నేషనల్ మెడికల్ కమిషన్ నిబంధనలకు అనుగుణంగా పాఠ్యాంశాలను డిజిటల్ రూపంలోకి మార్చి, నేషనల్ డిజిటల్ లైబ్రరీతో అనుసంధానం చేయాలి. బోధనాసుపత్రుల్లోని రద్దీ దృష్ట్యా, విద్యార్థులకు క్లినికల్ కేస్ స్టడీలను వివరించేందుకు టెలిమెడిసిన్ విధానాన్ని వినియోగించుకోవాలి. ప్రతి కళాశాలలో అవసరమైన హార్డ్‌వేర్, సాఫ్ట్‌వేర్‌తో పాటు ఐటీ అడ్మినిస్ట్రేటర్లు, టెక్నీషియన్లను నియమించాలి. డైరెక్టర్ ఆఫ్ మెడికల్ ఎడ్యుకేషన్ పర్యవేక్షణలో ఈ కార్యక్రమం పకడ్బందీగా అమలు జరగాలి. విద్యార్థుల హాజరు, పనితీరును ఏఐ టూల్స్ ద్వారా నిరంతరం విశ్లేషించాలి.మన వైద్య విద్యార్థులు ప్రపంచంలో ఎక్కడికి వెళ్ళినా రాణించేలా వారిని తీర్చిదిద్దడమే ఈ డిజిటల్ విధానం ప్రధాన ఉద్దేశమని మంత్రి పునరుద్ఘాటించారు.

# జాతర నిర్వహణలో 50 వేల మంది అధికారులు, సిబ్బంది

# మేడారం మహా జాతర ప్రారంభానికి మరో ఏడు రోజులు







ఆసియాలోనే అతిపెద్ద గిరిజన జాతరగా పేరుగాంచిన సమ్మక్క, సారలమ్మ జాతర ప్రారంభానికి మరో వారంరోజులు మాత్రమే ఉండడంతో ఈ జాతర ఏవిధమైన ఇబ్బందులు లేకుండా నిర్వహించేందుకు రాష్ట్ర ప్రభుత్వం విస్తృత ఏర్పాట్లు చేపట్టింది. జనవరి 28 వ తేదీ నుండి 31 వ తేదీ వరకు నాలుగు రోజులపాటు జరిగే ఈ జాతరకు దాదాపు కోటిన్నర కు పైగా మంది భక్తులు హాజరవుతారని ప్రభుత్వం అంచనా వేసింది. మేడారం చరిత్రలో గతంలో మరెన్నడూ లేని విధంగా 2026 జాతరకు రూ. 251 కోట్లను రాష్ట్ర ముఖ్యమంత్రి ఏ. రేవంత్ రెడ్డి కేటాయించారు. మరో వందేళ్ల వరకు నిలిచిపోయేలా సమ్మక్క, సారలమ్మ గద్దెల ప్రాంగణ అభివృద్ధికే రూ. 100 కోట్లను కేటాయించి రికార్డు సమయంలో పనులను పూర్తి చేశారు. ఈనెల 19 వ తేదీన రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మంత్రుల బృందం ఈ అభివృద్ధి పనులను జాతికి అంకితం చేశారు. ×జాతర నిర్వహణకు 50,000 మంది అధికారులు, సిబ్బంది × ప్రతి రెండేళ్లకు ఒకసారి జరిగే ఈ జాతరకు కోటిన్నరకు పైగా భక్తులు హాజరవుతారని అంచనా వేస్తున్నారు. ఈజాతరకు వచ్చే భక్తులు మూడు దశలలో వస్తారు. జాతర ప్రారంభానికి ముందుగానే దాదాపు 30 నుండి 35 శాతం అమ్మవార్లను దర్శించుకుంటారు. జాతర సమయంలో 60 నుండి 65 శాతం, జాతర అనంతరం 3 .5 శాతం భక్తులు దర్శించుకుంటారు. ఇందుకుగాను, మేడారం జాతర ప్రదేశాన్ని మొత్తం 8 ప్రధాన పరిపాలనా జోన్ లుగా విభజించారు. ఈజోన్ ఒక్కొక్కటికి ఒక జిల్లా స్థాయి అధికారిని జోనల్ అధికారిగా, సీనియర్ అసిస్టెంట్ అధికారిని అసిస్టెంట్ జోనల్ అధికారిగా నియమించారు. 42 సెక్టార్లుగా ఏర్పాటుచేసి ఒక్కో సెక్టార్ కు మండల స్థాయి అధికారిని ఇంఛార్జిగా నియమించారు. వీటిలో ముఖ్యంగా, టెంపుల్ -చిలకలగట్టు ప్రాంతాన్ని జోన్ - 1 గా పెట్టి దీనిలో మాస్టర్ కంట్రోల్ రూమ్,మేడారం ప్రోటోకాల్ ఆఫీస్, టెంపుల్ ఎంట్రీ పాయింట్స్, టెంపుల్ ఎగ్జిట్ పాయింట్లు, గద్దెల వద్ద తప్పిపోయిన వారి క్యాంపు, మీడియా సెంటర్, ఎమర్జెన్సీ రెస్పాన్స్ టీం లను ఏర్పాటు చేశారు. ఆర్టీసీ బస్సు స్టాండ్- రెడ్డిగూడెం ను రెండవ జోన్ గా ఏర్పాటుచేసి బస్సుల అలైటింగ్ పాయింట్స్, మెస్, అధికారులు, ఉద్యోగుల బసను ఏర్పాటుచేశారు. స్తూపం, కోటూరు ప్రాంతాల్లో ఏర్పాటు చేసిన 3, 4 జోన్లలోనూ తప్పిపోయిన వారి కేంద్రాలు, ఓవర్ అల్ మానిటరింగ్ టీమ్స్, షటిల్ బస్సు సర్వీసులు ఏర్పాటు చేసారు. ఊరట్టం, శివరాం నగర్, పడిగాపూర్, నార్లాపూర్ లను మిగతా జోన్ లుగా విభజించి తగు ఏర్పాట్లు చేశారు. 21 శాఖలచే సివిల్, నాన్-సివిల్ పనుల నిర్వహ ఈజాతరకు సంబంధించి సివిల్, నాన్ సివిల్ పనులను 21 ప్రభుత్వ శాఖలు చేపట్టాయి. ఎన్.ఎస్.ఎస్, ఆదివాసీ యూవకులు మొత్తం 2000 వేల మంది ప్రత్యక్షంగా ఈ జాతర నిర్వహణలో స్వచ్ఛందంగా భాగస్వామ్య మవుతున్నారు. అన్ని ప్రభుత్వ శాఖలకు చెందిన దాదాపు 50 వేల మంది అధికారులు, సిబ్బంది ఈ మేడారం జాతరను సక్రమంగా నిర్వహించడానికి నియమించారు. వీరిలో, ప్రధానంగా ఆరు వేలమందిని ప్రీ-జాతరకు ముందుగా, 32 వేల మందిని నాలుగు రోజుల పాటు జరిగే జాతర సందర్భంగా, ఆరువేలు పైగా సిబ్బందిని జాతర అనంతరం ఏడు రోజులపాటు పనులు నిర్వహించేందుకు కేటాయించారు. మెరుగైన నెట్వర్క్, కమ్యూనికేషన్ కు 27 శాశ్వత సెల్ టవర్స్, 33 వీల్ సెల్ టవర్స్ కోటిన్నర మందికి పైగా హాజరయ్యే ఈ జాతర సమయంలో మెరుగైన మొబైల్ సెల్ సేవలను అందించేందుకు బీఎస్ఎన్ఎల్, ఎయిర్ టెల్, జియో తదితర మొబైల్ ప్రొవైడర్లు విస్తృత ఏర్పాట్లు చేపట్టాయి. ఇప్పటికే, 27 మొబైల్ టవర్స్ ఏర్పాటు చేశాయి. మరో, 33 వీల్స్ టవర్లు, 450 ఎంఫీ సెట్స్ లను ఏర్పాటు చేశాయి.

## నో హెల్మెట్.. నో పెట్రోల్.. అమలు సామాజిక బాధ్యత.

## వేములవాడ రూరల్ ఎస్సై వెంకట్రాజం.




**వేములవాడ టౌన్, (ప్రజాబలం),** రాజన్న సిరిసిల్ల జిల్లా ఎస్పీ మహేష్ బి గీతే ఆదేశాలతో ప్రతి బంకు యజమానులు తమ పెట్రోల్ బంకులలో నో హెల్మెట్.. నో పెట్రోల్ ను అమలు చేయాలని వేములవాడ రూరల్ మండలంలోని పెట్రోల్ బంక్ యజమానులు సామాజిక బాధ్యతగా నో హెల్మెట్.. నో పెట్రోల్ ను అమలు చేయాలని వేములవాడ రూరల్ ఎస్సై వెంకట్రాజం తెలిపారు.ఈ సందర్భంగా వేములవాడ రూరల్ ఎస్సై మాట్లాడుతూ రోడ్డు భద్రత జాతీయ మాసోత్సవాల సందర్భంగా వేములవాడ రూరల్ మండలంలోని పెట్రోల్ బంక్ యజమానులకు అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగిందని, ప్రధానంగా రోడ్డు ప్రమాదాలలో ఎక్కువగా ప్రాణ నష్టం జరిగేది ద్విచక్ర వాహనదారుల కేనని తెలిపారు. రోడ్డు ప్రమాదాల కారణంగా కుటుంబాలు వీధిన పడుతున్నాయని, వాహనదారుడు క్రమశిక్షణతో వాహనాలు నడపడం ద్వారా రోడ్డు ప్రమాదాలను నివారించుకోవచ్చు అని తెలిపారు. పెట్రోల్ బంక్ యజమానులు సామాజిక బాధ్యతగా నో హెల్మెట్ నో పెట్రోల్ అమలు చేయాలని, వాహనదారులు కచ్చితంగా హెల్మెట్ పెట్టుకుని వాళ్ళ ప్రాణ రక్షణ చేసుకునే విధంగా చేయుటకు ఈ నో హెల్మెట్ నో పెట్రోల్ విధానం ప్రతి ఒక్క ప్రయాణికుడు విధిగా పాటించాలని కోరారు.




## రాజన్న కోడెలను సంరక్షించాలి.

### పక్కదారి పట్టించే వారిపై కఠిన చర్యలు తీసుకుంటాం.

### రాజన్న సిరిసిల్ల జిల్లా ఇన్చార్జి కలెక్టర్ గరీమ అగ్రవాల్.

### అర్హతలు ఉన్న వారికే 103 జతల జీవాల పంపిణీ.



**వేములవాడ టౌన్, (ప్రజాబలం),** దక్షిణ కాశీగా ప్రసిద్ధి పొందిన వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి వారి గోశాలల నుంచి కోడెలను తీసుకువెళ్లి రైతులు వాటిని సంరక్షించాలని రాజన్న సిరిసిల్ల జిల్లా ఇన్చార్జి కలెక్టర్ గరీమ అగ్రవాల్ సూచించారు. వేములవాడ పట్టణంలోని తిప్పాపూర్ లోని శ్రీ రాజరాజేశ్వర స్వామి గోశాలలో అర్హులైన రైతులకు బుధవారం రోజున 103 జతల కోడెలను ఉచితంగా పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించగా, ముఖ్యఅతిథిగా రాజన్న సిరిసిల్ల జిల్లా ఇంచార్జ్ కలెక్టర్ గరీమ అగ్రవాల్ హాజరై రైతులకు అందజేశారు. వ్యవసాయ భూమి ఉందా, ఇప్పటికే పశువులు ఉన్నాయా అని పలువురు రైతులను ఇన్చార్జి కలెక్టర్ ఆరా తీశారు. ఈ సందర్భంగా ఇన్చార్జి కలెక్టర్ గరీమ అగ్రవాల్ మాట్లాడుతూ కోడెల కోసం ప్రకటన జారీ చేశామని, ఆన్లైన్లో దరఖాస్తులు ఆహ్వానించామని తెలిపారు. గత, ప్రస్తుత ఆన్లైన్ దరఖాస్తులు మొత్తం 238 ఉన్నాయని వెల్లడించారు. రెవెన్యూ, వ్యవసాయ, పశుసంవర్ధక, ఆలయ అధికారులు దరఖాస్తులు క్షుణ్ణంగా పరిశీలించమని తెలిపారు. ఆన్లైన్లో అన్ని పత్రాలతో దరఖాస్తు చేసుకున్న రైతుల వివరాలు మరోసారి తనిఖీ చేసిన తర్వాతే కోడెలను పంపిణీ చేశామని తెలిపారు. రైతులకు తిప్పాపూర్ గోశాలలోని శ్రీ రాజరాజేశ్వర స్వామి వారి కోడెలను రాజన్న ప్రసాదంగా పంపిణీ చేస్తున్నమని తెలిపారు. వాటికి గడ్డి, దాన అందజేస్తూ సంరక్షించాలని సూచించారు. పంపిణీ చేసిన కోడెలను వ్యవసాయ, పశుసంవర్ధక శాఖ అధికారులతో తనిఖీ చేయిస్తామని స్పష్టం చేశారు. కోడెలను పక్కదారి పట్టించి ఇతర అవసరాలకు ఉపయోగిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని ఇన్చార్జి కలెక్టర్ హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో రాజన్న సిరిసిల్ల జిల్లా అదనపు కలెక్టర్ గడ్డం నగేష్, రాజన్న ఆలయ ఈవో రమాదేవి, వేములవాడ ఆర్డీఓ రాదాబాయి, రాజన్న సిరిసిల్ల జిల్లా ఫస్ట్ సంవర్ధక శాఖ అధికారి రవీందర్ రెడ్డి, వ్యవసాయ అధికారి అఫ్జల్ బేగం, వేములవాడ అర్బన్ తహసిల్దార్ విజయప్రకాష్ రావు, గోశాల బాధితులు తదితరులు పాల్గొన్నారు.



# చాయ్ పే ములాఖత్‌లో ప్రజా సమస్యలపై చర్చ



**మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా ప్రతినిధి, ప్రజాబలంజనవరి 21:**ఉప్పల్ నియోజకవర్గం డాక్టర్ ఏ.ఎస్. రావు నగర్ డివిజన్ పరిధిలోని మాజీ కార్పొరేటర్ కొత్త రామారావు నివాసంలో నిర్వహించిన చాయ్ పే ములాఖత్ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర తొలి ఎంబీసీ కార్పొరేషన్ ఛైర్మన్ తాడూరి శ్రీనివాస్ పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో వివిధ కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్‌ల ప్రతినిధులు పాల్గొని తమ కాలనీలలోని మౌలిక వసతులు, అభివృద్ధి అవసరాలపై చర్చించారు. ప్రజల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లేందుకు అవసరమైన చర్యలు తీసుకుంటామని ఛైర్మన్ తాడూరి శ్రీనివాస్ హామీ ఇచ్చారు.

# 15వ వార్డు ప్రజలు నన్ను ఆశీర్వదించి -దీవించండి

## ఆకుల సత్యనారాయణ (చిట్టిబాబు )



**అందోల్ నియోజకవర్గం ప్రతినిధి జనవరి 21 (ప్రజాబలం )సంగారెడ్డి జిల్లా:** ఆందోల్– జోగిపేట 17వ వార్డు మాజీ కౌన్సిలర్ చిట్టిబాబు, అంటేనే అభివృద్ధికి కేరాఫ్ అడ్రస్ అని చెప్పవచ్చు, చిట్టిబాబును,రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహ, ముద్దుగా చిట్టి అని సంబోధిస్తారు, చిట్టి బాబుకు ఉన్న విలువ అది 2019, నుండి 2024, జనవరి వరకు, ఆయన కౌన్సిలర్ గా ఉన్నంతకాలం, అవార్డుకు ఎన్నో అభివృద్ధి పనులు, ఆపద ఉన్నదని వచ్చిన వారికి కుటుంబ పెద్దగా నిలిచారు, ఆయన అంటే జోగిపేటలోని 20 వార్డులకు అమితమైన ప్రేమ, కానీ ఆయనకు ఈ రిజర్వేషన్ల ప్రక్రియలో 17వ వార్డు ఎస్సీ జనరల్ డిక్లేర్ చేశారు, కానీ గురువు ఉన్నాడనె ధైర్యంతో ఎక్కడ కుంగిపోకుండా, గెలుపు వైపే నా ప్రయాణం అంటూ జోగిపేట పట్టణంలోని 15వ, వార్డు నుండి పోటీలో దిగుతున్నానని, ఆయన అన్నారు, ఈ వార్డు ప్రజల ఆశీస్సులు కుడా నాపై ఉంటాయని, ధీమా వ్యక్తం చేశారు, అలాగే 14,17, వార్డులకు కాంగ్రెస్ పార్టీ తరపున బరిలో ఉండే అభ్యర్థులకు, నా మద్దతు పార్టీ మద్దతు ఉంటుందని, వారికి కూడా ఇన్చార్జి బాధ్యతలు నాకే అప్పగించారని, ఆయన ఈ సందర్భంగా అన్నారు, అభ్యర్థులను గెలిపించి తీరుతానని అన్నారు, ఇక్కడి ప్రజల ఆశీస్సులతో, ఈ విజయాన్ని గురువు రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహకు అంకితం ఇస్తానని ఆయన అన్నారు. రిజర్వేషన్ల తారుమారు అభ్యర్థులు అయోమయం ఇటీవల పల్లె పోరు ముగిసింది, ఈ పోరులో హస్తమవా జోరుగా కొనసాగింది, అంతలోనే మున్సిపల్ ఎన్నికలకు ఎన్నికల అధికారులు, గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది, కానీ రిజర్వేషన్ల విషయంలో, ఆశావాహులు అనుకున్నదొకటి అయిందొకటి, ఆందోల్ – జోగిపేట, మున్సిపాలిటీ పరిధిలోని 20 వార్డులకు గాను ఆయా వార్డు పరిధిలో ఆశావాహులు, అనుకున్న రిజర్వేషన్లు కాకుండా, పూర్తి భిన్నంగా రిజర్వేషన్లు రావడంతో, అన్ని పార్టీల నాయకులు అయోమయంలో పడ్డారని చెప్పక తప్పదు....

# అంత్యక్రియలకు ఆర్థిక సహాయం అందించిన త్రిష దామోదర్ రాజనర్సింహ



**అందోల్ నియోజకవర్గం ప్రతినిధి జనవరి 21 (ప్రజాబలం )సంగారెడ్డి జిల్లా :** పుల్కల్ మండలం రాయపాడు గ్రామ, యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు నవీన్,వాళ్ళ నాన్న చనిపోయిన విషయాన్ని,, మండల కాంగ్రెస్ యూత్ అధ్యక్షుడు ఉదయ్, త్రిషమ్మ, దృష్టికి తీసుకుపోగా, ఆమె తక్షణ సాయం కింద, అంత్యక్రియల కోసం 20,000, వేల రూపాయలను నగదు అందజేయడం జరిగింది, ఈ కార్యక్రమంలో గ్రామ సీనియర్ నాయకులు, రవీందర్ రావు, ఎస్సీ సెల్ మండల అధ్యక్షుడు మాణిక్యం, (ఎన్ఎస్ యుఐ ) మండల అధ్యక్షుడు ఇమ్రాన్, మైనార్టీ సెల్ అధ్యక్షుడు జైహింద్, పెద్దరెడ్డిపేట, గ్రామ యూత్ అధ్యక్షుడు ప్రభు, రాయపాడు గ్రామ అధ్యక్షుడు హైమద్, మాజీ సర్పంచ్ నర్సింలు, శీను తదితరులు పాల్గొన్నారు...



# సరూర్‌నగర్ చెరువును పునరుద్ధరిస్తాం

## వరద నియంత్రణకు ఉపయోగపడేలా మారుస్తాం పూర్తి స్థాయిలో అభివృద్ధి చేస్తామన్న హైడ్రా కమిసనర్



**ఎల్.బి.నగర్ ప్రజాబలం ప్రతినిధి:**రూర్‌నగర్ చెరువును పూర్తి స్థాయిలో పునరుద్ధరించేందుకు హైడ్రా చర్యలు తీసుకుంటుందని కమిషనర్ ఏవీ రంగనాథ్ తెలిపారు. ప్రభుత్వ అనుమతులతో త్వరలోనే పనులు చేపడతామని చెప్పారు. 140 ఎకరాలకు పైగా ఉన్న చెరువు పరిధిలో చాలా వరకు నివాసాలు వచ్చేశాయి. ఇప్పుడు వాటి జోలికి వెళ్లడం లేదని స్పష్టం చేశారు. ఇంగా 90 ఎకరాలకు పైగా మిగిలి ఉన్న చెరువునే అభివృద్ధి చేస్తామని చెప్పారు. నగరంలో పెద్ద చెరువులను కూడా అభివృద్ధి చేయాలని ముఖ్యమంత్రి రేవంత్‌రెడసూచించారు. అందులో సరూర్‌నగర్ చెరువు కూడా ఉందన్నారు. ఈ క్రమంలోనే బుధవారం హైడ్రా కమిషనర్ సరూర్‌నగర్ చెరువును క్షేత్ర స్థాయిలో పరిశీలించారు. ఈ చెరువుకు సంబంధించిన ప్రతిపాదనలు ప్రభుత్వానికి నివేదించి.. మార్చిలోగా పనులు చేపడతామన్నారు. ఏడాదిలో పనులు పూర్తి చేస్తామని హైడ్రా కమిషనర్ తెలిపారు.

**-పూర్తి స్థాయిలో అభివృద్ధి చేస్తాం..**



చెరువుల అభివృద్ధి అంటే పై మెరుగులు దిద్దడం కాదని ఇప్పటికే హైడ్రా పునరుద్ధరించిన బతుకమ్మకుంట, బమ్రుకున్ - ఉద్ -దౌలా, కూకట్‌పల్లి నల్లచెరువులను పరిశీలిస్తే అందరికీ ర్థమోతుందని హైడ్రా కమిషనర్ శ్రీ ఏవీ రంగనాథ్ గారు చెప్పారు. ఆ దిశగానే సరూర్‌నగర్ చెరువును తీర్చిదిద్దుతామని చెప్పారు. చెరువులో 10 నుంచి 15 అడుగుల మేర పూడికను తొలగించి లోతు పెంచుతామన్నారు. పూడికను తొలగించడం ద్వారా నీటి నిలువ సామర్థం పెంచడమే కాకుండా.. భూగర్భ



జలాల పెరుగుదలకు మార్గం సుగమం అవుతుందన్నారు. చెరువు ఇన్‌లెట్లు, ఔట్‌లెట్లు సరిగా ఉండేలా చూస్తాం. మరీ ముఖ్యంగా వరదల నియంత్రణకు ఈ చెరువు ఉపయోగపడేలా తీర్చిదిద్దుతామన్నారు. మురుగు నీరు చెరువులో కలవకుండా వాటర్ బోర్డు సహకారంతో జాగ్రత్తలు తీసుకుంటూనే.. ఎస్‌టీపీల సామర్థ్యాన్నిపెంచుతామన్నారు.

**-పర్యావరణ హితంగా..**

చెరువు పరిసరాల్లో పెద్దమొత్తంలో ఔషధగుణాలున్న మొక్కలు నాటడం, ఇప్పటికే ఉన్న ఇందిరా ప్రియదర్శని పార్కుతో పాటు మరి కొన్ని ప్రాంతాల్లో పార్కులను అభివృద్ధి చేయడం ద్వారా పర్యావరణ పరిరక్షణకు చర్యలు తీసుకుంటామని హైడ్రా కమిషనర్ ఏవీ రంగనాథ్ చెప్పారు. చెరువు చుట్టూ బండ్ తో పాటు వాకింగ్ ట్రాక్‌లు, చిన్నారులు ఆడుకునేందుకు వీలుగా క్రీడా పార్కులు, అన్ని వయసుల వారూ వ్యాయామం చేసేందుకు అనువైన ఓపెన్ జిమ్‌లు అందుబాటులోకి వస్తాయన్నారు. చెరువులోకి మంచి నీరు చేరడం వల్ల దుర్గంధ పరిస్థితులు పోయి చక్కటి ఆహ్లాదకరమైన వాతావరణం సమకూరుతుందన్నారు. హైడ్రా కమిషనర్ సరూర్‌నగర్ చెరువును సందర్శించడం పట్ల లింగోజిగూడ, గడ్డి అన్నారం కార్పొరేటర్లు దర్పల్లి రాజశేఖర్ రెడ్డి, ప్రేమ్ మహేశ్వర రెడ్డి సంతోషం వ్యక్తం చేశారు. హైడ్రా చేపడితే చెరువు సర్వాంగ సుందరంగా మారుతుందని పేర్కొన్నారు. హైడ్రా కమిషనర్‌ను శాలువలతో సత్కరించారు. హైడ్రా అదనపు సంచాలకులు శ్రీ వర్ల పాపయ్య, ఏసీపీ శ్రీ తిరుమల్ తదితర అధికారులు కమిషనర్ పర్యటనలో ఉన్నారు.

# జెఈఈ పకడ్బందిగా నిర్వహించాలి

## మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా అదనపు కలెక్టర్ విజయేందర్ రెడ్డి



**మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా ప్రతినిధి ప్రజాబలం జనవరి 21:**జెఈఈ (మెయిన్) 2026 పరీక్షల నిర్వహణలో ఏలాంటి లోటుపాట్లు లేకుండా సజావుగా, పకడ్బందీగా నిర్వహించేలా చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా అదనపు కలెక్టర్ విజయేందర్ రెడ్డి ఆదేశించారు. బుధవారం ఘట్కేసర్ మండలంలోని జెఈఈ మెయిన్ పరీక్షలు నిర్వహిస్తున్న సిద్దార్థ కాలేజీ, నల్లమల్లారెడ్డి ఇంజనీరింగ్ కాలేజీలను జిల్లా అదనపు కలెక్టర్ విజయేందర్ రెడ్డి పరిశీలించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టరు మాట్లాడుతూ ఈ నెల 21 నుండి 29 వరకు నిర్వహిస్తున్న జెఈఈ (మెయిన్) 2026 పరీక్షల నిర్వహణలో భాగంగా మేడ్చల్ జిల్లాలో 13 కేంద్రాలు ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. పరీ కేంద్రాలను పరిశీలించి ఏర్పాట్ల పై సంబంధిత అధికారులను వివరాలను అడిగి తెలుసుకున్నారు. పరీక్షలు పకడ్బందీగా ఏలాంటి ఘటనలు చోటు చేసుకోకుండా నిర్వహించాలని సూచించారు. అభ్యర్థులు ఏ విధమైన ఎలక్ట్రానిక్ మరియు వాచీలు తీసుకురావద్దని, కేంద్రాల చుట్టూ పక్కల జిరాక్స్ షాపులు మూసి వేయాలని అన్నారు. పరీక్ష కేంద్రాల వద్ద ఫస్ట్ ఎయిడ్ కిట్, ఓఆర్ఎస్ ప్యాకెట్ల తో మెడికల్ టీం ఏర్పాటు చేసారా అని, పరీ 144 సెక్షన్ అమలు చేస్తున్నారా అని ఆరా తీసారు. ఈ కార్యక్రమంలో ఘట్కేసర్ తహసీల్దారు చంద్రశేఖర్, కాలేజీల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# కరీంనగర్ ఎంపీ నిధులతో వేములవాడలో బోరుబావి మంజూరు.



**వేములవాడ టౌన్, (ప్రజాబలం),** బుధవారం రోజున రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ మండల కేంద్రంలో కరీంనగర్ పార్లమెంటు సభ్యుడు, కేంద్ర ంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ నిధులతో మహాలక్ష్మి వీధిలో 23వ వార్డులో, రజక సంఘం, మడేల్ అయ్యా ఆలయ వద్ద బోరు బావికి పూజలు చేసి బోర్ వేయించిన వేములవాడ పట్టణ బిజెపి పార్టీ అధ్యక్షుడు రాపల్లి శ్రీధర్, మరియు బిజెపి సీనియర్ నాయకుడు ప్రతాప రామకృష్ణ, వేములవాడ నియోజకవర్గ బిజెపి పార్టీ ఇంచార్జ్ చెన్నమనేని వికాస్ రావు ఆధ్వర్యంలో బోరుబావి వేయించడం జరిగింది. ఈ కార్యక్రమంలో రేగుల రాజకుమార్, సంటి మహేష్, బచ్చు వంశీకృష్ణ, చిక్కుడు మల్లేశం, వేములవాడ పట్టణ రజక సంఘం నాయకులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# ఓటరు మ్యాపింగ్ ప్రక్రియ వేగవంతం చేయాలిమేడ్చల్ మల్కాజిగిరి జిల్లా అదనపు కలెక్టర్ విజయేందర్ రెడ్డి



**మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా ప్రతినిధి ప్రజాబలం జనవరి 21**:ఓటరు జాబితా ప్రత్యేక సమగ్ర సవరణలో భాగంగా 2002 నుండి ఉన్న ఓటరు జాబితాను 2025 ఓటరు జాబితాకు అనుగుణంగా సవరించే మ్యాపింగ్ ప్రక్రియను తక్కువ శాతం పై ప్రత్యేక శ్రద్ధ వహించిఈ నెలాఖరు వరకు పూర్తి చేయాలని సంబంధిత తహాసీల్దార్లను మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా అదనపు కలెక్టర్ విజయేందర్ రెడ్డి ఆదేశించారు. బుధవారం కీసర తహాసీల్దారు కార్యాలయంలో ఓటరు జాబిత అనుసంధాన ప్రక్రియ పురోగతి పై అదనపు కలెక్టర్ సమీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో తక్కువ శాతం ఉన్న నియోజకవర్గాలలో మ్యాపింగ్ ప్రక్రియను వేగవంతం చేయాలని, ఈ నెలాఖరులోగా పూర్తి చేయాలని ఎఈఆర్ఓలను ఆదేశించారు. ఎఈఆర్ఓలు పూర్తి బాధ్యత తీసుకొని బిఎల్ఓలకు రోజువారి లక్ష్యాలను ఇచ్చి ప్రక్రియను వేగవంతం చేయాలని సూచించారు. అదనపు కలెక్టరు మ్యాపింగ్ ప్రక్రియ నిర్వహణలోని సమస్యలను అడిగి తెలుసుకొని తగిన సలహాలు, సూచనలు అందించారు. ఈ సమావేశంలో కీసర ఆర్డిఓరాజేష్, కీసర తహాసీల్దారుయాదగిరి, శామీర్ పేట్ తహాసీల్దారు సుచరిత, ఘట్కేసర్ తహాసీల్దారు చంద్రశేఖర్, మేడిపల్లి తహాసీల్దారు కృష్ణ చైతన్య, మేడ్చల్ తహాసీల్దారు భూపాల్, ఎంసి పల్లి డిటి సునీల్, మున్సిపల్ కమీషనర్లు, సూపర్ వైజర్లు, బిఎల్ఓలు తదితరులు పాల్గొన్నారు.

# అదిలాబాద్ జిల్లా వారి ఆధ్వర్యంలో ఉచిత పశు గర్భకోశ చికిత్సా మరియు అవగాహన శిబిరం

## గోపాలమిత్ర సేవలను సద్వినియోగం చేసుకోవాలి,సర్పంచ్ నగేష్



**ప్రజాబలం మంచిర్యాల జిల్లా ప్రతినిధి జనవరి 21 :** రైతులు గోపాలమిత్ర సేవలను సద్వినియోగం చేసుకోవాలి, సర్పంచ్ చుంచు నగేష్ అన్నారు.మంచిర్యాల జిల్లాలోని దండేపల్లి మండలం కన్నెపల్లి గ్రామంలో గోపాలమిత్ర సేవలలో భాగంగా పశుగణాభివృద్ధి సంస్థ అదిలాబాద్ జిల్లా వారి ఆధ్వర్యంలో ఉచిత పశుగర్భకోశ చికిత్సా మరియు అవగాహన శిబిరం బుధవారం నిర్వహించడం జరిగింది.ఈ సందర్భంగా సర్పంచ్ చుంచు నగేష్ మాట్లాడుతూ...తెలంగాణ రైతులకు ప్రభుత్వం మరో ఉచిత సేవను తెచ్చింది.ఐతే,దాని గురించి పెద్దగా ప్రచారం జరగట్లేదు.కానీ గ్రామాల్లో ఈ సేవ ఇప్పుడు అమల్లో ఉంది.ఇది పొందని రైతులు..వెంటనే పొందేందుకు ఓ పని చెయ్యాలి.ఆ వివరాలు ప్రతి రైతు తెలుసుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో గ్రామ ఉపసర్పంచ్,వార్డు సభ్యులు పశుసంవర్ధక శాఖ అధికారులు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు..



# ఆందోల్,-జోగిపేట మునిసిపల్ ఎన్నికల వాతావరణం వేడెక్కింది



**అందోల్ నియోజకవర్గ ప్రతినిధి జనవరి 21 (ప్రజాబలం) సంగారెడ్డి జిల్లా :** ఆందోల్ -జోగిపేట మున్సిపల్ ఎన్నికల వాతావరణం వేడెక్కింది, మున్సిపల్ లో గెలుపే దిశగా పలువురు, ముందుగానే పావులు కదుపుతున్నారు, తన వార్డుకు సంబంధించిన ఓటర్లకు, తాయిలాలతో, గాలాలు మొదలుపెట్టారు, గతంలో పోటీ చేసి గెలిచినవారు, ఓడినవారు, పని ఏంటి అనేది ప్రజలే నిర్ణయిస్తున్నారు, భయ్యా సమస్యల పరిష్కారం, ముందుండే నాయకుడిని, వెనుక ఉండి నడిపించే నాయకుడిని, ఎన్నుకునే దిశగా, ప్రజల ఆలోచనలు ఉన్నాయి, నాయకులు మాత్రం సోషల్ మీడియాలో, నేనే పోటీ చేస్తున్న.. లేదు లేదు నేనే పోటీ చేస్తున్న.. అనే తరహాలో పోస్టర్స్ తో, ఊదరగొడుతున్నారు, ఓటర్లు మాత్రం ఈ ఎన్నికల ఓటు ద్వారా, తగిన బుద్ధి చెప్పేలా, పనిచేయని నాయకునికి, తగిన బుద్ధి చెప్పేలా కనపడుతున్నారు, ఏది ఏమైనా ఎన్నికల వేడి, ఆందోల్,-జోగిపేట, మున్సిపాలిటీకి తగలనే తగిలింది.

# హనుమాజీపేట ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు కెరీర్ గైడెన్స్ మరియు మోటివేషన్ పై అవగాహన సదస్సు.



**వేములవాడ టౌన్, (ప్రజాబలం), తేదీ: 21/01/2026** బుధవారం రోజున పి ఎం ఎస్ హెచ్ ఆర్ ఐ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల హనుమాజీపేట లో విద్యార్థులకు కెరీర్ గైడెన్స్ మోటివేషన్ క్లాసెస్ కార్యక్రమంలో భాగంగా ప్రముఖ సైకాలజిస్ట్ అడిగే శ్రీనివాస్ మోటివేటర్గా రావడం జరిగింది. పదవ తరగతిలో మంచి ఫలితాలు రావడం కోసం ముఖ్యమైన సలహాలు ఈ సందర్భంగా ఆయన వివరించడం జరిగింది. ఇందులో భాగంగా విద్యార్థులు చరవానికి, టీవీలకు దూరంగా ఉండటం, ఇన్స్టాగ్రామ్, స్నాప్ చాట్ లు డిలీట్ చేయడం లాంటి అంశాల గురించి వివరించారు. ముఖ్యంగా విద్యార్థులు, ఉపాధ్యాయులు చెప్పినవి శ్రద్ధగా వినడం, క్రమశిక్షణ పాటించడం లాంటివి చేస్తే పబ్లిక్ పరీక్షలలో మెరుగైన ఫలితాలు సాధిస్తారని పేర్కొన్నారు. అదేవిధంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు సి హెచ్. శ్రీకాంత్ రావు విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ విద్యార్థులు వినడమే కాకుండా, ఆచరణలో పెడితే ఉన్నత శిఖరాలకు చేరుకుంటారని దానికోసం విద్యార్థులు ప్రణాళిక బద్ధంగా చదివితేనే సాధ్యమని వివరించారు. ఇట్టి కెరీర్ గైడెన్స్ లో ఉపాధ్యాయులు విద్యార్థుల తల్లిదండ్రులు కూడా హాజరై తమ సంతోషాన్ని వెలిబుచ్చారు.



# రాజన్న ఆలయ అభివృద్ధి పనుల కోసం స్టోన్ పరిశీలన.





**వేములవాడ టౌన్, (ప్రజాబలం),** దక్షిణ కాశీగా ప్రసిద్ధి పొందిన వేములవాడలోని శ్రీ రాజరాజేశ్వర స్వామి దేవస్థానంలో చేపడుతున్న అభివృద్ధి పనులలో భాగంగా బుధవారం రోజున నిర్మాణానికి ఉపయోగించనున్న స్టోన్ ను పరిశీలించారు.ఈ పరిశీలన కార్యక్రమంలో ఎంఎస్ శంకర్ (సివిల్ ఇంజనీర్) పి. గణేషన్ (స్థపతి) తోపాటు కాంట్రాక్టర్ జగన్మోహన్ రెడ్డి బృందం పాల్గొన్నారు. వేములవాడ ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ ఆదేశాల మేరకు ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రంలోని కోటప్పకొండ, బల్లి కురువ ప్రాంతానికి వెళ్లి అక్కడి నుంచి తీసుకురానున్న స్టోన్ నాణ్యతను పరిశీలించారు. ఆలయ అభివృద్ధి పనులు అత్యుత్తమ నాణ్యత ప్రమాణాలతో చేపట్టే ఉద్దేశంతో, ఈ స్టోన్ నమూనాలను ఐఐటి చెన్నైకి పంపించి నాణ్యత పరీక్షలు (టెస్టులు) నిర్వహించనున్నట్లు తెలిపారు. రాజన్న భక్తుల విశ్వాసానికి అనుగుణంగా ఆలయ అభివృద్ధిలో కొనసాగుతాయని రాజన్న ఆలయ అధికారులు వెల్లడించారు

# జర్నలిస్టు సమాజ సంక్షేమమే టియుడబ్ల్యూజే హెచ్ 143 లక్ష్యం.

**అర్హులైన ప్రతి జర్నలిస్టుకు అక్రిడిటేషన్ అందే వరకు పోరాటం కొనసాగిస్తాం.**

**జర్నలిస్టుల నివేషణ స్థలాలపై ప్రభుత్వం స్పష్టత ప్రకటించాలి.**

**టి యు డబ్ల్యూ జే జిల్లా అధ్యక్షుడు లాయక్ పాషా.**

**చందుర్తి, (ప్రజాబలం),** తెలంగాణ రాష్ట్రంలోని యావత్ జర్నలిస్టు సమాజ సంక్షేమం, హక్కుల సాధనకై తెలంగాణ యూనియన్ వర్కింగ్ జర్నలిస్టుల సంఘం టి యు డబ్ల్యూ జే హెచ్ 143 పోరాటం చేస్తుందని రాజన్న సిరిసిల్ల జిల్లా అధ్యక్షుడు లాయక్ పాషా అన్నారు. రాజన్న సిరిసిల్ల జిల్లా చందుర్తి





మండల నూతన ప్రెస్ క్లబ్ కార్యవర్గం ఎన్నికలు బుధవారం రోజున చందుర్తి మండల కేంద్రంలో జరిగినాయి. ఏకగ్రీవంగా ఎన్నికైన ప్రెస్ క్లబ్ అధ్యక్షులుగా లింగాల తిరుమల్, ఉపాధ్యక్షులుగా రాజురు విష్ణు, ప్రధాన కార్యదర్శిగా మేకల కొమురయ్య, కోశాధికారిగా మేడిశెట్టి మధు, కార్యదర్శిగా వంకాయల కార్తీక్, కొడగంటి గంగాధర్, గౌరవ అధ్యక్షులుగా లింగాల లింగయ్య, ఏనుగుల కృష్ణ, గౌరవ సలహాదారులు గొట్టే మనోహర్, కార్యవర్గ సభ్యులు రాజురి సద్గుణ చారి, రాజురి రఘురాం, బోట్ల వార్ శ్రీనివాస్, నక్క యాకూబ్, మర్రి నిశాంత్ లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.జిల్లా అధ్యక్షులు లాయక్ పాషా గత పాలకవర్గానికి కృతజ్ఞతలు తెలుపుతూ, నూతన కార్యవర్గానికి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర అధ్యక్షులు అల్లం నారాయణ, ప్రధాన కార్యదర్శి మారుతి సాగర్ల నేతృత్వంలో అర్హులైన ప్రతి జర్నలిస్టుకు అగ్రిడిటేషన్ అందే వరకు యూనియన్ పన పోరాటం చేస్తామన్నారు. జర్నలిస్టులకు ప్రభుత్వం కేటాయించాల్సిన నివేషణ స్థలాలపై స్పష్టత ఇవ్వాలని డిమాండ్ చేశారు. జర్నలిస్టులకు నివేషణ స్థలాలను వెంటనే కేటాయించాలని ప్రభుత్వాన్ని కోరారు. జర్నలిస్టుల అక్రిడిటేషన్ కార్డుల జారీ కోసం ఇటీవల విడుదల చేసిన జీవో ను సవరించాలని టి యు డబ్ల్యూ జే హెచ్ 143 రాష్ట్రవ్యాప్త ఆందోళన కార్యక్రమాలకు పిలుపునిచ్చారు. యూనియన్ ఆందోళన కార్యక్రమాలకు తల ఒగ్గి ప్రభుత్వం జీవోను సవరిస్తామని హామీ ఇచ్చారని గుర్తు చేశారు. చందుర్తి ప్రెస్ క్లబ్ బలోపేతం కోసం కృషి చేసిన అజీమ్ ను అభినందించారు. ఈ కార్యక్రమంలో మాజీ అధ్యక్షులు లింగాల లింగయ్య, ఎలక్ట్రానిక్ మీడియా జిల్లా ప్రధాన కార్యదర్శి అజీమ్, జిల్లా నాయకులు అలీ, విజయలతో పాటు ప్రెస్ క్లబ్ సభ్యులు పాల్గొన్నారు.

# ప్రపంచంలోనే తొలి బ్యూటీ-టెక్ జీసీసీ

## హైదరాబాద్‌లో ఏర్పాటు చేస్తున్న లోరియల్
## ఈ ఏడాది నవంబర్‌లోనే ప్రారంభం



దావోస్:: ప్రపంచంలోనే తొలి బ్యూటీ-టెక్ గ్లోబల్ కెపాబిలిటీ సెంటర్ (GCC)ను హైదరాబాద్లో ఏర్పాటు చేస్తున్నట్లు లోరియల్ (L"Oreal) సంస్థ ప్రకటించింది. ఈ అత్యాధునిక కేంద్రాన్ని ఈ ఏడాది నవంబర్ లో ప్రారంభించనుంది. దావోస్ లో వరల్డ్ ఎకనమిక్ ఫోరమ్ -2026లో ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి లోరియల్ సీఈవో నికోలస్ హియెరోనిమస్ తో భేటీ అయ్యారు. ఈ సందర్భంగా జరిగిన చర్చల్లో లో హైదరాబాద్‌లో భారీ పెట్టుబడులతో బ్యూటీ-టెక్ జీసీసీ ఏర్పాటు చేసే నిర్ణయాన్ని వెల్లడించారు. ఈ జీసీసీ ఏర్పాటుతో లోరియల్‌కు గ్లోబల్ ఇన్నోవేషన్, టెక్నాలజీ, డేటా, సప్లై చైన్ కార్యకలాపాలకు హైదరాబాద్ కీలక కేంద్రంగా నిలవనుంది. డిజిటల్ ట్రాన్స్‌ఫర్మేషన్, ఏఐ, అనలిటిక్స్ రంగాల్లో రూపొందించే సాంకేతిక పరిష్కారాలను ప్రపంచవ్యాప్తంగా ఉన్న లోరియల్ యూనిట్లకు అందిస్తామని హియెరోనిమస్ తెలిపారు. దీంతో గ్లోబల్ ఎంటర్‌ప్రైజ్ కార్యకలాపాలకు హైదరాబాద్ ప్రాముఖ్యత మరింత పెరుగనుంది.నవంబర్‌లో జీసీసీ ప్రారంభోత్సవానికి ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి, మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు లను లోరియల్ ఆహ్వానించింది. ఈ సందర్భంగా మంత్రి శ్రీధర్ బాబు మాట్లాడుతూ.. లోరియల్ జీసీసీని హైదరాబాద్‌కు




తీసుకురావాలన్న ఆలోచనపై ముఖ్యమంత్రి ప్రత్యేక ఆసక్తి చూపారని, ప్రభుత్వం పూర్తి సహకారం అందిస్తుందని చెప్పారు.హైదరాబాద్ పెట్టుబడులకు అనువైన ప్రదేశమని చెప్పారు. మెడ్‌టెక్, హెల్త్‌టెక్ మాత్రమే కాకుండా బ్యూటీ-టెక్ వంటి కొత్త విభాగాల్లోనూ తెలంగాణ ముందుంటోందని మంత్రి అన్నారు. ఇప్పటికే మారియెట్, వ్యాన్ గార్డ్, నెట్ ఫ్లిక్స్, మెక్ డోనాల్డ్స్, హినెకెన్ , జాగర్ , కోస్ట్కో వంటి గ్లోబల్ కంపెనీలు హైదరాబాద్‌లో జీసీసీలను ఏర్పాటు చేశాయన్నారు. తెలంగాణ ఏఐ ఇన్నోవేషన్ హబ్ (TAIH) గురించి ప్రతినిధి బృందం ఈ సందర్భంగా వివరించింది. జీసీసీతో పాటు మాన్యుఫాక్షరింగ్ యూనిట్ ఏర్పాటుకు తెలంగాణలో ఉన్న అవకాశాలను పరిశీలించాలని లోరియల్ను ఆహ్వానించారు. రాష్ట్రంలో ఉన్న మౌలిక వసతులు, పరిశ్రమల ఎకోసిస్టమ్‌ను దృష్టిలో ఉంచుకుని భవిష్యత్తులో తయారీ రంగంలోనూ పెట్టుబడులు పెట్టేందుకు సిద్ధంగా ఉన్నట్లు హియెరోనిమస్ సానుకూలంగా స్పందించారు

## రూ.1,000 కోట్ల పెట్టుబడికి అమెరికా సంస్థ సర్గాడ్ ఎంవోయూ
## దావోస్‌లో తెలంగాణ రైజింగ్ బృందంతో సర్గాడ్ సీఈఓ భేటీ



దావోస్ :: విమానయాన రంగంలో పేరొందిన అమెరికాకు చెందిన సర్గడ్ (ఖ్శుతీస్త్రుఱ) సంస్థ రాష్ట్రంలో మెయింటెనెన్స్ అండ్ రిపేర్ యూనిట్ నెలకొల్పనుంది. రాబోయే 3 నుంచి 5 ఏళ్లలో దశలవారీగా రూ.1,000 కోట్ల వరకు పెట్టుబడులు పెట్టేందుకు తెలంగాణ ప్రభుత్వంతో సర్గడ్ సంస్థ అవగాహన ఒప్పందం (ఎంవోయూ) కుదుర్చుకుంది. ప్రపంచ ఆర్థిక వేదిక సదస్సులో భాగంగా దావోస్‌లో, సర్గాడ్ సంస్థ వ్యవస్థాపకుడు, సీఈఓ శ్రీనివాస్ తోట ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డితో భేటీ అయ్యారు. తెలంగాణలో విమానాల నిర్వహణ, మరమ్మత్తులు, పునరుద్ధరణ (వీ=ా) కేంద్రం ఏర్పాటు చేయాలన్న ఆసక్తిని సంస్థ ప్రతినిధులు వ్యక్తం చేశారు. సర్గాడ్ సంస్థకు ఏరోస్పేస్, రక్షణ, ఆటోమొబైల్, అడ్వాన్స్‌డ్ మాన్యుఫ్యాక్చరింగ్ రంగాల్లో విశేష అనుభవం ఉంది. ఈ సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడుతూ.. తెలంగాణను మూడు ప్రత్యేక జోన్లు గా అభివృద్ధి చేస్తున్నామని వివరించారు. సేవల రంగానికి కోర్ అర్బన్ రీజియన్ ఎకానమీ (జఖ=జు), తయారీ రంగానికి పెరి-అర్బన్ రీజియన్ ఎకానమీ (గ్రఖ=జు), వ్యవసాయం, గ్రీన్ ఎకానమీ కి రూరల్ అగ్రి రీజియన్ ఎకానమీ (=ూ=జు) లను ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. వరంగల్, ఆదిలాబాద్‌లలో రెండు కొత్త విమానాశ్రయాలు ఏర్పాటు చేస్తున్నామని , ఈ ప్రాంతాల్లో ఏదైనా ఒక చోట ఎంఆర్వో కేంద్రం ఏర్పాటు చేసే అవకాశాలను పరిశీలించాలని ముఖ్యమంత్రి సంస్థ సీఈఓ కు సూచించారు. వరంగల్, ఆదిలాబాద్ ప్రాంతాల్లో పారిశ్రామిక అభివృద్ధికి అత్యధిక ప్రోత్సాహకాలు అందిస్తామని ముఖ్యమంత్రి వారికి హామీ ఇచ్చారు.ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు మాట్లాడుతూ.. ఈ పెట్టుబడులతో తెలంగాణలోని ఎంఎస్ఎంఈ లకు పరికరాల తయారీ రంగంలో కొత్త అవకాశాలు వస్తాయని తెలిపారు. ఈ సమావేశంలో రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి పాల్గొన్నారు.

# తెలంగాణతో బ్లైజ్ కంపెనీ ఒప్పందం

## హైదరాబాద్ రీసెర్చ్ అండ్ డెవెలప్మెంట్ సెంటర్ విస్తరణ



తెలంగాణ ప్రభుత్వం దావోస్ లో కాలిఫోర్నియాకు చెందిన బ్లైజ్ (Blaize) సంస్థతో అవగాహన ఒప్పందం (ఎంవోయూ) కుదుర్చుకుంది. ఈ సంస్థ డేటా సెంటర్ అర్టిఫిషియల్ కంప్యూటింగ్కు తక్కువ శక్తి వినియోగించే AI హార్డ్‌వేర్, ఫుల్-స్టాక్ సాఫ్ట్‌వేర్‌ను అభివృద్ధి చేస్తోంది. వరల్డ్ ఎకనమిక్ ఫోరం సదస్సులో బ్లైజ్ కో ఫౌండర్ సీఈఓ దినాకర్ మునగాలా ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డితో ప్రత్యేకంగా సమావేశమయ్యారు. ఈ సందర్భంగా జరిగిన చర్చల అనంతరం ఒప్పందం కుదుర్చుకున్నారు. దీంతో తెలంగాణలో ఎలక్ట్రానిక్స్, సెమీకండక్టర్, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ రంగాల్లో చేపడుతున్న కార్యక్రమాలు వేగవంతమవుతాయి. ఇప్పటికే బ్లైజ్ సంస్థ హైదరాబాద్‌లో రీసెర్చ్ అండ్ డెవెలప్మెంట్, ఇంజినీరింగ్ సెంటర్‌ను నిర్వహిస్తోంది. తమ ఆర్ అండ్ డీ సెంటర్ ను విస్తరించే పెట్టుబడులు, ప్రణాళికలపై ఈ సందర్భంగా చర్చలు జరిగాయి. హెల్త్‌కేర్ డయాగ్నోస్టిక్స్, మాన్యుఫ్యాక్చరింగ్ ఆటోమేషన్, ఎనర్జీ ఎఫిషియెన్సీ వంటి రంగాల్లో ఏఐ ద్వారా పరిష్కారాలను పైలట్ ప్రాజెక్టులుగా అమలు చేసే అవకాశాలపై కూడా చర్చ జరిగింది.ఈ సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాట్లాడుతూ.. తెలంగాణను ఏఐ డేటా సెంటర్ హబ్‌గా తీర్చిదిద్దడం... వచ్చే రెండు దశాబ్దాల్లో 3 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వృద్ధి లక్ష్యానికి అత్యంత కీలకమని అన్నారు. అర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్, డేటా సెంటర్లు, క్వాంటం కంప్యూటింగ్, హార్డ్‌వేర్, ఆటోమేషన్ రంగాల్లో తెలంగాణ వేగంగా ముందుకు సాగుతోందని అన్నారు. దేశంలోనే టెక్నాలజీ హబ్గా తెలంగాణ వృద్ధి సాధిస్తోందని అన్నారు. బ్లైజ్ సంస్థ హైదరాబాద్ ఆర్ అండ్ డీ యూనిట్ విస్తరణకు ప్రభుత్వం తగిన మద్దతు అందిస్తుందని హామీ ఇచ్చారు. మంత్రి శ్రీధర్ బాబు మాట్లాడుతూ, రాష్ట్రంలో తెలంగాణ ఏఐ ఇన్నోవేషన్ హబ్ ప్రారంభిస్తున్నట్లు చెప్పారు. ఏఐ రంగంలో పెట్టుబడులు, పరిశోధనలు, ఆవిష్కరణలకు ఇది వ్యూహాత్మక కేంద్రంగా పని చేస్తుందని వివరించారు. హైదరాబాద్‌ను ప్రపంచ స్థాయి ఏఐ గమ్యస్థానంగా తీర్చిదిద్దాలనేది తమ ప్రభుత్వ లక్ష్యమని ప్రకటించారు

## దావోస్ లో జరుగుతున్న ప్రపంచ ఆర్థిక వేదిక సదస్సులో టాటా గ్రూప్ చైర్మన్ ఎన్. చంద్రశేఖరన్ ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి తో భేటీ




దావోస్ లో జరుగుతున్న ప్రపంచ ఆర్థిక వేదిక సదస్సులో టాటా గ్రూప్ చైర్మన్ ఎన్. చంద్రశేఖరన్ ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి తో భేటీ అయ్యారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తెలంగాణ రైజింగ్ విజన్-2047, ప్రభుత్వ విధానాలు, రాష్ట్రంలో ఉన్న పారిశ్రామిక అనుకూల వాతావరణాన్ని టాటా చైర్మన్‌కు వివరించారు.తెలంగాణ రాష్ట్రం రూపొందించిన దీర్ఘకాలిక అభివృద్ధి ప్రణాళికలను వివరించారు. భవిష్యత్ అవసరాలకు ప్రణాళికాబద్ధమైన ఆలోచన విధానంపై టాటా ఛైర్మన్ చంద్రశేఖరన్ ప్రశంసించారు. పెట్టుబడుల కోసం కాకుండా, విధానాలు, ఫ్యూచర్ విజన్‌ను ప్రపంచానికి పరిచయం చేయడమే లక్ష్యంగా తెలంగాణ ముందుకెళ్తోందని ఆయన అభినందించారు.హైదరాబాద్‌లోని ప్రధాన క్రీడా మైదానాలను ప్రపంచ స్థాయి ప్రమాణాలతో తీర్చిదిద్దే ఆలోచనలను ముఖ్యమంత్రి టాటా గ్రూప్ చైర్మన్ తో పంచుకున్నారు. స్పోర్ట్స్ స్టేడియం అభివృద్ధి లో భాగస్వామ్యం పంచుకునేందుకు, ప్రభుత్వం తో కలిసి పని చేసేందుకు సిద్ధంగా ఉన్నట్లు చంద్రశేఖరన్ తెలిపారు. దేశంలో ప్రతిభ ఉన్నా.. దానికి తగిన మౌలిక సదుపాయాలు అవసరమని ఆయన అభిప్రాయపడ్డారు.యువత నైపుణ్యాల అభివృద్ధిపై కూడా చర్చించారు. 65 ప్రభుత్వ ఐటీఐలను ఆధునిక సాంకేతిక కేంద్రాలుగా మార్చడంలో టాటా టెక్నాలజీస్‌తో కలిసి పనిచేస్తున్నామని సీఎం తెలిపారు. ప్రభుత్వ పాలిటెక్నిక్ కాలేజీలను స్కిల్ సెంటర్లుగా అభివృద్ధి చేసే ప్రణాళికలను వివరించారు. యంగ్ ఇండియా స్కిల్ యూనివర్సిటీని






ఆనంద్ మహీంద్రా ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన విషయాన్ని గుర్తు చేశారు.యంగ్ ఇండియా స్పోర్ట్స్ యూనివర్సిటీ ఏర్పాటు ఆలోచనలు.. 2036 ఒలింపిక్స్ లో భారత్ పతకాలు సాధించేలా క్రీడా మౌలిక సదుపాయాల అభివృద్ధి లక్ష్యాలను వివరించారు.హైదరాబాద్ లో చేపడుతున్న మూసీ నది పునరుజ్జీవన ప్రాజెక్టుపై టాటా ఛైర్మన్ ఆసక్తి చూపారు. రాజస్థాన్, మహారాష్ట్రలో నీటి వనరుల పునరుద్ధరణలో టాటా గ్రూప్ అనుభవాన్ని గుర్తుచేస్తూ, మూసీ అభివృద్ధిలో భాగస్వామిగా పనిచేయడానికి సిద్ధంగా ఉన్నట్లు తెలిపారు. మూసీ నది చుట్టూ ఆర్థిక కార్యకలాపాలు పెరిగేలా ప్రణాళికలు రూపొందిస్తున్నామని ముఖ్యమంత్రి చెప్పారు.రాష్ట్రంలో టళ్లు, రిసార్టులు ఏర్పాటు చేసే అంశంపై ఈ సమావేశం లో చర్చలు జరిగాయి. మేడారం, వేములవాడ, భద్రాచలం వంటి ఆలయ ప్రాంతాల్లో టళ్ల ఏర్పాటుకు టాటా గ్రూప్ ఆసక్తి చూపింది. శ్రీశైలం రహదారి వెంబడి అంతర్జాతీయ స్థాయి రిసార్ట్ ఏర్పాటుపై సానుకూలంగా స్పందించింది.ఏఐ డేటా సెంటర్లు, సెమీకండక్టర్, ఈవీ తయారీ రంగాల్లో తెలంగాణలో కొత్త పరిశ్రమలు నెలకొల్పే అవకాశాలపై టాటా చైర్మన్ ఆసక్తి ప్రదర్శించారు. ఈ సమావేశంలో మంత్రి డి. శ్రీధర్ బాబు, మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి, ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

Edited ,Printed Published & Owned by A.SRAVANTHI ,Printed at: SRAVANTHI ENTER PRISES 1-9-18/A,Ramnagar,Hyderabad - 500020, T.S
and Published at 5-2-518,Osmangunj ,Risala Abdulla,Hyderabad -95 Editor; A.SRAVANTHI, RNI NO ; TELTEL/2005/16755 Cell ; 92921 04449
Email;prajaabalamnews@gmail.com